ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 22.07.2024 | సంపుటి : 11 సంచిక : 12 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ
Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

'చంద్రయాన్-3'కి
## అరుదైన గౌరవం
ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డు ప్రకటించిన ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్-3 ప్రాజెక్టుకు అరుదైన గౌవరం దక్కింది. అంతర్జాతీయ ఆస్రోనాటికల్ ఫెడరేషన్ చంద్రయాన్-3కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డును ప్రకటించింది.


మిగతా 2లో..

కేదార్‌నాథ్ యాత్రలో
## విషాదం
కొండచరియలు విరిగిపడి ముగ్గురి మృతి



**దేహ్రాదూన్(జనంసాక్షి):** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ యాత్రలో విషాదం చోటు చేసుకుంది. గౌరీకుండ్ - చిర్బాసా మధ్యలో కొండచరియలు

మిగతా 7లో..



# నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

- బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్ • నీట్ లీకేజీపై చర్చకు విపక్షాల పట్టు
- బడ్జెట్‌లో మినహాయింపులు, సెక్షన్ 80సీ, 80డీలో మార్పులపై చేర్పులపై ఆసక్తి
- మోదీ 3.0 ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై మధ్య తరగతి, వేతనజీవుల ఆశలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెం ట్‌కు బడ్జెట్ సమర్పించనున్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతూ వస్తున్నది. మోదీ 3.0 ప్రభుత్వంపై ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై మధ్య తరగతి, వేతనజీవులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. ఈసారి ఏమైనా ఉపశమనం కల్పిస్తారా? లేదా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా పన్ను స్లాబ్‌లో తగ్గింపులు, మినహాయింపుల్లో గణనీయంగా ఏమీ మార్పులు కనిపించలేదు. ఈ క్రమంలో సారైనా పన్ను శ్లాబ్‌లలో మార్పులను ఆశిస్తున్నారు.దీంతో బడ్జెట్‌లో సెక్షన్ 80సీలో మార్పులు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆదాయపు పన్ను సెక్షన్ 80అ కింద, సుకన్య సమృద్ధి యోజన, ఈపీఎఫ్, పీపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్

మిగతా 2లో..

## డిప్యూటీ స్పీకర్ పదవి మాకే ఇవ్వండి
అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్



**దిల్లీ(జనంసాక్షి):** బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ప్రతిపక్ష పార్టీల నేతలు తమ డిమాండ్లను వినిపించారు. పార్లమెంట్ వేదికగా

మిగతా 2లో..

# మేడిగడ్డపై ఏంచేద్దాం?

**అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష • హాజరైన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**నేటి ఎన్డీఎస్‌ఏ సమావేశం నేపథ్యంలో అధికారులకు సీఎం పలు సూచనలు**

**ఢిల్లీ(జనంసాక్షి):**మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు, పరీక్షలు,కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్‌డీఎస్‌ఏ సమావేశంలో అధికా రులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సూచనలు,సలహాలు అందించారు



ఢిల్లీలో మేడిగడ్డ ప్రాజెక్టుపై అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## మళ్లీ 'నిఫా' కలకలం

- వైరస్ సోకిన బాలుడు మృతి
- అధికారయంత్రాంగం అప్రమత్తం




**తిరువనంతపురం(జనంసాక్షి):**కొవిడ్ కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొనే నిఫా వైరస్ కేరళలో మరోసారి కలకలం రేపుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్ సోకి ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. బాలుడికి నిఫా సోకినట్లు పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధ్రువీకరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని

మిగతా 2లో..

## మూసీ సుందరీకరణకు అంత బడ్జెటా?

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా ఎందుకంత మక్కువ..?**

**ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** పుట్టిన గడ్డపై మమకారం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ. 50వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని..

మిగతా 2లో..



# భద్రాచలం వద్ద జరభద్రం..

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ • 43 అడుగులు దాటిన నీటిమట్టం**

భద్రచలం ఘాట్ల వద్ద నిండుగా ప్రవహిస్తున్న గోదావరి నది



**హైదరాబాద్,భద్రాచలం,మహదేవపూర్(జనంసాక్షి):** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్న 34 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం 7 గంటలకు 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్ల వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద నీరు పెరగడంతో భద్రాచలం స్నాన ఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు నీటిలో మునిగిపోయాయి. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. భద్రాచలం నుంచి ఛత్తీసగఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి దిగువన ఉన్న శబరి నదికి వరద నీరు భారీగా

- మేడిగడ్డ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద..
- 4 లక్షల క్యూసెక్కులకుపైగా ఇన్‌ఫ్లో
- అంతే మొత్తంలో దిగువకు విడుదల

- జాతీయ రహదారిపైకి వరదనీరు
- ఛత్తీస్‌గఢ్, ఒడిశాకు రాకపోకలు బంద్
- గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- కృష్ణమ్మకు పోటెత్తిన వరద
- జూరాల గేట్లు ఎత్తివేత..
- శ్రీశైలంకు చేరుకుంటున్న వరద నీరు
- నిండుకుండలా హుస్సేన్ సాగర్
- వర్షాలకు పలు జిల్లాల్లో దెబ్బతిన పంటలు
- రాగల మూడురోజులూ భారీ వర్షాలు!

మిగతా 2లో..



## లష్కర్ బోనాలు షురూ..
మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

వార్త 7లో

## కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోంది
జైల్లోనే చంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.. ఆప్ ఆరోపణ

వార్త 2లో

## మేడిగడ్డ విషయంలో ఎన్డీఎస్ఏ విఫలమైంది

**కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌ది అవగాహనారాహిత్యం: హరీశ్‌రావు**

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సూచనలు చేయడంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ విఫలమైందని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.వరదలు రాకముందే సరైన రక్షణ చర్యలు తీసుకోకుండా జాప్యం చేశారని విమర్శించారు.

వివరాలు 3లో..



## కేపీ శర్మ ఓలిపై 'విశ్వాస'ం

బలపరీక్షలో నెగ్గిన నేపాల్ ప్రధాని

**అనుకూలంగా 188 ఓట్లు.. వ్యతిరేకంగా 74 ఓట్లు**

**కాఠ్‌మాండూ(జనంసాక్షి):** నేపాల్ కొత్త ప్రధానిగా నియమితులైన కేపీ శర్మ ఓలి విశ్వాస పరీక్షలో నెగ్గారు. పార్లమెంటులో నిర్వహించిన బలపరీక్షలో ఆయన సునాయా సంగా గట్టెక్కారు.నేపాల్ పార్లమెంటు ప్రతినిధుల సభలో మొత్తం 263మంది సభ్యులు ఉండగా.. కేపీ శర్మ ఓలి ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానానికి

మిగతా 2లో..

బంగ్లా అల్లర్ల నేపథ్యంలో..
## శరణార్థులకు ఆశ్రయమిస్తాం



**కోల్‌కతా(జనంసాక్షి):**బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులు నెలకొన్న వేళ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు.పొరుగు దేశం నుంచి వచ్చే ప్రజలకు ఆశ్రయం ఇచ్చేందుకు రాష్ట్రం ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. పొరుగు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలతో

మిగతా 2లో..

## రిజర్వేషన్లలో కోటాను తగ్గించండి
బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు కీలక తీర్పు

వార్త 2లో



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22.07.2024

### మూసీ సుందరీకరణకు
## అంత బడ్జెటా?

నిన్న.. రూ.70వేలకోట్లు వెచ్చిస్తామన్నారని.. నేడు.. రూ.1.50లక్షలకోట్లు వెచ్చిస్తామంటున్నారన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్ మరి.. సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ విమర్శించారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందురు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు.చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ ధ్వజమెత్తారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని.. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందేనని.. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనన్న కేటీఆర్.. మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించమని స్పష్టం చేశారు. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించమని.. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరుతో బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందని.. కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడుతుందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

### మేడిగడ్డ విషయంలో
## ఎన్డీఎస్ఏ విఫలమైంది

తీసుకోవాల్సిందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక కోసం ప్రభుత్వం సమయాన్ని వృథా చేసిందని ఆరోపించారు. బ్యారేజీ రక్షణకు తాము ఎన్డీఎస్ఏను సలహాలు కోరినా స్పందించలేదని, 2023 అక్టోబర్‌లో హడావుడిగా నివేదిక ఇచ్చిందన్నారు. కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు విమర్శించారు. "తుమ్మిడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్టు కడతామంటున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎంత ఎత్తులో ప్రాజెక్టు కడతారో చెప్పాలి. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలున్నాయి. గతంలో దీని గురించి మహారాష్ట్ర సీఎం లేఖ రాశారు. 2013లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాలి"అని అన్నారు.కాగా కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాతపాటే పాడారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉత్తమ్ అవాకులు చెవాకులు పేలి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నం అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదనడం ఉత్తమ్ తెలివితక్కువ తనానికినిదర్శనమంటూ ధ్వజమెత్తారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ గతేడాది అక్టోబర్ చివరలో హడావుడిగా నివేదిక ఇచ్చిందని.. వండివార్చిన రాజకీయ నివేదికపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు. ఎలాంటి పరిశీలనలు జరుపకుండా, ఎలాంటి భూభౌతిక పరీక్షలు చేయకుండా, తెలంగాణ ఇంజినీర్లతో ఏం చర్చించకుండానే ఇలా నిర్ధారణకు రావడం ఓ సంస్థ చేయాల్సిన పనికాదన్నారు. కేంద్రంలోని పాలకపక్షానికి లబ్ధి చేకూర్చేలా నివేదిక ఇచ్చిందంటూ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ రక్షణకు ఎన్డీఏఎస్ సలహా కోరామని, సలహాలు కోరినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని స్పష్టం చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా నదిగర్భంలో జరిగే మార్పుల కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ఎన్డీఎస్ఏ నివేదికలో పేర్కొనడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంపై, తెలంగాణ ఇంజినీర్లపై బురద జల్లే ప్రయత్నమే తప్ప.. బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్డీఎస్ఏ దారుణంగా విఫలమైందన్నారు.వరదలు రాకముందే రక్షణ చర్యలు తీసుకోవాల్సిందని.. ఎన్డీఎస్ఏ నివేదిక కోసం ప్రభుత్వ సహాయాన్ని వృథా చేసిందని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద కొత్తగా ప్రాజెక్టు కడుతామని ఉత్తమ్ చెబుతున్నారన్నారు. సంతోషమే.. అయినా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఏ ఎత్తున ప్రాజెక్టు కడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం లేఖ రాశారని.. 2013లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాని సూచించారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం గతంలోనే 148 మీటర్ల ఎత్తు దగ్గర బ్యారేజి నిర్మించేందుకు అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని.. మహారాష్ట్ర సర్కారు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వరకు కడుతుందా? 152 మీటర్ల వరకు కడతారా? అన్నది ఉత్తమ్ స్పష్టం చేయాలన్నారు. 152 మీటర్ల వద్ద బ్యారేజీ కట్టాలంటే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందేనని.. ఆ తర్వాతే బ్యారేజీ పనులను ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించామనడం వాళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే తప్ప మరోటి కాదన్నారు. ప్రాజెక్టుపై ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని.. రూ.లక్షకోట్ల ప్రజాధనం వెచ్చి నిర్మించారంటూ ఉత్తమ్ పాతపాటే పడారన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరంలో పంప్ అయిన నీళ్లు 65 టీఎంసీలు మాత్రమేనని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.

## అమెరికాలో కాల్పులు
### - భారత సంతతి వ్యక్తి మృతి

**వాషింగ్టన్(జనంసాక్షి):** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల భారతీయులు, భారత సంతతి వ్యక్తులు వరుసగా దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా భారత సంతతి వ్యక్తిపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. కారు ప్రమాదంపై ఇద్దరి మధ్య జరిగిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇండియానాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం..గావిన్ దసౌర్ (29) ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన వ్యక్తి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో స్థిరపడ్డారు. మెక్సికోకు చెందిన ఓ యవతితో ఇటీవలే వివాహమైంది. ఈ క్రమంలోనే భార్యతో సరదాగా బయటకు వెళుతుండగా.. కారు ప్రమాదం జరిగింది. వెంటనే దసౌర్ తన వద్ద ఉన్న తుపాకీ తీసుకుని కారు నుంచి కిందకు దిగాడు. వెనక వాహనంలో ఉన్న డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహానికి గురైన ఆ డ్రైవర్ తన దగ్గర ఉన్న తుపాకీతో దసౌర్ మెడపై కాల్పులు జరిపాడు.రక్తపు మడుగులో పడి ఉన్న దసౌర్‌ను అతడి భార్య ఆస్పత్రికి తరలించింది. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరిపానని నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

## కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోంది

**ఢిల్లీ(జనంసాక్షి):** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలతో భాజపా చెలగాట మాడుతోందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు.కేజ్రీవాల్ ఆరోగ్యానికి ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేమని వైద్య పరీక్ష నివేదికలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేజ్రీవాల్ ఆరోగ్యంతో భాజపా చెలగాటమాడుతోంది. మొదట్లో స్వీట్లు తింటూ షుగర్ లెవల్స్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయనపై ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఆహారం తగ్గించారని అంటున్నారు. ఎవరైనా అలా చేసి తమ ప్రాణాలపైకి తామే ఎందుకు తెచ్చుకుంటారు? ఆయన్ని చంపేందుకు కుట్ర జరుగుతోంది" అంటూ సంజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

# భద్రాచలం వద్ద జరభద్రం



పోటెత్తడంతో భద్రాచలం నుంచి వరద నీరు దిగువకు నెమ్మదిగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి వరదపోటుతో తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం సమీపంలో 163వ నెంబరు జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరదపోటు తీవ్రంగా ఉండడంతో జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు. వాహనాలు వెళ్లకుండా ట్రాక్టర్లు, ట్రక్కులను అడ్డు పెట్టారు. పంచాయతీ, పోలీసు సిబ్బంది అక్కడే ఉండి.. వరదనీటిలో వెళ్లేందుకు ప్రయత్నించే వాహనదారులను అడ్డుకుంటున్నారు. వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.మరో వైపు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో క్రమంగా నీటి ప్రవాహం పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరింది. దీంతో ధవళేశ్వరం నుంచి 7.5లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, డెల్టా కాలువలకు 1800 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

**నిండుకుండాల హుస్సేన్ సాగర్**

గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వానతో హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. వరద నీటితో ప్రస్తుతం హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది.దాంతో మారియట్ హోటల్ వద్దనున్న మత్తడి వద్ద సందడి వాతావరణం నెలకొంది. భారీగా దిగువకు దూకుతోన్న నీటిని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం(ఎఫ్‌టీఎల్) 514.75 మీటర్లుకాగా ప్రస్తుతం 513.23 మీటర్ల నీటి మట్టం నమోదైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాగల మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో దిగువన ఉండే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలను జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.కాగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్న 34 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం 4 గంటలకు 41.09 అడుగులకు చేరింది.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. భద్రాచలంలో నీటిమట్టం 43 అడుగులకు పెరిగితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. వరద నీరు పెరగడంతో భద్రాచలం స్నాన ఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు నీటిలో మునిగిపోయాయి. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. భద్రాచలం నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి దిగువన ఉన్న శబరి నదికి వరద నీరు భారీగా పోటెత్తడంతో భద్రాచలం నుంచి వరద నీరు దిగువకు నెమ్మదిగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 8,38,117 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి వరదపోటుతో తెలంగాణ- ఛత్తీసగఢ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం సమీపంలో 163వ నెంబరు జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరదపోటు తీవ్రంగా ఉండడంతో జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలను అధికా రులు నిషేధిం చారు. వాహనాలు వెళ్లకుండా ట్రాక్టరు, ట్రక్కులను అడ్డు పెట్టారు. పంచాయతీ, పోలీసు సిబ్బంది అక్కడే ఉండి.. వరదనీటిలో వెళ్లేందుకు ప్రయత్నించే వాహనదారులను అడ్డుకుంటున్నారు. వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మరో వైపు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో క్రమంగా నీటి ప్రవాహం పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరింది. దీంతో ధవళేశ్వరం నుంచి 7.5లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, డెల్టా కాలువలకు 1800 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

**జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ**

ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో పాలమూరు వరదాయిని జూరాల జలాశయానికి వరద నీరు పొటెత్తుతోంది. ఆదివారం ఇన్‌ఫ్లో 92 వేల క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 1.71లక్షల క్యూసెక్కులుగా ఉంది. వరద ఉద్ధృతి పెరగటంతో 17 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు కాగా, ప్రస్తుత నీటి మట్టం 317.17 మీటర్లకు చేరింది.



## సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు..
### దాశరథి కృష్ణమాచార్యులు



**కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి):నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు తెలుగు, ఉర్దూ, సంస్కృత, ఇంగ్లీష్ భాషల్లో పండితుడైన దాశరథి తన కలం నుంచి ఓ వైపు విప్లవాగ్నులను రగుల్చుతూనే, మరోవైపు అనువాద, ప్రణయ కవిత్వాలను, సినీ గీతాలను వెలువరించిన సవ్యసాచి అని పేర్కొన్నారు. దాశరథి పోరాట పటిమ మలి దశ తెలంగాణ ఉద్యమ పోరాటానికి, పోరాట సాహిత్యానికి స్ఫూర్తిగా నిలిచిందని ముఖ్యమంత్రి కొనియాడారు.

## మళ్లీ 'నిఫా' కలకలం..

అబ్జర్వేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి.. వారిని ఐసోలేట్ చేశారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు, మలప్పురంలో 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ వైరస్ ప్రబలిన ప్రదేశానికి మూడు కి.మీల మేర ఆంక్షలు విధించే అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు సమావేశమై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.నిఫా వైరస్ జంతువుల నుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు, గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషులలోకి ప్రవేశిస్తుంది. రోగి నుంచి వెలువడే స్రావాల ద్వారా కూడా ఇతరులకు వైరస్ వ్యాపిస్తుంది.నిఫా వైరస్‌లో రోగి ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం ఏర్పడుతుంది. కొందరిలో లక్షణాలు కనిపించకుండా అసిమ్టమాటిక్‌గా ఉంటుంది. మరికొందరిలో మాత్రం తీవ్ర శ్వాస ఇబ్బందులు, మెదడు సమస్యలు తలెత్తుతాయి.

## బంగ్లా అల్లర్ల నేపథ్యంలో..
## శరణార్థులకు ఆశ్రయమిస్తాం


అనిశ్చితి నెలకొన్న సమయంలో మానవతాదృక్పథంతో వారిని చేరదీయాలంటూ ఐక్యరాజ్యసమితి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. " బంగ్లాదేశ్ సార్వభౌమ దేశం. అందువల్ల ఆ దేశం గురించి నేను మాట్లాడకూడదు. అక్కడి సమస్యపై ఏం మాట్లాడాలనుకున్నా కేంద్రమే మాట్లాడాలి. కానీ, బంగ్లాదేశ్ ప్రజలు నిస్సహాయ స్థితిలో పశ్చిమబెంగాల్ తలుపుతడితే.. వారికి కచ్చితంగా ఆశ్రయం కల్పిస్తాం" అని అన్నారు.అనిశ్చితి ఏర్పడిన ప్రాంతాలకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు మానవతా సాయం అందించాలని ఐరాస చెప్పినందువల్లనే వారికి ఆశ్రయం కల్పించేందుకు ముందుకొచ్చామన్నారు. బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న బెంగాల్ ప్రజల బంధువుల్ని వెనక్కి రప్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యవసరపరిస్థితుల్లో బెంగాల్‌కు వచ్చేసి.. తిరిగి సొంతింటికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## రిజర్వేషన్లలో కోటాను తగ్గించండి

ఢాకా(జనంసాక్షి): బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటాను తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో కొన్నిరోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఉపశమనం లభించినట్లయింది. వారం రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. దాదాపు 100 మందికి పైగా నిరసనకారులు మృతిచెందారు.ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. 1971లో దేశ స్వాతంత్య్రం కోసం పోరాడినవారి కుటుంబ సభ్యులకు 30 శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 2018లోనే ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావించింది. విద్యార్థులు నిరసన తెలియజేయటంతో వెనక్కి తగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటాను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువడటంతో మళ్లీ ఆందోళనలు మిన్నంటాయి.దీనిపై నేడు అత్యవసరంగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు స్వాతంత్య్ర సమరయోధుల కోటాను ఐదు శాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93 శాతం నియామకాలు ప్రతిభ ఆధారంగానే చేపట్టాలని స్పష్టం చేసింది. మిగిలిన రెండు శాతం మైనారిటీలు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులకు కేటాయించాలని సూచించింది.జనవరిలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. ఆమెకు తాజా ఆందోళనలు తీవ్ర సవాల్ విసిరాయి. యూనివర్సిటీలు మూతపడ్డాయి. మంగళవారం ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. ఢాకా వర్సిటీలో పోలీసులు, విద్యార్థులకు మధ్య ఘర్షణలతో ఇవి ప్రారం భమ య్యాయి. వీటిని అదుపు చేసేందుకు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు కూడా ప్రయోగించడంతో అల్లర్లు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు

# నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

స్కీమ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ మొదలైన పథకాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందుతున్నారు. ఈ సారి బడ్జెట్‌లో రూ.2 లక్షల నుంచి రూ.3లక్షల వరకు మినహాయింపులను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదే జరిగితే దేశంలోని కోట్లాది మంది పన్ను చెల్లింపుదారులకు భారీ ప్రయోజనం చేకూరనున్నది. గత కొన్నేళ్లుగా ఆదాయపు పన్ను చట్టంలోని 80సీలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు.ఈ క్రమంలో గతకొంతకాలంగా పన్ను మినహాయింపులు పెంచాలనే డిమాండ్ ఉన్నది.



బడ్జెట్‌కు ముందు జరిగిన భేటీల్లో 80సీ కింద మినహాయింపులు పెంచాలని సీఏ ఇన్‌స్టిట్యూట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిమాండ్ చేశాయి. ఇదే కాకుండా 80డీ కింద ఆరోగ్య బీమాపై ప్రీమియంపై పన్నును కూడా రెట్టింపు చేసే అవకాశం ఉన్నది. 80డీలో కొద్ది సంవత్సరాలుగా ఎలాంటి మార్పులు జరుగలేదు. ఈ సెక్షన్‌లోనూ మినహాయింపులను పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రికి వినతులు వచ్చాయి. గత కొన్నేళ్లుగా ఆరోగ్య బీమా ప్రీమియం ప్రతి ఏటా 10-25 శాతం చొప్పున పెరుగుతుండడం గమనార్హం. పన్ను చెల్లింపుదారుల కోరిక మేరకు కేంద్రం బడ్జెట్‌లో ఈసారి మినహాయింపులు ఇస్తుందా? లేదా? మరో రెండురోజుల్లో తేలిపోనున్నది.

## డిప్యూటీ స్పీకర్ పదవిపై విపక్షాల పట్టు

తమ గొంతు వినిపించేందుకు అవకాశం ఇస్తామన్న భరోసా కల్పించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్‌ను ప్రతిపక్ష సభ్యుల నుంచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరాం రమేశ్, కె. సురేశ్ కోరారు. నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశాలకు ప్రత్యేకహోదా కల్పించాలని వైకాపా, జేడీయూ, బిజేడీ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ హిందూ భక్తుల 'కావిడి యాత్ర' అంశాన్ని ప్రస్తావించారు. కావిడి యాత్ర జరిగే మార్గంలోని హోటళ్లపై కచ్చితంగా యజమాని పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోనే వివాదం ప్రారంభమైందన్నారు. ఇలా చేయడం వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన హోటల్ యజమానులు ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఈ సమావేశాల్లో ఓ నిర్ణయం తీసుకునే అవకా శం ఉంది.సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు చెప్పారు. సభలను సజావుగా నడిపించే బాధ్యత అధికారపక్షం తోపాటు ప్రతిపక్ష నేతలపైనా ఉంటుందన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. వివిధశాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.బడ్జెట్ స మావేశాలు సోమవారం ప్రారంభమై ఆగస్టు 12 వరకు జరుగుతాయి. మొత్తం 6 బిల్లులను సభలో ప్రవేశపె ట్టాలని కేంద్రం భావిస్తోంది. అందులో 90 ఏళ్లనాటి ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం మంగళవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీనికి ఒకరోజు ముందే ఆర్థిక మంత్రి నిర్మలా ఆర్థిక సర్వేను పార్లమెంటు ముందు ఉంచనున్నారు.

### 'చంద్రయాన్-3'కి
## అరుదైన గౌరవం

ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు చారిత్రాత్మక విజయమని పేర్కొంది. అక్టోబర్ 14న ఇటలీలోని మిలాన్‌లో జరుగనున్న 75వ అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నది. ఇస్రో చంద్రయాన్-3 ల్యాడర్ ఆగస్టు 23, 2023న రోజున చంద్రుడిపై విజయవంతంగా ల్యాండ్ చేసిన విషయం తెలిసిందే. దాంతో అమెరికా, రష్యా, చైనాలతో భారత్ చంద్రుడిపై అడుగుపెట్టాయని అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ సమాఖ్య పేర్కొంది.ఇస్రో మిషన్ చంద్రయాన్-3 శాస్త్రీయ ప్రయోగాలు, తక్కువ ఖర్చుతో కూడిన ఇంజినీరింగ్‌కు ప్రత్యేక ఉదాహరణ అని.. ఇది అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు ఉన్న భారీ సామర్థ్యానికి చిహ్నమని పేర్కొంది. చంద్రుడి నిర్మాణం, భూగర్భ శాస్త్రంలో కనిపించని అంశాలను చంద్రయాన్-3 వెలుగులోకి తీసుకువచ్చిందని పేర్కొంది. ఈ మిషన్ కొత్త ప్రయోగాలకు గ్లోబల్ అచీవ్‌మెంట్ అని, చంద్రయాన్-3 ఎన్నో విజయాలు సాధించిందంటూ ప్రశంసించింది. గతేడాది ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్‌ను భారత్ విజయవంతంగా ఇస్రో ల్యాండింగ్ చేసింది. అమెరికా, చైనా, రష్యా తర్వాత చంద్రుడిపై కాలుపెట్టిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. ఇప్పటి వరకూ ఏ దేశం వెళ్లని చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది.రెండు వారాల పాటు పరిశోధనలు సాగించేలా వీలుగా విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను ఇస్రో రూపొందించింది. విక్రమ్ ల్యాండ్ అయిన తర్వాత లోపలి నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్.. 100 మీటర్లు దూరం ప్రయాణించి అక్కడ సమాచారాన్ని సేకరించింది. ఆ తర్వాత ల్యాండర్, రోవర్‌లు స్లీప్ మోడ్‌లోకి వెళ్లాయి. రెండు వారాల తర్వాత మేల్కొలిపే ప్రయత్నం చేసినా ఇస్రో శాస్త్రవేత్తల ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో అవి శాశ్వత నిద్రలోకి వెళ్లినట్టు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. చంద్రయాన్-3 విజయవంతంతో జోరుమీదున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో.. చంద్రయాన్-4 ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌లో చంద్రుడిపై నమూనాలను సేకరించి మళ్లీ తిరిగి భూమిపైకి చేరుకోనున్నది.

## కేపీశర్మఓలిపై 'విశ్వాస'ం

**బలపరీక్షలో నెగ్గిన నేపాల్ ప్రధాని**
**అనుకూలంగా 188 ఓట్లు.. వ్యతిరేకంగా 74 ఓట్లు**

అనుకూలంగా 188 ఓట్లు.. వ్యతిరేకంగా 74 ఓట్లు వచ్చాయి. ఒక సభ్యుడు గైర్హాజరయ్యారు. నేపాలీ కాంగ్రెస్, సీపీఎన్ -యూఎంఎల్, లోక్‌తంత్రిక్ సమాజ్‌వాదీ పార్టీ, జనతా సమాజ్‌వాదీ పార్టీ నేపాల్ ప్రతినిధులు కేపీ ఓలి శర్మకు అనుకూలంగా ఓటు వేయగా.. సీపీఎన్- మావోయిస్టు సెంటర్, సీపీఎన్ -యూనిఫైడ్ సోషలిస్ట్, రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ, రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ సభ్యులు వ్యతిరేకంగా ఓటేశారు. పుష్ప కమల్ దహల్ అలియాస్ ప్రచండ(69) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవల కుప్పకూలిన విషయం తెలిసిందే. పార్లమెంటులోని ప్రతినిధుల సభలో గత శుక్రవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో ప్రచండ ఓడిపోయారు. ఈ క్రమంలోనే కె.పి.శర్మ ఓలి (72) సారథ్యంలో సీపీఎన్-యూఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్(ఎన్‌సీ) కూటమిగా ఏర్పడి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో తన బలాన్ని నిరూపించుకొనేందుకు ఆదివారం కేపీ శర్మ ఓలి విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంట్లో నెగ్గేందుకు వాస్తవానికి 138 ఓట్లు అవసరం కాగా.. ఆయనకు అంతకుమించి ఓట్లు వచ్చాయి. దీంతో ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టిన విశ్వాస పరీక్షలో కేపీ శర్మ ఓలి విజయం సాధించినట్లు స్పీకర్ దేవ్ రాజ్ ఘిమిరే ప్రకటించారు.ఆదివారం పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగానే.. ప్రధాని కేపీ శర్మ ఓలి విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు స్పీకర్ ఘిమిరే రెండు గంటల సమయం ఇవ్వగా.. అధికార, విపక్ష పార్టీల సభ్యులు తీర్మానంపై చర్చించారు. ఆ తర్వాత సభ్యులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చేందుకు కొంత సమయం కేటాయించగా.. చర్చ ముగిసిన తర్వాత ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. చర్చ సందర్భంగా తాను ప్రధాని ఓలి కీలక వ్యాఖ్యలు చేశారు. అవినీతి జోలికి వెళ్లనని.. ఎవరైనా వెళ్లినా సహించబోనని స్పష్టం చేశారు. దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడేందుకు, అవినీతిని నియంత్రించి, సుపరిపాలన తెచ్చేందుకు నేపాలీ కాంగ్రెస్, సీపీఎన్ -యూఎంఎల్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు.

# ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయలేకపోతున్నాం

- పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి
- తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ డిమాండ్



**కరీంనగర్ బ్యూరో, జులై 21 (జనం సాక్షి) :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న బిల్లులను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులు ఆడబిడ్డల పెళ్లిళు చేయలేక, ఇండ్లు కట్టుకోలేక సతమతమై ఆత్మ క్షోభకు గురియై కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని వారికీ సంబంధించిన సప్లిమెంటరీ సాలరి, సరెండర్, మెడికల్, జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్, టీజీజీ ఎల్ ఐ, పార్ట్ ఫైనల్ బిల్స్ తదితర బిల్లులు పెండింగ్లో ఉండడంతో చాలామంది అసహనానికి గురవుతున్నారన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పీఆర్సీ ఏరియర్స్, గ్రాట్యుటీ వివిధ రకాల చెల్లింపుల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని, అకాలమరణం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల మరణాంతర ఆర్థిక చెల్లింపుల కోసం వారి కుటుంబ సభ్యులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు రిటైర్మెంట్ అవుతున్న కొద్దీ వాళ్ళ పరిస్థితి దీనావస్థలో పోతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనావస్థతో పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూస్తూ ఇంటి లోన్, పర్సనల్ లోన్ ఇఎంఐ భారాలతో గుండె దడదడతో బిక్కు బిక్కుమని ఆవేదనతో ఎదురు చూస్తున్నారన్నారని బిల్లులను సత్వరమే చెల్లింపులు చేయాలని, ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఫేవరేట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ఆదుకోవాలని ఎం.ఎ ఖాద్రి కోరారు. గత ప్రభుత్వాల ఇప్పటి పరిస్థితుల్ని చూసి 1.87 తేడా యే తారుమారు చేస్తుంతుందని గుర్తు చేశారు.

# పాండవుల గుట్టలో పరవళ్ళు తొక్కుతున్న జలధార

- నాలుగు రోజుల వర్షానికి జలకళతో ఉట్టిపడుతున్న జలపాతం
- ఆదివారం సెలవుదినం కావడంతో పెరిగిన పర్యాటకులు తాకిడి



**రేగొండ,జులై21(జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పాండవుల గుట్ట రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే.రేగొండ మండల కేంద్రం నుండి 6 కిమీ దూరంలో గల రావులపల్లి గ్రామ సమీపాన భూగులోని జాతరకు వెళ్ళే దారిలో పాండవుల గుట్టగా పిలువబడే అలనాడు పాండవులు సంచరించిన ఆనవాళ్ళతో కూడిన పెద్ద పెద్ద గుట్టలు దర్శనమిస్తాయి.కాగా గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గిట్టలోని జలపాతం జలకలను సంతరించుకొని పరవళ్ళు తొక్కుతూ సందర్శకులను ఆకర్షిస్తుంది.ఆదివారం సెలవు దినం కావడంతో జలపాతాన్ని చూసేందుకు వచ్చే ప్రజల సంఖ్య పెరిగింది.కొందరు కుటుంబ సమేతంగా వచ్చి భార్యా పిల్లలతో జలపాతం అందాలను తిలకించారు.



## పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

పాండవుల గుట్టలోని జలపాతం చేసేందుకు వచ్చే సందర్శకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది.అక్కడ కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పక్కన ఉన్న పాండవుల గుట్టను ప్రభుత్వం పర్యాటక క్షేత్రంగా గుర్తించినా వసతుల విషయంలో అసంతృప్తి లేకపోలేదు.ప్రభుత్వం దృష్టి సారించి కనీస వసతులు ఏర్పాటు చెయ్యాలని పర్యాటకులు కోరుతున్నారు.

## పర్యాటకులకు భద్రతను ఏర్పాటు చేయాలి

ఖాళీ సమయంలో కుటుంబ సమేతంగా స్నేహితులతో కలిసి జలపాతం అందాలను చూస్తూ కాసేపు కాలక్షేపం చేసేవారు కొందరైతే,మద్యం సేవిస్తూ వచ్చి పోయే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ఆకతాయి చేష్టలు చేసేవారు మరికొందరు.మద్యం మత్తులో జలపాతం పైకి ఎక్కి నీటి ప్రవాహనికి భరించలేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువనే ఉన్నాయి.జలపాతం దగ్గర జరిపడకుండా కర్రలు ఏర్పాటుచెయ్యటంతో పాటు స్థానిక పోలీసులు సైతం జలపాతం కు వచ్చే పర్యటకుల పైన ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ఎంజీఎం జులై21(జనంసాక్షి):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఆదివారం వరంగల్ నగరంలోని ఫాదర్ కొలంబో. ఎన్ ఎన్ నగర్. బొంది వాగు. సంతోషి మాత గుడి బ్యాక్ సైడ్. పోతన నగర్. దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతాలను పరిశీలించి నిత్యం అప్రమత్తం ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లు, అధికారులను ఆదేశించారు.



# ఎడతెరిపిలేని వర్షం..

- మూడు రోజులుగా వీడని వాన..
- పొంగుతున్న వాగులు..
- పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు..
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో జనం అతలకుతలం అవుతున్నారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంబంధిత అధికారులు వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాలతో రేగొండ మండలంలోని సుల్తాన్ పూర్, జంషేడ్ బేగ్ పేట్ గ్రామాల మధ్య రోడ్డుపై భారీగా వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చిట్యాల మండలకేంద్రానికి చెందిన బుర్ర నర్సయ్య ఇల్లు వర్షానికి తడిసి నేలకూలింది. గణపురం మండలంలోని మోరంచపల్లి వద్ద మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గత ఏడాది కూడా కురిసిన వర్షాలకు మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చడంతో మోరంచపల్లి గ్రామంలోని ముగ్గురు గల్లంతయి మృత్యువాత పడ్డారు. గ్రామం మొత్తం నీటి మునగడంతో అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం కూడా అదే తరహాలో వర్షాలు కురుస్తుండడంతో మోరంచపల్లి గ్రామ ప్రజలు భయం గుప్పెట్లో ఉండిపోయారు. వర్షాలతో జిల్లాలోని కాళేశ్వరం గోదావరిలో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతోంది. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గేట్లను ఎత్తివేశారు. జిల్లా అంతటా ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ముందస్తు చర్యలు చేపట్టి పరిస్థితులను అంచనా వేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. ప్రజలు ఇళ్ల నుండి బయటికి రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అదేవిధంగా భూపాలపల్లి ఓసి గనుల్లో భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ ప్రాంతమంతా బురదమయం కావడంతో వాహనాలు కదలలేని పరిస్థితి ఏర్పడింది. వర్షాల కారణంగా ఓసి గనుల్లో బొగ్గు ఉత్పత్తి మూడు రోజులుగా నిలిచిపోయిందని దీంతో తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో వరదలతో ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని జిల్లా ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు.

# అనవసరంగా బయటికి రావొద్దు



- మంత్రి దనసరి అనసూయ సీతక్క..
- బ్రిడ్జి నిర్మాణ పనులను, వరద ఉధృతి పరిశీలన

**ములుగు ప్రతినిధి, జులై 21(జనంసాక్షి) :** ములుగు మండలం లోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను, అక్కడి వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి ఎవ్వరూ కూడా చేపల వేటకు వెళ్లవద్దని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

# గోసంగి , కుమ్మరి కులస్తుల పోచమ్మ బోనాల్లో పాల్గొన్న సుడా చైర్మన్

- బోనాల ఉత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జులై 21 (జనం సాక్షి) :** గోసంగి , కుమ్మరి కులస్థుల పోచమ్మ బొనాలలో ఆదివారం సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. బైపాస్ లోని దేవుళ్ళపురిలో ఉన్న పోచమ్మ గుడిలో కుమ్మరి కులస్థుల బోనాల పూజలో పాల్గొన్న నరేందర్ రెడ్డికి డప్పు సప్పుల్లతో స్వాగతం పలికారు. పూజ అనంతరం కుమ్మరి కుల ప్రతినిధులు మహిళలు పోచమ్మ గుడి అభివృద్ధికి సహకరించాల్సిందిగా నరేందర్ రెడ్డిని కోరారు. జ్యోతినగర్ లోని సంతోషిమాత దేవాలయం నుండి గోసంగి కుల ప్రతినిధులు మహిళలు బోనాలెత్తుకొని పోచమ్మ గుడి వరకు వెళ్లారు. ఈ బోనాలలో పాల్గొన్న కోమటిరెడ్డి పోచమ్మ గుడి వరకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కుమ్మరి కుల ప్రతినిధులు రాధారపు శ్రీనివాస్, కొరేపు లక్ష్మయ్య, నాంపల్లి శంకర్, సదానందం, గోసంగి కుల ప్రతినిధులు మామిడిపల్లి రమేష్, కామారపు రమణ, రామచంద్రం, సత్యం, శ్రీకాంత్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, పెద్దిగారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే..

- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్




**హైదరాబాద్, జూలై 21 (జనంసాక్షి) :** కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాతపాటే పాడారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉత్తమ్ అవాకులు చెవాకులు పేలి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నం అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదనడం ఉత్తమ్ తెలివితక్కువ తనానికినిదర్శనమంటూ ధ్వజమెత్తారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) గతేడాది అక్టోబర్ చివరలో హడావుడిగా నివేదిక ఇచ్చిందని.. వండివార్చిన రాజకీయ నివేదికపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు. ఎలాంటి పరిశీలనలు జరుపకుండా, ఎలాంటి భూభౌతిక పరీక్షలు చేయకుండా, తెలంగాణ ఇంజినీర్లతో ఏం చర్చించకుండానే ఇలా నిర్ధారణకు రావడం ఓ సంస్థ చేయాల్సిన పనికాదన్నారు. కేంద్రంలోని పాలకపక్షానికి లబ్ధి చేకూర్చేలా నివేదిక ఇచ్చిందంటూ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ రక్షణకు ఎన్‌డీఏఎస్ సలహా కోరామని, సలహాలు కోరినా ఎన్‌డీఎస్ఏ స్పందించలేదని స్పష్టం చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా నదిగర్భంలో జరిగే మార్పుల కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ఎన్‌డీఎస్ఏ నివేదికలో పేర్కొనడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంపై, తెలంగాణ ఇంజినీర్లపై బురద జల్లే ప్రయత్నమే తప్ప.. బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్‌డీఎస్ఏ దారుణంగా విఫలమైందన్నారు. గతంలో తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం లేఖ రాశారని.. 2013లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాని సూచించారు. తుమ్ముడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం గతంలోనే 148 మీటర్ల ఎత్తు దగ్గర బ్యారేజి నిర్మించేందుకు అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని.. మహారాష్ట్ర సర్కారు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వరకు కడుతుందా? 152 మీటర్ల వరకు కడతారా? అన్నది ఉత్తమ్ స్పష్టం చేయాలన్నారు. 152 మీటర్ల వద్ద బ్యారేజీ కట్టాలంటే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందేనని.. ఆ తర్వాతే బ్యారేజీ పనులను ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించామనడం వాళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే తప్ప మరోటి కాదన్నారు. ప్రాజెక్టుపై ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని.. రూ.లక్షకోట్ల ప్రజాధనం వెచ్చి నిర్మించారంటూ ఉత్తమ్ పాతపాటే పడారన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరంలో పంప్ అయిన నీళ్లు 65 టీఎంసీలు మాత్రమేనని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.

# న్యాయం కోసం తిరిగి తిరిగి ప్రాణం మీదికి..

- అయినా ఆఫీసర్లు పట్టించుకుంటలేరు
- గిట్లున్నది జమానా



**బెల్లంపల్లి, జులై 21 (జనంసాక్షి) :** పాపం పెద్దాయన.. అన్యాయం జరిగిందని, న్యాయం చేయండని ఆఫీసుల చుట్టూ తిరిగాడు. ఏ ఆఫీసర్ పట్టించుకోలేదు. తిరిగి తిరిగి పాణం మీదికి తెచ్చుకొని ఆస్పత్రి పాలయ్యాడు. ఇప్పుడైనా ఆఫీసర్లు పట్టించుకుంటరా లేక పాణం పొయ్యేదాకా చూస్తరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పెద్దాయన కథేందో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం. 'అయ్యా నాపేరు శీలం పోశయ్య. నాది కన్నెపల్లి మండలం జనకాపూర్ గ్రామం, నా అన్న శీలం కిష్టయ్య కొడుకు శీలం శ్రీనివాస్ మంచిర్యాల పంచాయతీరాజ్ ఆఫీస్ల పనిచేస్తాడు. కన్నెపల్లి మండలంలోని టేకులపల్లి శివారులో నా మూడెకరాల భూమిని దొంగ పట్టా చేయించుకుని నన్ను మోసం చేసిండు. ఆ ముచ్చట తెలిసినప్పటినుండి నేను అనారోగ్యంతో బాధపడుతు, సావు బతుకు నడుమ మంచిర్యాల సర్కార్ దావఖాన్ల షేరిక్ అయిన. ఇక్కడి డాక్టర్లు ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధి ఉందన్నదని చెప్పిండ్లు. ఇక్కడి డాక్టర్లు సక్కగ కావాలంటే హైదరాబాద్ ప్రైవేట్ దావఖాన్ల చూపించుకోమని చెప్పిండ్రు. ప్రైవేట్ దావఖాన్ల చూపించుకోవాలంటే నా దగ్గర పైసలు లేవు. నాకు భూమి లేదు. నాకున్న మూడు ఎకరాల భూమిని శీలం శ్రీనివాస్ దొంగ పట్టా చేయించుకున్నాడు. నా భూమి నాకు ఉంటే ఎవరి దగ్గరైనా భూమి కాగితాలు గిరివి పెట్టి పైసలు తీసుకొని మంచిగ చేయించుకునేటోడిని. ఇప్పుడు నాకు పాణం పొయ్యేతట్టు ఉన్నది. ఇప్పుడు నాకు గాలి పీల్సుకునుడు కూడా అత్తలేదు. నన్ను ఏబై ఏండ్లు సాదిన వాళ్ళ దగ్గర సుత పైసలు లెవ్వు. వాళ్ళు కూడా రెక్కాడితే కాని డొక్కాడదు. నాకు ఏమైనా అయ్యి నేను సచ్చిపోతే నా అన్న కొడుకు శీలం శ్రీనివాస్ మాత్రమే బాధ్యుడు. నన్ను మోసం చేసి నా భూమి దొంగ పట్టా చేయించుకొని నన్ను అరిగోస పెడుతున్న నా అన్న కొడుకు మీద పెద్ద ఆఫీసర్లు, ముఖ్యమంత్రి సారు, ఇంకా మినిస్టర్లు యాక్షన్ తీసుకొవాలే.' అని తన ఆవేదన వెల్లగట్టాడు.

# ఎన్నికలు ప్రజాస్వామ్య పాత్ర పోషిస్తాయి

- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



**భైంసా జూలై 21 (జనం సాక్షి) :** భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని తేజస్,సరస్,ధ్రువ, లక్ష్య విభాగాలకు బాలబాలికలకు వేరువేరుగా కెప్టెన్స్,వైస్ కెప్టెన్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన కెప్టెన్ వైస్ కెప్టెన్ లకు చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విజయ పథకాలు అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించడం వల్ల వారిలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని దేశంలో జరుగుతున్న ప్రజా స్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు.

# తెలంగాణ ఆత్మ 'తలపు'తడుతోన్న పాలన

*హరగోపాల్ వంటి ప్రొఫెసర్లు, మేధావులు, విద్యావేత్తలకు ఏం స్వార్థం ఉంటుంది? సమోన్నత, సమగ్ర తెలంగాణ వికాసం తప్ప! అటువంటి నిస్వార్థ పెద్దలతో భేటీకే పదేళ్ళలో సమయం చిక్కని, ఇంకా చెప్పాలంటే అసలు మనస్కరించని పాలకుడి వ్యక్తిగత ఇష్టాయిష్టాల భావనా ఛత్రం నుంచి తెలంగాణ బయట పడింది.*



తెలంగాణ ఆత్మ "తలపు" తడుతోన్న ప్రజా పాలన ఆవిష్కృతం అవుతోంది. ఆ దిశగా కదలికలు ఏవో కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి. వేలాది పుస్తకాలు ఔపోసన పట్టినా, మేథస్సును ఎంత కరిగించి రంగరించినా ప్రభుత్వం అంటే సొంత వ్యవహారం కాబోదు. విధానపరమైన నిర్ణయాల్లో సమాజ భాగస్వామ్యం లేకపోతే స్థిరమైన రాష్ట్ర వికాసం దుర్లభమే. పైగా అనర్థాలు ముసురుకుంటాయి. వివాదాల సుడిలో విలవిల తప్పదు. అంతిమంగా దేనికీ మంచిది కాదు. తెలంగాణలో తొట్టతొలి, మలి సర్కారును అదే అపప్రద చుట్టుముట్టింది. రెండు పర్యాయాల్లోని మంచికంటే చెడే రోజూ వినిపిస్తోంది. ఏకపక్ష, ఇష్టానుసార వైఖరే ఇందుకు మూలం. తెలంగాణలో మొదటిసారి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత సర్కారుకు భిన్నంగా, ప్రజాస్వామ్యానికి దగ్గరగా ప్రస్తుతమైతే అడుగులు వేస్తోంది. విశేషంగా విద్యా సేవలు అందించిన చుక్కా రామయ్య సారును స్వయంగా ఇంటికి వెళ్ళి కలిసిన కొన్ని రోజులకే తటస్థులు, విద్యావేత్తలు, పెద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం సమాలోచనల సర్కారు తీరును సూచిస్తోంది. ఏ సచివాలయమైతే ప్రభుత్వాధిపతి దర్శన భాగ్యం లేక ఏండ్లకు ఏండ్లు గత సంవత్సరాంతం వరకు చిన్నబోయిందో అదే సెక్రటేరియట్ లో సాక్షాత్తూ సీఎమ్మే అందుబాటులో ఉంటున్నారు. అంతేకాదు, సమాజంలోని పెద్దలను పాలనా కేంద్రంలో కలుస్తున్నారు. ఆచార్యులు హరగోపాల్, కోదండరాం, శాంతా సిన్హా, పి.ఎల్. విశ్వేశ్వరరావు, అల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిలతో సమగ్ర విద్యా వికాసం గురించి ముఖ్యమంత్రి సంభాషించడం శుభపరిణామం. విద్యా-శిక్షణ-ఉపాధి ద్వారా తెలంగాణ సౌష్టవానికి తమ ప్రభుత్వం గాఢంగా కట్టుబడి ఉందని రేవంత్ సర్కారు ఆచరణలో చూపెడుతున్నది. మేధావులతో చర్చించిన అంశాలు ఉన్నత స్థాయి అధికారులైన తన ప్రధాన కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వేంకటేశం ఆలకించేలా సీఎం చేపట్టిన సమావేశం ఎంత విలువైనదో రుజువైంది. సర్కారు సీరియస్ నెస్ కు అద్దం పట్టింది. ప్రస్తావనకు వచ్చిన అంశాలపై మంత్రి ఉప సంఘంతోనూ చర్చించాలనే సీఎం విజ్ఞప్తి ప్రకారం ప్రభుత్వ విధానాలుగా కార్యరూపందాల్చే అవకాశాలకు బీజం వేసింది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యా శాఖకు 11 శాతంగా ఉన్న బడ్జెట్ కేటాయింపులు విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో 6.4 శాతానికే కుదించిన కీలక అంశంపై ప్రభుత్వం నజర్ పడేలా ఈ భేటీ ఉపయుక్తం అయింది. తెలంగాణ సమాజ పెద్దలతో సమావేశమైన రోజునే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ స్థాపన కోసం విధివిధానాలపై అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో కలిసి ముఖ్యమంత్రి సమీక్షించారు. ఏటా 20 వేల మందిలో నైపుణ్య లబ్ధికి, ఆపై ఉద్యోగాల్లో ప్రవేశానికి ఒక మహత్తరమైన సంకల్పాన్ని ఎంచుకున్నారు. ఉపాధికి అవకాశం ఉన్న 17 డిమాండ్ కోర్సులు చేర్చేలా ప్రాథమికంగా తలపోస్తున్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదానికి పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జట్టును పురమాయించారు. తెలంగాణ పౌరుల వ్యక్తిగత వికాసంతో రాష్ట్రం మొత్తం బాగుపడే మూలాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మనసు పెడుతున్న దాఖలాలు ప్రజల్లో ఆశావహ దృక్పథాన్ని రేకెత్తిస్తున్నాయి. ప్రొఫెసర్లు, విద్యావేత్తలతో మమేకమైన సీఎం వివిధ పత్రికాధిపతులు, సంపాదకులు, సీనియర్ పాత్రికేయులతోనూ భేటీ కోసం తెలంగాణ సమాజం వేచి చూస్తోంది!



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

# అప్పుల్లో బతుకు బండి!






ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

**అప్పుల్లో బతుకు బండి లాగుడు ఎంతకాలం? ఎట్లా? పాలకులకు ఇది పట్టదు! దేశంలో ఒక వ్యక్తి ఆదాయం కన్నా అప్పు ఎక్కువ అయిపోతుంది. ఒక 18 శాతం మంది కి ఆదాయం, అప్పు సమానం అనే పరిస్థితి ఉంది. జీవితం అనేది కఠినం అయిపోతుంది. జీవితం అనేది నిజానికి ఎవరికి కూడా సులభతరం కాదు,జీవితాన్ని సులభతరం చేసుకోవాల్సి ఉంటుంది.అయితే అందుకు అవసరమైన వెసలు బాటు కూడా ఎక్కడ ప్రస్తుత తరుణంలో కలుగడం లేదు. కనిపించడం లేదు!**

ప్రభుత్వం కు పది ఏండ్ల నుంచి సామాన్యుల జీవన పరిస్థితులపైన దృష్టి లేదు.దాని మీద ఒక ఆలోచన కార్యాచరణ అనేది లేనేలేదు. కార్పొరేట్ లకు వెసలు బాట్లు, రుణ మాఫీలు ఇవ్వడం మాత్రం తెలుసు! ఎన్నికలలో గెలువడం,ప్రజలను తమ దిక్కు ఎలా తిప్పు కోవాలి,అనే యావ తప్ప ఏమిలేదు. హిందూ, ముస్లిం, సిక్కు, ఇసాయి లను విడదీసి రాజకీయ ప్రయోజనం పొందడమే లక్ష్యం అయిపోయింది.దేశంలో ఎవరేజ్ గా ప్రస్తుతం ఒక వ్యక్తి ఆదాయం 1,27,000 రూపాయలు ఉంటే, అప్పు 1,33,055 రూపాయలు ఉంది.ప్రస్తుతం 50 శాతం మంది నెలకు 6 వేల ఆదాయం కూడ లేని పరిస్థితి ఉంటే, అంబానీ తన కొడుకు పెళ్ళికి 5 వేల కోట్లు ఖర్చు పెట్టిన సమాచారం. అసమానతల దేశంలో ఇదో పరిహాసం లాంటి పరిస్థితి అనక తప్పదు. ఈ పెళ్లి మన పీఎం సహా నేతలంతా వెళ్లి వస్తారు. మధ్య తరగతి వారి ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ముందు నుయ్యి, వెనుక గొయ్యి లా ఉన్నది.దేశంలో జీడీపీ లో 60 శాతం అప్పులకే వెళుతున్న పరిస్థితి ఉంది.

### 2014 తరువాత అధ్వాన్నం!

సంస్కరణలు,కార్పొరేట్ లలో చేంజ్ 2014 కు ముందుకన్నా ఎక్కువ జరిగింది.పరిస్థితి అధ్వాన్నంగా మారిపోయింది. టాక్స్ వసూళ్లు, ఐఎంఎఫ్,ప్రపంచ బ్యాంక్ ల నుంచి రుణాలు తప్ప వేరే మార్గం లేదు.సంపాదన తగ్గడం, పిఎస్యుల అమ్మకం వల్ల,ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి, బతకడానికి ఓల్డ్ ఏజ్ లో పనికి వస్తుందని దాచుకున్న ఈపిఎఫ్‌లను అర్ధాంతంగా విత్డ్రా చేసుకోవడం,ఉపాధి లేక కొట్లాది మందిలో కొనుగోలు శక్తి తగ్గిపోతుంది.దీనివల్ల మార్కెట్ దెబ్బతిన్నది. రెవెన్యూ తగ్గింది.ఎక్స్పోర్ట్ తగ్గి,ఇంపోర్ట్ పెరగడం వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది.పెరుగుతున్న ధరల ను కంట్రోల్ చేయక పోగా ముర్మురాలు మొదలు పాలు,పెరుగు లాంటి వాటి మీద కూడా జిఎస్టీ లు వేసే పరిస్థితి వచ్చింది. దేశం పరిస్థితి ఆర్థిక నిపుణులలో ఆందోళన కలిగిస్తున్నది.మరో దిక్కు లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను షేర్ మార్కెట్ నుంచి గత ఏడాది విత్డ్రా చేసుకోవడం కూడా ఆందోళన కలిగిస్తున్నది. ఇంకా ఈ పరంపర కొన సాగుతున్నది.12 లక్షల కోట్ల గౌతమ్ అదాని స్కాం మీద కేంద్రం ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదు. బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్నోళ్లు వాటిని తీర్చే పరిస్థితి లేదు. ఎనిమిది వేల మంది దాకా పెట్టుబడి దారులు విదేశాల బాట పట్టే పరిస్థితి ఉండగా వారిని ఆపే పరిస్థితి,యంత్రాంగం కనిపిస్తలేదు. ఆర్బిఐ ఇచ్చిన ఇండికేషన్స్ ప్రకారం పెద్ద కంపెనీలు చాలా వరకు దివాలా తీసాయి,ఆ 80 కి పైగా కంపెనీల్లో ఉపాధి అవుట్ అయిపోయింది.ఉద్యోగాలు ఊడి పనిచేసే వారు ఇంటి వద్దే ఉండే పరిస్థితి ఉంది.

### అప్పుల్లో దేశం!

ఈ పరిస్థితుల్లో 2024 మార్చ్ నాటికి దేశం ఇంకా అప్పుల్లో కూరుకుని పోయింది. ఇంకా దివాలా దశ వచ్చే పరిస్థితి కనిపిస్తున్నది.దేశం ను పాలకులు నడపడానికి టాక్స్ లు,జిఎస్టీ లు ఎంత పెంచినా,ఎంత అప్పులు చేసినా పొదుపు పాటించక పోతే,దుబారా అరికట్టకపోతే 2025 నాటికి దేశం మరింత ఆర్థిక సంక్షోభం లోనికి కూరుకుని పోయే పరిస్థితి ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు,16 కోట్లు,చదువుకున్న నిరుద్యోగులు దేశంలో ప్రస్తుతం 24 కోట్ల మంది ఉన్నారు.పీఎం నరేంద్ర మోదీ గత ఏడాది ప్రకటించిన 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఒక వేల ఈ ఏడాది జరిగినా, నిరుద్యోగం తీరే సమస్య కాదు.4సంవత్సరాలు అగ్నివీర్ పథకం ద్వారా భర్తి చేసే అగ్నివీర్ ల ద్వారా కూడా తీరే సమస్య కాదు.ప్రధాని నరేంద్రమోదీ గతంలో చెప్పినట్లు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వడం,బ్లాక్ మనీ వెలికి తీసి, అందరి బ్యాంక్ అకౌంట్ లలో 15 లక్షల రూపాయలు వేసి ఉంటే కొంత సమస్య తీరేది కావచ్చు..కాని ఇప్పుడు ఆ అవకాశం లేదు.పది ఏండ్ల అయన పాలనలో మాటలు ఎక్కువ చేతలు తక్కువ,విదేశాల్లో గొప్పలు విశ్వ గురూ గా ప్రచారాలు,అమ్రిత్ కాల్ గా గత ఏడాదిని ప్రకటించి జనానికి చుక్కలు చూపే అధిక ధరలను ముందుంచడం బీజేపీ కె చెల్లింది.

### పిఎస్యుల విచ్చలవిడిగా అమ్మకం!

పిఎస్యు లను విచ్చలవిడిగా అమ్ముడు,మూసి వేయడం, సైన్యం లో సైతం 4 సంవత్సరాల అగ్నివీర్ లాంటి గ్యారంటీ లేని ఉద్యోగాలను ను ప్రవేశపెట్టిన ఘనత ను కేంద్రం స్వంతం చేసుకున్నది. అగ్నవీర్ వద్దని ,నిరసనలను చేపట్టినా వారికిపట్టలేదు. దేశమంతా,నిరుద్యోగులు అంతా ఈ అగ్నివీర్‌కు వ్యతిరేకంగా ఈ పథకం వద్దు అని ఆందోళన చేసినా కాల్పుల్లో పలువురు మరణించినప్పటికి కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.రిక్రూట్మెంట్ ప్రొసెస్ ను మొదలు పెట్టి మరీ ఈ ప్రాజెక్ట్ ను సమర్ధించుకున్నది.దేశం లోని ప్రస్తుత పరిస్థితులతో చాలా మంది రాజిపడి పోతున్నారా? అంటే లేదు అనే పరిస్థితులు చెబుతున్నాయి..పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిస్థితి మారింది. అయితే అధిక ధరలు, అసమానతలు, నిరుద్యోగం అన్నింటికీ కేంద్రం సమాధానం 5 కేజీ ల ఉచిత రేషన్ అయిపోయింది! మణిపూర్ మంటలకు ఏడాది దాటినా పరిష్కారం లేదు. పీఎం మోడీ నోట ఒక మంచి ముచ్చట మణిపూర్ గురించి లేదు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఈ హోదా లోనే ఇటీవల మళ్ళీ మణిపూర్ కు వెళ్లి బాధితులను పరామర్శించి వచ్చారు. రాయ్ బరేలీ వెళ్లారు. అంబానీ కొడుకు పెళ్ళికి ఆహ్వానం ఉన్నా వెళ్ళలేదు. అగ్నివీర్ పథకం కింద నాలుగేండ్ల మిలిటరీ రిక్రూట్మెంట్‌ను రాహుల్ వ్యతిరేకిస్తున్నారు. త్వరలో బడ్జెట్ ఉంటుంది. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ ఈ సారి కేంద్రం ను, ముఖ్యంగా పీఎం నరేంద్రమోడీ ని, నిరుద్యోగం, అసమానతలు, అధికధరలు పైన, మణిపూర్ పైన, పేపర్ లీక్ పైన నిలదీసే అవకాశం ఉన్నది. ఇండియా కూటమి లోని ఉద్దండులు అంతా ఈ సారి కేంద్రం ను నిలదీసే పరిస్థితి ఉన్నది.

### మిత్రపక్షాల మద్దతుతోనే!

మిత్రపక్షాల మద్దతు తో మూడోసారి పీఎం అయిన మోడీ కి ఈసారి గత పది ఏండ్ల మాదిరి తానుషాహీగిరి కొనసాగించడం, ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం కష్టంగానే కనిపిస్తున్నది.అటు ఆర్‌ఎస్ఎస్, సంఘ్ పరివార్ తోను అంతర్గతంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాంటి వారితోనూ మోడీ సంబంధాలు అంత ఆరోగ్యకరంగా లేనట్లు కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో మూడోసారి మోడీ ప్రభుత్వం కొనసాగేనా? అనే టాక్ కూడ ఉన్నది. ఏపీ సీఎం చంద్రబాబు, అటు బీహార్ సీఎం నితీష్ కుమార్ ల చేతుల్లో మోడీ ఫ్యూచర్ అనే పరిస్థితి ఉన్నది. ఆ సీఎం ల డిమాండ్లు కూడ చాంతాడంత కనిపిస్తున్నాయి. మాయల ఫకిరు ప్రాణాలు చిలుకలో ఉన్నట్లు, ఇప్పుడు పీఎం మోడీ పదవి ఊపిరి చంద్రబాబు, నితీష్ చేతుల్లో ఉన్నది, అనక తప్పదు. వారిద్దరి మద్దతు ఉన్నన్ని రోజులు ప్రభుత్వం ఊపిరి ఉంటుంది, లేని నాడు కష్టమే!

## సాహితీ సారథి

### దాశరథి

అక్షర యోధుడు
అభినవ వ్యాసుడు
అజ్ఞాత పోరాట ధీరుడు
అభ్యుదయ కవి చరితుడు
తెలంగాణ గుండె చప్పుడు
దాశరధీ కృష్ణమాచార్యులు
నిజాం నిరంకుశ పాలనపై
ధిక్కార స్వరం ఎత్తినవాడు
వెట్టి చాకిరి విముక్తి కోసం
కలాన్ని ఎక్కుపెట్టినవాడు
దోపిడి పెత్తందారీ గుండెల్లో
కవన ఖడ్గం దించినవాడు
నియంతృత్వ పోకడలపై
అక్షర క్షిపణి పేల్చినవాడు
కుసాంప్రదాయ వ్యవస్తను
అగ్నిదారతో కడిగినవాడు
జనాలను జాగృత పరిచి
రణపథం పట్టించినవాడు
చిమ్మ చీకటి చేరసాలను
రణశాలగా మార్చినవాడు
కవి గురువు రేడియో వక్త
సినీమా గీత రచయితగా
జనమన్నన పొందినవాడు
తెలంగాణ భాగోగుల కోసం
జీవితం సర్వం సమర్పించి
చరిత్రలో నిలిచ్చినవాడు
నవయుగ కవి దాశరధీజికి
సాహితీ జనగణ వందనాలు
తెలంగాణ జాతి నీరాజనాలు



(మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా..)

కోడిగూటి తిరుపతి
9573929493

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం మనకేం చేస్తోంది

**కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు. కంట్రోల్ కమిషన్ చైర్మన్. తేదీ 16-07-2024 న బలవంత మరణానికి పాల్పడడం విచారకరం. బాధాకరం. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాం.ఆయన అకాల మరణం ఆయన కుటుంబానికీ, సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీకీ, పీడిత ప్రజానీకానికీ తీరని నష్టం.**



నేను, జయరాజు, ఆయన సతీమణి మంగ పిండిపోలు గ్రామంలో జరిగిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అంత్యక్రియలకు వెళ్ళాం. కామ్రేడ్ చంద్రశేఖర్ ,విమల తో మాకు విప్లవోద్యమంలో సన్నిహిత అనుబంధం ఉంది. ఆయనతో అనేక సంవత్సరాలుగా కలిసి పని చేసిన ఉద్యమ అనుబంధము ఉంది. ఆయన మరణం మమ్ములను ఎంతో వేదనకు గురి చేసింది. తిరిగి రాత్రి 9 గంటలకు హైదరాబాద్ చేరుకున్నాం.

ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. మనసంతా కకావికలమైంది. తీవ్ర ఆలోచనలో సున్నిత మనస్తత్వం కలిగిన జయరాజు కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి 19వ తారీకు హైదరాబాదు నిమ్స్ హాస్పటల్ లో జాయిన్ అయి ఉన్నాడు. అంతక్రియల సందర్భంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం పై నా దృష్టికి వచ్చిన కొన్ని విషయాల పైన నా అభిప్రాయాలు మీ ముందు ఉంచుతున్నాను.

విప్లవోద్యమం చీలికలకు గురై బలహీన పడుతున్నది. అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది. విప్లవకారుల కుటుంబాలు ఆర్థిక,రాజకీయ,సామాజిక సాంస్కృతిక సమస్యలకు, సామ్రాజ్యవాద విష సంస్కృతికి గురవుతున్నాయి. ఇవన్నీ సహజంగా విప్లవకారులు ఎదుర్కొనే సమస్యలు కదా! మరి ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలి. కామ్రేడ్ చంద్రశేఖర్ తీవ్ర నిర్బంధాలను, ఎన్కౌంటర్లను ఎదిరించిన దీశాలి. విప్లవ పార్టీ లోని ఆటుపోట్లను అధిగమించి ప్రజాపంథా పార్టీ కి ప్రాణవాయువు అయ్యాడు. ఎంతో చైతన్యవంతమైన వ్యక్తి ఆత్మహత్య చేసుకునే బలహీనతకు ఎందుకు గురయ్యాడు? ఆయన మరణం విప్లవ కమ్యూనిస్టు శ్రేణులు, అభిమానులలో అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది. 1968 లో సాయుధ పోరాట పంథాను నమ్మి విద్యార్థి దశలో కొందరు, ఉద్యోగాలను వదిలి ఇంకొందరు, భార్య పిల్లల్ని, తల్లి దండ్రులను వదిలి మరికొందరు అడవుల బాట పట్టారు.విప్లవానికి తమ ప్రాణాన్ని ప్రజల కోసం తృణప్రాయంగా అర్పించడానికి సిద్ధమై పనిచేశారు, పని చేస్తున్నారు.

1969 లో సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటుతో భారతదేశంలో వసంత మేఘ గర్జన చేశారు. విప్లవ పరిస్థితులు పుష్కలంగా ఉన్నాయనీ, త్వరలోనే విప్లవం విజయవంతమై ప్రజారాజ్యం ఏర్పడుతుందనీ వారు దృఢంగా నమ్మారు. శక్తికి మించిన ప్రాణ త్యాగాలు చేశారు, చేస్తున్నారు.

సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక మార్పులు జరుగుతున్నాయి. ఫలితంగా పార్టీలో, కుటుంబంలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. ప్రజల కోసం దేశం కోసం విప్లవం కోసం పని చేయాలనే పట్టుదల, త్యాగం, నిజాయితీ, క్రమశిక్షణ కొరబడుతున్నది. ఈ స్థానంలో స్వార్థం, అరాచకత్వం, బ్లాక్ మెయిలింగ్ పెరుగుతోంది. కొత్త తరం యువకులు పార్టీలోకి రావడం లేదు. పాత తరం వారు వయసు పైబడి అనారోగ్యం వల్ల పనిచేయలేకపోవడం జరుగుతున్నది. బయట పరిస్థితులకు తోడు పార్టీలో అంతర్గత సమస్యల కారణంగా కొందరు కామ్రేడ్స్ అనివార్యంగా పార్టీ నుండి బయటకు వస్తున్నారు. పార్టీలో ఉన్న ఇంకొందరు అసంతృప్తితో స్తబ్దతకు గురవుతున్నారు.

ఇలా బయటికి వచ్చిన లేక దూరంగా ఉన్న వారు ఎక్కడికి పోవాలి? ఏం చేయాలి? అనివార్యంగా కుటుంబం దగ్గరికి పోవాలి. అది తల్లిదండ్రులు, అన్నదమ్ములు, భార్య పిల్లలు ఎవరైనా కావచ్చు. అనేక సంవత్సరాల క్రితం వారిని వదిలేసి విప్లవంలోకి వచ్చినవారు, అజ్ఞాతంలోకి వెళ్ళినవారు తమ కుటుంబంతో అడ్జస్ట్ అవడం అంత సులభం కాదు. ఎందుకంటే కుటుంబంలోని వారు సమాజంలోని అన్ని రకాల అలవాట్లకు, ఆలోచనలకు గురై ఉంటారు. కష్టాలు, కన్నీళ్లు, అనుభవిస్తూంటారు. అలా ఉద్యమాల నుండి బయటకు వచ్చిన వారికి ఆస్తి, అంతస్తులు ఉండవు. ఉద్యోగాలు దొరకవు. చేయడానికి పని ఉండదు. కుటుంబాన్ని మోయలేక , నొప్పులు రోగాలతో ఆర్థిక ఇబ్బందులతో , సమాజంలోని సకల చెడులతో సహవాసం చేస్తూ ఉంటారు.

అటు ఉద్యమ పరిస్థితి, ఇటు కుటుంబ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఎవరినీ ఏమనలేని నిస్సహాయ స్థితి. కుటుంబాన్ని ఎప్పుడో వదిలేసిన వారు తమ భార్య పిల్లల అలవాట్లు , ఆలోచనలు , ఆచరణలు తమకు నచ్చకపోయినా అనగలిగే నైతిక అర్హత వారికి లేదు. ఈ పరిస్థితుల్లో వయసు, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి వల్ల కొందరు ఎంతటి దీరులైనా అగమ్య గోచరం లోకి నెట్టబడి అవాంఛనీయ చర్యలకు పాల్పడతారు. విరోచిత తమ జీవితానికి మచ్చ తెచ్చుకుంటారు. మరికొందరు ఏదో చిన్న పెద్ద పని చేస్తూ బ్రతుకుతున్న స్థితి మనం చూస్తున్నాం. ఇంకొందరు పార్టీలో ఉన్నప్పుడు ఎంతో ధీరులుగా వీరులుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నప్పటికీ బయటికి వచ్చిన తర్వాత వీధి కుక్కలైన గుండాలు పోలీస్ అండదండలతో ఆ వీరులు హత్య చేయబడడం కూడా మనం చూశాం.

### ఈ స్థితిలో మరేం చేయాలి ?

ఇప్పటికైనా సాయుధ పోరాటాన్ని నమ్మే విప్లవ కమ్యూనిస్టు(ఎంఎల్) పార్టీలు ఐక్యం కావాలి. పార్లమెంటరీ ఎన్నికల విధానం నమ్మే కమ్యూనిస్టు పార్టీలు ఒకటిగా కావాలి. ప్రపంచంలో ఎక్కడా లేని కులం మనదేశంలో ఉంది. అది సమాజ పునాదిలో ఉంది. కుల మత వివక్షతలకు వ్యతిరేకంగా వేల సంవత్సరాలుగా తమదైన పద్ధతులలో పోరాడిన బుద్ధుడు మరియు ఆధునిక కాలంలో పూలే , అంబేద్కర్ వారసులు విప్లవ పునాది శక్తులు అనే విషయాన్ని గుర్తించి వారితో మమేకమై పని చేయాలి. ఆ విధంగా పనిచేయడం ద్వారా మన కామ్రేడ్స్ ను, కుటుంబాలను కాపాడుకుంటాం. ఉద్యమంలోకి కొత్త యువ యువతరం వస్తుంది. రాజ్యాధికారాన్ని సాధించుకోగలుగుతాం.

- బొజ్జ బిక్షమయ్య

# మధ్యవర్తిత్వ చట్టం వివాదాల పరిష్కారంలో శక్తివంతమైన ఆయుధం

**మధ్యవర్తిత్వం అనగా నిష్పాక్షికత తటస్థ మధ్యవర్తి ద్వారా తగాదా పడే వ్యక్తులు ఇచ్చికంగా సహకరించుకొని వివాదాలను పరిష్కరించుకొనే ఒక ప్రక్రియ. ఈ ప్రక్రియలో మధ్యవర్తి తన నిర్ణయం కచ్చితంగా కక్షిదారులపై రుద్దకుండా తగాదాపడే వ్యక్తులు తమ తగవులను పరిష్కరించుకోవడానికి అనుకూల వాతావరణం కల్పిస్తాడు. మధ్యవర్తిత్వ ప్రక్రియ ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతిగా విజయం సాధించింది .బెంగళూరు' చెన్నయ్ లాంటి నగరాల్లో ఈ ప్రక్రియ గొప్ప విజయం సాధించింది. మధ్యవర్తిత్వంలో పాల్గొన్న కక్షిదారులు ఈ విధానాన్ని స్వాగతించారు. అందరూ ఆమోదించారు. అంగీకరించారు. ఈ విధానంలో కక్షిదారులు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశం వుంటుంది.**



మధ్యవర్తిత్వం చరిత్ర ఐరపా ఖండం మధ్యధరా మరియు బ్లాస్టిక్ సముద్ర వాణిజ్యం లో ఫేయిర్లు మార్కెట్ స్థలాలో మధ్య యుగ వ్యాపారులు తమ వివాదాలను పరిష్కరించకోవడానికి వాణిజ్య మధ్యవర్తిత్వం పద్ధతిని ఉపయోగించినట్లు చారిత్రిక ఆధారాలు వున్నాయి. భారతీయ సాంప్రదాయంలో మీడియేసన్ ఒక భాగమని "చౌలుల" కాలంలోనే వర్తకుల మధ్య వివాదాల పరిష్కారానికి దీన్ని ఉపయోగించిన చారిత్రిక ఆధారాలు ఉన్నాయి. బ్రిటిష్ వారు రూపొందించిన చట్టం మధ్యవర్తిత్వ చట్టానికి పునాది వేసింది. 1985 నుండి అంతర్జాతీయ వాణిజ్య ఆర్బిట్రెషన్ అన్‌సిట్రల్ మోడల్, 1976 నుండి యునిసిట్రల్ మధ్యవర్తిత్వ నియమాలు భారత దేశం లో మధ్యవర్తిత్వ చట్టానికి ఉపయోగపడుతున్నాయి.

### మధ్యవర్తిత్వం బిల్లు రాజ్యసభ ఆమోదం హర్షణీయం

మధ్యవర్తిత్వానికి చట్ట రూపం ఇస్తూ 2021 లో మధ్యవర్తిత్వం బిల్లు రాజ్యసభ ఆమోదం పొందడం పట్ల న్యాయ నిపుణులు సామాజిక వేత్తలు హర్షం వ్యక్తం చేశారు. మధ్యవర్తిత్వం బిల్లు రాజ్యసభ ఆమోదం పొందడం వల్ల దీర్ఘకాలం కోర్టుల్లో కేసులు పేరుకపోకుండ సత్వర పరిష్కారం లభిస్తుంది. వ్యాపార 'వ్యాపార' కుటుంబ ఆస్తి తగాదాల పరిష్కారం కోసం కోర్టుల చుట్టు తిరగకుండ మధ్యవర్తిత్వం తో కేసులను సత్వరమే పరిష్కరించుకునే అవకాశం లభిస్తుంది. మధ్యవర్తిత్వంలో ప్రపంచానికి కేంద్రంగా భారత్ మధ్యవర్తిత్వం నిర్వహించడంలో ప్రపంచానికి భారతదేశం కేంద్ర బిందువుగా మారనుందని ఇందులో దేశంలో నాయకత్వం వహించే రోజులు ముందున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ 'హిమా కోహ్లీ పేర్కొనడం గమనార్హం.

హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మెడియేషన్ కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐసిసిలో జూలై20 నాడు నిర్వహించిన ఇండియా మీడియేషన్ వీకెండ్ 2024 కార్యక్రమంలో జస్టిస్ హిమా కోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. సింగపూర్ ఐఎంసి సంస్థలతో కలిపి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మధ్యవర్తిత్వ నిర్వహణకు 2023లో చట్టం రావడం ఓ సానుకూల పరిణామని దీని కోసం మన సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సవరణలు చేస్తూ ఉండాలని సూచించారు.

### మధ్యవర్తిత్వం ప్రయోజనాలు

న్యాయ వ్యవస్థ మీద ఒత్తిడి తగ్గుతుంది న్యాయ స్థానాలలో కేసుల సంఖ్య ఎక్కువగా వుంది పరిష్కరించే న్యాయ మూర్తుల సంఖ్య తక్కువగా వుంది .కేసుల సత్వర పరిష్కారం న్యాయ వ్యవస్థలో ఉన్న ఒత్తిడి తగ్గించడానికి ఈ వ్యవస్థ ప్రభావ వంతంగా పని చేస్తుంది.

### కేసుల సత్వర పరిష్కారం

కేసులు సత్వరం పరిష్కరించ బడుతాయి. ఆన్ లైన్ మధ్యవర్తిత్వానికి చట్టం గుర్తింపునివ్వడం వల్ల పార్టీల మధ్య భౌతిక దూరం చెరిగిపోతుంది కేసులు సత్వర పరిష్కారమౌతాయి.విచారణ కొరకు దీర్ఘ కాలం వెయిట్ చేయవలసిన అవసరం వసరం ఉండదు. కాలం అధా అవుతుంది ఖర్చులు ఉండవు కాలం పొదుపు అవుతుంది .ఖర్చులు లేకుండా పరిష్కారం లభిస్తుంది. కక్షిదారులే నియంత్రణ కర్థలుగా వ్యవహరిస్తారు. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కార మైన కేసులకు చెల్లించిన ఫీజు తిరిగి చెల్లించబడును మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన కేసుల్లోన్యాయ స్థానానికి చెల్లించిన రుసుము సెక్షన్66 ఎ కింద చట్టం కింద తిరిగి చెల్లిస్తారు. సమయం వృధా కాదు ఎలాంటి డబ్బు పెట్టుబడి ఖర్చు పెట్టనవసరం లేదు.

### సంబంధాలు చెడిపోవు

వ్యక్తి గత సంబంధాలు వాణిజ్య వ్యాపార సంబంధాలు చెడిపోవు. కక్షి దారులకు సమస్య పరిష్కార ప్రక్రియలో సరళత భాగస్వామ్యం నియంత్రణ అవకాశం కలిగి ఉంటారు. కేసుల పరిష్కారం లో మధ్యవర్తిత్వం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుంది. ఆప్పీలుకు సమీక్షకు అవకాశం వుండదు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కార మైన కేసులు పున సమీక్షకు అప్పిలుకు ఆస్కారం ఉండదు. మధ్యవర్తిత్వం చట్టం లక్ష్యాలు ఆశించిన ఫలితాలు సాధించాలంటే న్యాయ వ్యవస్థ అధికారులు న్యాయ వాదులు న్యాయ కళాశాలలు న్యాయ విద్యార్థులు ఉచిత న్యాయ సహాయ పథకాల పట్ల సివిల్ చట్టాల పట్ల రాజ్యాంగ అంశాల మీద ప్రజలకు అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.మ్యూట్ కోర్టులు మానవ హక్కులపై న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించాలి. సమాజంలో చట్టాల పట్ల అవగాహన గౌరవం కలిగించాలి. మధ్యవర్తిత్వాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి. మధ్యవర్తిత్వాన్ని పాఠశాల కళాశాల 'యూనివర్సిటీలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలను కల్పించాలి. శిక్షణ ఇవ్వడం 'సర్టిఫికెట్లు జారీ చేయడం' మీడియేషన్ వ్యవస్థ బలోపేతానికి అనువైన వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలి. పటిష్ఠమైన న్యాయ పాలన వ్యవస్థ రూపుదిద్దుకున్నపుడు మాత్రమే చట్టాలు సమాజ ప్రగతికి పురోగతికి సాధనాలుగా నిలుస్తాయి. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక 'ఆర్థిక 'పంపిణీ న్యాయం నెరవేరి మెరుగైన సామాజిక న్యాయ వ్యవస్థ బలోపేతమై న్యాయ వ్యవస్థ మీధ విశ్వసనీయత వర్ధిల్లుతుందని ఆశిద్దాం.



నేదునూరి కనకయ్య
మాజీ కరస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య
న్యాయ కళాశాల, కరీంనగర్,
తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు
9440245771

# సార్వత్రిక ఎన్నికల్లో బలహీనపడిన బిజెపి

- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్
- స్వల్పంగా పెరిగిన వామపక్షాల బలం
- సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21 (జనంసాక్షి) :** 2024సార్వత్రిక ఎన్నికల్లో పూర్తి మెజార్టీ సాధించడంలో భారతీయ జనతా పార్టీ పూర్తిగా విఫలమైందని, దీనికి మోదీ ప్రభుత్వం అవలంబించిన ఫాసిస్ట్ పద్ధతులే కారణమని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ ఆరోపించారు. సిపిఐ(ఎం)పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం కమలానగర్ లోని జిల్లా కార్యాలయంలో ఆదివారం వినోద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ అని, సార్వత్రిక ఎన్నికల్లో పూర్తి మెజార్టీ సాధించడంలో కమలం పార్టీ పూర్తిగా విఫలమైందని, దీనికి మోదీ ప్రభుత్వం అవలంబించిన ఫాసిస్ట్ పద్ధతులే కారణమన్నారు. బిజెపి బలహీన పడిందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి అవసరమైన సీట్లు, ఈసారి రాలేదన్నారు. అదేవిధంగా ఇండియా కూటమి బలపడి, పార్లమెంట్ లో ఎన్డీఏ కూటమిని, ధీటుగా ఎదుర్కొనే ప్రతిపక్ష హోదా పొందిందని అన్నారు. సీట్లు తగ్గడానికి కారణం దళితులలో, ఎస్టీలలో, జనరల్ స్థానాలలో 63 సీట్లు ఓడిపోయింది అన్నారు. రైతాంగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ ఓటమిపాలైందన్నారు. గతంతో పోలిస్తే బిజెపి నార్త్ లో కొంచెం బలహీనపడి, సౌత్ లో బలం పెంచుకుందని అన్నారు. మన పార్టీ ఎన్నికల కర్తవ్యం గా బీజేపీని బలహీనపచ్చటం, ఓడించడం ఇది జరగాలంటే, ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మూడోసారి అధికారంలోకి రావటానికి కారణం ముఖ్యంగా రాజ్యాంగ సంస్థలని, ప్రభుత్వ సంస్థలు గా మార్చుకొని, బిజెపికి ఆయుధాలుగా వాడుకుంటున్నారు ఈడి, సిబిఐ వీళ్ళని ఉపయోగించి జైల్లో పెడుతున్నారు. ఎలక్షన్ కమిషన్ కూడా బిజెపి ఎలా చెబితే అలా ఆడుతున్న పరిస్థితి, అదేవిధంగా మీడియా మొత్తంగా బిజెపి అనుకూలంగా, ప్రతిపక్షాల కు వ్యతిరేకంగా లేని వార్తలు సృష్టించి, ప్రజలు నమ్మే విధంగా ఒకటికి పదిసార్లు ప్రచారం చేస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ కూడా బిజెపికి 400 పైన సీట్లు వస్తాయని, అన్ని జాతీయ మీడియాలో ప్రచారాలు నిర్వహించగా, స్టాక్ మార్కెట్ కోట్ల మేరకు షేర్లు పెరిగిన పరిస్థితి, దీనివల్ల మోడీ అనుంగుల ఆస్తులు విపరీతంగా పెరిగినావి అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ఓటర్లకు డబ్బులు విచ్చలవిడిగా పంచిపెట్టినది ఇండియా బ్లాక్ పర్ఫార్మెన్స్ ఎన్నికలలో బాగా పెరిగింది. యూపీ, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్ లో బాగా పెరిగి, ఢిల్లీలో కేజ్రీవాల్ జైల్లో కాకుండా బయట ఉన్నట్లయితే తీర్పు మరోలా ఉండేది అన్నారు. వామపక్షాలు స్వల్పంగా బలపడ్డాయి. సీట్ల సంఖ్య కూడా పెంచుకున్నాయి అని అన్నారు. జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ..

సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ కు 3సీట్లు నుంచి ఎనిమిదికి పెరిగిందని, అన్నారు. మతోన్మాద బిజెపి నాలుగు సీట్లు నుంచి 8 సీట్లకు పెరిగిందన్నారు. బిజెపికి 35 శాతానికి పెరగడం ఆందోళనకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పాలించిన బిఆర్ఎస్ పార్టీ సున్నాకి పరిమితమైందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బిజెపి అనే స్థాయికి ఎదిగింది, బిఆర్ఎస్ ఓటింగ్ మొత్తం బిజెపికి షిఫ్ట్ అవ్వటం, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయని పరిస్థితి, ఒక్కటి మాత్రమే మహిళలకు సంపూర్ణంగా అమల్లోకి వచ్చింది, విద్యుత్, గ్యాస్ అందరికీ అమలు కావట్లేదు. రుణమాఫీ కూడా అర్హులందరికీ వర్తింప చేయట్లేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో సిపిఎం పార్టీగా ప్రతిపక్ష పాత్ర పోషించాలని, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటి రవి, ఎర్ర ఏఅశోక్, సిహెచ్ కృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, మండల కమిటీ సభ్యులు, ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీవిత సార్థకతకు ప్రతి జన్మదినం ఓ సోపానం కావాలి

### మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, జూలై 21 (జనంసాక్షి) :** ప్రతి వ్యక్తి జీవితంలో పుట్టినరోజు ఒక ప్రత్యేక సందర్భమని, ప్రతి పుట్టినరోజు ఆ వ్యక్తి జీవిత సార్థకతకు మార్గదర్శకంచేస్తూ ఓ సోపానంగా మారాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. ఈ మేరకు గురుపౌర్ణమి మహాపర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లాపూర్ లోని ప్రముఖ సాయి బాబా మందిరాన్ని ఆయన సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు వాలా హరీష్ రావు కొమిరిశెట్టి సాయిబాబాకు ప్రత్యేక స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం వాళ్ల హరీష్ రావు జన్మదిన విషయాన్ని తెలుసుకున్న సాయిబాబా ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు అంతే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మనిషి జన్మించిన తర్వాత అశాశ్వతమైన వ్యామోహాలపై మోజును పెంచుకొని చివరకు తన అస్తిత్వాన్ని కోల్పోయే దుస్థితికి చేరుకోవడం ఈ మధ్యకాలంలో రివాజుగా మారిందన్నారు. భగవంతుడి కరుణ కటాక్షములు ఎంతో ఉంటే తప్ప మానవ జన్మ ప్రాప్తించదని, అంత గొప్ప ఆశీర్వాదంతో మనిషిగా జన్మనందుకున్న అనంతరం జన్మకు గల పరమార్థాన్ని విస్మరించి ఏవేవో అశాశ్వతమైన ఆనందాలకోసం, ఆస్తులకోసం పరితపిస్తూ అటు భగవంతుడిని, ఇటు కన్న వారిని ఆవేదనకు గురి చేస్తూ అస్తిత్వాన్ని కోల్పోవడం సర్వసాధారణంగా మారిందన్నారు. మనిషికి భగవంతుడికి మధ్య వారదుడిగా మారిన గురువును, గురు తత్వాన్ని తెలుసుకున్న ప్రతి వ్యక్తి ఇహపర సుఖములను విస్మరించి భగవంతుని ధ్యానించడం ద్వారా మోక్ష ప్రాప్తిని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేయడం, అందులోనే జీవిత సార్థకతనుగూర్చి అన్వేషించడం నిజమైన జీవిత సాఫల్య సాధికారత మార్గమని కొమిరిశెట్టి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు బాబు మోహన్ మల్లేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయినా అస్తవ్యస్తంగా రహదారి

### బురద సమస్య పరిష్కరించాలి : కొండా జంగారెడ్డి



**కీసర, జూలై 21 (జనంసాక్షి) :** బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తయిన రహదారి ఇరుపక్కల మట్టి లేవల్ చేయకపోవడంతో వర్షం పడడంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాగారం టిడిపి పట్టణ అధ్యక్షుడు కొండ జంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో 6,5 వార్డు పరిధిలోని లోటస్ కాలనీ నుండి శిల్పనగర్ వెళ్లేదారిలో గత కొన్ని రోజులుగా బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తయినా, బాక్స్ డ్రైనేజీ ఇరుపక్కల ఒక్క వాహనం పోతే, మరొక్క వాహనం వెళ్లడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే రెండు పాఠశాలలో కూడా ఉండడంతో విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల దృష్ట్యా నాగారం మున్సిపాలిటీ కమిషనర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి, వాహనదారులను, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నాగారం మున్సిపల్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండా జంగారెడ్డి కోరారు.



## బెదిరింపులకు భయపడకండి అండగా నేనున్నా

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 21(జనం సాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులను వేధింపులకు గురి చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హెచ్చరించారు. డబ్బు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై వెంటనే పోలీసులకు ఫిర్యాదు. చేసి, వారిని పట్టించాలని ఆయన కరస్పాండెండ్లకు సూచించారు. కొన్ని రోజులుగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆదిత్య టాలెంట్ స్కూల్, సెంట్ ఆంథోనిస్ స్కూల్, గీతాంజలి జూనియర్ కాలేజీ, వైష్ణవి జూనియర్ కాలేజీలతో పాటు మరికొన్ని పాఠశాలలకు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులమంటూ గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చందాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారని, పుస్తకాలు అమ్ముతున్నారని నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు తట్టుకోలేక రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి తమ గోడు చెప్పుకున్నారు. దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ డిసిపికి ఫోన్ చేసి పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, పోలీస్ సహకారం అందించాలని సూచించారు. ఈ ఎమ్మెల్యేను కలసిన వారిలో రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకరాచారి, ఆనంద్, శ్రావణ్ కుమార్, నర్సింహారెడ్డి, ప్రతినిధులు ఎస్. జయప్రకాష్, ఎస్ఆర్.రజినీకాంత్, డా సంజీవ, కరుణాకర్, బోయ లక్ష్మణ్, మనోహర్, కిరణ్, శ్రీనివాస్ రావు, రాజేందర్, సందీప్, మధుసూదన్, భీమయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పింక్ సర్కిల్ ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి, జూలై 21(జనంసాక్షి) :** సైనిక్ పురి లోని ఏంకే రావు మెమోరియల్ హాల్ లో ఆదివారం పింక్ సర్కిల్ ఫౌండేషన్ వారు మహిళా మేలా నిర్వహించారు. యాభై మంది మహిళా వ్యాపార వేత్తలు తమ ఉత్పత్తులను స్టాల్ల ద్వారా ప్రదర్శించారు. షుమారు 400 మంది సందర్శకులు చీరలు, నగలు, తిను బండారాలను కొనుగోలు చేసారు. పింక్ సర్కిల్ ఫౌండేషన్ వారు తమ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా 40 మందీ పేద విద్యార్థినులకు ఆర్థిక సహాయం కూడా అందించారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేద విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందజేస్తామని, దాతలు సహాయం వారికి ఎప్పుడూ ఉండాలని సంస్థ అధ్యక్షులు సుధ దబ్రాల్, సుమ, రజినీ, వీణ, ప్రసూన, వీణ, వాణి పేర్కొన్నారు.

## రూ.50 లక్షలు నగదు అపహరణ



**రాజేంద్రనగర్, జూలై 21 (జనంసాక్షి) :** మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో ని బ్యాటరీ షాప్ లో రూ.50 లక్షల దాడి దోపిడి సంఘటన చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ పి. నరేందర్ వివరాల ప్రకారం రాజేంద్రనగర్ లోని కాటేదాన్ లో బ్యాటరీ దుకాణంలో మధ్యాహ్నం గం2.45 లకు నరేష్ కుమార్, కృష్ణ అనే అతని ఇద్దరు కార్మికులు షెడ్ లోపల నిద్రిస్తుండగా, గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు షాపు షెడ్‌లోకి చొరబడి ఐరాన్ రాడ్‌లు చూపించి బెదిరించి,అల్మారా స్టీల్‌ను పగలగొట్టి నికర నగదు రూ.50 లక్షలు అపహరించారు. ఫిర్యాదుదారుడు మహేంద్ర కుమార్(50) రాజేంద్రనగర్ చిన్న స్క్రాఫ్ కలిగిన భారతి ట్రేడర్స్ పాత బ్యాటరీలను కటెదాన్ లో కొనుగోలు చేసేవారు. అతని ఫిర్యాదుపై దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న డీసీపీ రాజేంద్రనగర్, ఏసీపీ రాజేంద్రనగర్, ఎస్‌హెచ్‌వో మైలార్‌దేవ్‌పల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మైలార్‌దేవ్‌పల్లి ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపడుతున్నారు.

## ముస్లిం వెల్ఫేర్ సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్



**తాండూరు జూలై 21(జనంసాక్షి) :** ముస్లిం వెల్ఫేర్ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ పేర్కొన్నారు. పట్టణంలో ని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా మహిళలకు టైలరింగ్, మెహెందీ డిజైన్ తదితర వృత్తి నైపుణ్య రంగాలలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ఆదివారం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు, మెమెంటోల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ హాజరై శిక్షణ పొందిన మహిళలకు వాటిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ వృత్తి నైపుణ్యంతో మహిళలు, యువతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముస్లిం వెల్ఫేర్ సేవలను కొనియాడారు. అదేవిధంగా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అతహర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు, మహిళలు, యువత కోసం కుల మతాలకు అతీతంగా సేవలు అందించడమే లక్ష్యమ న్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఖలీలుల్లా షరీఫ్, ఖయ్యూం పాష ఖురేషీ, ముక్రముద్దీన్, ప్రధాన కార్యదర్శి ఖాలేద్ సైపుల్లా, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ సలీం, మహమ్మద్ సాజిద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ యూనుస్, కోశాధికారి యూనుస్, ఇమ్రాన్ ఖాన్, మోసిన్ ఖాన్, ఉపాధ్యాయులు అస్రా భేగం, మదియా భేగం, కౌన్సిలర్ సల్మా సుల్తానా, ఆఫ్రీన్ జువేరియా, అన్వర్ ఖాన్, తెలంగాణ రెసిడెన్షియల్', స్కూల్ ప్రిన్సిపల్ ఫాతిమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి, జూలై 21 (జనం సాక్షి)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీ పరిధి శ్రీ సాయి బాబాను ఆదివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క దర్శించుకున్నారు. చేతి లింగం పల్లిలోని హైదరనగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీ లోని శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయం స్థానికంగా ఎంతో ప్రాశస్థ్యమైందని, ఇందులో భాగంగానే గురు పౌర్ణమి మహా పర్వదినాన్ని పురస్కరించు కొని ఆలయానికి చేరుకున్న మంత్రి శేరిలింగం పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి వాళిదాసు జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి పూజాధికార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఏర్పాటుకు నాడు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ శ్రీకారం చుట్టగా... నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అద్భుతంగా అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని, రాష్ట్రానికి స్వర్ణ యుగం ఆసన్నమైనట్టేనని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, సాయి బాబా, హరిప్రసాద్, రామాంజనేయ రెడ్డి, నందమూరి ప్రసాద్, రాజేష్,జీవి రెడ్డి, కృష్ణ వేణి, శ్రీదేవి, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు తరలిన విశ్వకర్మలు

### తమ డిమాండ్ల సాధనకై తరలొచ్చిన కులవృత్తుల కుటుంబాలు



**ఎల్బీనగర్, జూలై21 (జనంసాక్షి) :** హైదారాబాద్ ధర్నా చౌక్ వద్ద విశ్వకర్మలు నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు కులవృత్తుల కుటుంబాలు కదిలి వెళ్ళడంతో మహాధర్నా విజయవంతం అయిందని విశ్వకర్మ అనుబంధ సంఘాల ప్రతినిధులు లేట్కజేసారు. ఈ సందర్భంగా మనుమయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యములో ఇందిరా పార్కు దగ్గర కమ్మర వడ్రంగి సోదరుల సమస్యలు డిమాండ్ల సాధన కొరకై జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో అఖిల బారత విశ్వకర్మ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, కార్య దర్శి లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళి, అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, బొడ్డుపల్లి మాధవాచారి, మహిళా ఉపాధ్యక్షులు గంగాభవాని పాల్గొని మద్దతు తెలుపడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్రంగి కమ్మరి వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించాలన్నారు గుజరాతీలు కర్రకోత మిషన్లతో చేపడుతున్న కమర్షియల్ వ్యాపారాన్ని నియంత్రించాలన్నారు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా బీమా సౌకర్యాన్ని అందించాలన్నారు కమ్మరి వడ్రంగి పనిలో ప్రమాదం సంబంధించి అంగవైకల్యం ఏర్పడితే ఐదు లక్షల వరకు పరిహారం ఇవ్వాలన్నారు కమ్మరి వడ్రంగి వృత్తిదారుల దుకాణాలకు ప్రస్తుతం 50% విద్యుత్తు రాయితీ ఇస్తున్నారు దానిని 100 శాతానికి పెంచాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన కమ్మరి వడ్రంగి వృత్తిదారులకు పెన్షన్ అందజేయాలన్నారు గ్రామ పంచాయతీ పర్మిషన్ ఉన్న అన్ని కట్టెనిమిల్లులకు అనుమతులు ఇవ్వాలి కర్ర కోత మిషన్ వద్ద అనుకోని ప్రమాదాలు సంభవిస్తే కార్పొరేట్ వైద్యం అందజేయాలన్నారు. ఆ సమయంలో కుటుంబ పోషణ కోసం ప్రతి నెల 50000 కుటుంబ పోషణ కోసం అందించాలన్నారు తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని మహా ధర్నా పూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

### నవీన ఆదర్శ ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజు ఘనత



**కొడంగల్, జూలై21 (జనంసాక్షి) :** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో కొడంగల్ నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజు చోటు సంపాదించారు. ఈ సందర్భంగా గురుపూజో త్సవంలో భాగంగా ఘనంగా వ్యాస్య మహర్షి జయంతి నిర్వహించారు. ఆన్‌లైన్‌లో ఈరోజు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. అలాగే వర్తి వెల్నెస్ ఫౌండేషన్ వారిచే విశ్వ రత్న అవార్డు అందుకున్నారు. నవీన్ ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాల అని ఈ అవార్డులు అందజేశారని డివి నరేష్ రాజ్ తెలిపారు. ఈ అవార్డులు సర్టిఫికెట్లు మొమెంటోలు తల్లిదండ్రులే మొదటి గురువులు అని, వారిచేత అవార్డులు అందుకొని వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, మిత్రులు ,శ్రేయోభిలాషులు, అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీగా గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 21(జనం సాక్షి) :** చేవెళ్ల సెగ్మెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి కి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం భాజపా అసెంబ్లీ సమావేశం రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఆరాంఘర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పని చేసి నన్ను పార్లమెంట్ సభ్యునిగా గెలిపించిన కార్యకర్తలకు నాయకులకు ముఖ్యంగా ఓటరు మహాశయులకు జన్మంత రుణపడి ఉంటానని వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను ఎలక్షన్ ముందు ఆశీర్వాద యాత్ర పేరిట ప్రజల ఆశీర్వాదం కోసం ప్రజల ముందుకు వెళ్లడం జరిగినదని, నన్ను గెలిపించిన ప్రజల దగ్గరికి వెళ్లి ధన్యవాదాలు తెలియజేస్తానని అన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి మాట్లాడుతూ చూస్తున్నారని రాబోయే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అలాగే కష్టపడిన ప్రతి కార్యకర్త నాయకులను గుర్తించి పార్టీ తగిన న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ మహాలింగం గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజు, అంజన్ కుమార్ గౌడ్, కాంటెస్ట్ ఎమ్మెల్యే కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎన్. మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.బీమా అర్జున్ రెడ్డి, కాడెం సుధాకర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## యాంటెన్నాస్ రీసెర్చ్‌లో 1వ స్థానంలో కెఎల్ డీమ్డ్ టుబి వర్సిటీ ఫ్యాకల్టీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** శాస్త్రీయ పరిశోధన కోసం ప్రముఖ డేటాబేస్ అయిన స్కోపస్ తాజా ర్యాంకింగ్‌ల ప్రకారం, యాంటెన్నాల రంగంలో డాక్టర్ బిటిపి మాధవ్, ప్రొఫెసర్ మరియు అడిషనల్ డీన్ (ఆర్అండ్‌డి) అంతర్జాతీయ, జాతీయ గుర్తింపును సాధించారని కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వెల్లడించింది. డాక్టర్ మాధవ్ ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానాన్ని పొందటంతో పాటుగా యాంటెన్నాస్‌లో ప్రత్యేకత కలిగిన భారతీయ పరిశోధకులలో మొదటి స్థానాన్ని పొందారు, అధిక-నాణ్యత ప్రచురణలు మరియు గణనీయమైన అనులేఖనాల ద్వారా ఈ రంగానికి ఆయన చేసిన విశేష కృషిని హైలైట్ చేశారు. యాంటెన్నాలు మరియు మైక్రోవేవ్‌లలో అతని మార్గదర్శక కృషి అతనికి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందించటం తో పాటుగా , విద్యా రంగంలో ప్రముఖ వ్యక్తిగా అతని ఖ్యాతిని పెంచింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ మాట్లాడుతూ, "తరచుగా దేశానికి పురస్కారాలు, ప్రపంచ స్థాయిలో ప్రశంసలు మరియు విద్యా పరిశోధనలో అగ్రగామిగా మా స్థాయిని పునరుద్ఘాటించే మా అధ్యాపకులను చూసి మేము ఎంతో గర్విస్తున్నామన్నారు. నాణ్యమైన పరిశోధనను సులభతరం చేయాలనే మా నిబద్ధత పట్ల మేము స్థిరంగా ఉంటామని అన్నారు.

# కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని 11వ వార్డు బాలాజీ నగర్ లోని మెయిన్ రోడ్డు ను మరియు కాలనీలోని డ్రైనేజీ లను మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. కాలనీ వాసులతో మమేకమై వారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , పాత ఇళ్లలో నివాసం ఉంటున్న వారు కురుస్తున్న వర్షాల కారణంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన సూచించారు . వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురైతే స్థానిక కౌన్సిలర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను కాపాడుకునేందుకు పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు అలర్ట్‌గా ఉండాలని ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని ఎమ్మెల్యే సూచించారు.

మహబూబ్ నగర్ పట్టణంలోని కురిహిణిశెట్టి కాలనీలో కొలువైన శ్రీ తోట మైసమ్మ దేవి అమ్మవారికి ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు దేవస్థానం ఆలయ ముఖ ద్వారాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తోట మైసమ్మ తల్లి దీవెనలు అందరిపైనా ఉండాలని అలాగే మైసమ్మ తల్లి దీవెనలతో ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిసి రైతులకు అధిక పంట దిగుబడి వచ్చి ఆర్థికంగా ఎదగాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ పద్మ శాంతన్న యాదవ్, బుట్ట రామస్వామి, కినిగె శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, మధురానగర్ లో పీఎం వాణి యోజన వై ఫై సెంటర్ ను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వయంకృషితో పైకి రావాలని, ప్రభుత్వ ఉద్యోగాలే అని కాకుండా ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సాయి బాబా సంపూర్ణ ఆశీస్సులు మనందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి మాత మరియు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ షిరిడి సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. పూజల అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి, భూషణ్ పాండే, గన్నోజు చంద్రశేఖర్, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### విలువలతో కూడిన విద్యను అందించండి



విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ విద్యా నగర్ కాలనీ, పోచమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన మై చోట స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని , విద్యను వ్యాపారంగా కాకుండా సేవాభావంతో విద్యార్థులకు విద్యాబోధన అందించాలని, ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ వనజ వెంకటయ్య, ఇమ్మడి పురుషోత్తం, మై చోట స్కూల్ నిర్వాహకులు రాకేష్, రామస్వామి, కిరణ్, కాలనీ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి, శ్రీధర్ శ్రీమఖ్ నాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రియల్ ఎస్టేట్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారి సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ హెల్పర్ సోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది రియల్ ఎస్టేట్ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారని, మీకు న్యాయం చేసే విధంగా అసెంబ్లీ లో ప్రస్తావించి మీకు అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్సర్ హుసేన్, జిల్లా అధ్యక్షుడు బాబు నాయక్, చందు యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రై సైకిల్‌ను అందచేసిన ఎమ్మెల్యే

**పెబ్బేరు జూలై 21 (జనం సాక్షి)**

పెబ్బేరు పుర పరిధిలో ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి 8వ వార్డ్‌కు చెందిన వికలాంగుడు బాలయ్య కు డిఆర్డిఏ సంస్థ ద్వారా ట్రై సైకిల్ అందజేశారు. పెబ్బేరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు జాంగిర్ బాలుని ప్రత్యకంగా ఎమ్మెల్యే ను అభినందించారు, ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మైనార్టీ నాయకులు షకీల్, జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ, మండల నాయకులు యుగేందర్ రెడ్డి, సునీల్ కుమార్, వినయ్,మాజీ డైరెక్టర్ రాములు, వీరాస్వామి నాయుడు, యూత్ నాయకులు శివ, మండల సెల్ నాయకులు ద్యారాపోగు వెంకటేష్, మాలపల్లి రామన్ గౌడ్, చంద్రయ్య, మోతె రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జెఈఈలో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

**సంగారెడ్డి జులై 21(జనం సాక్షి)**

జెఈఈ అడ్వాన్సుడ్‌లో 63వ ర్యాంక్ సాధించిన విద్యార్థికి వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు సన్మానించారు. జహీరాబాద్ మండలంలోని మల్ చల్మా గ్రామానికి చెందిన హుండేకర్ విధిత్ జె ఈ ఈ లో ర్యాంకు సాధించడం సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు విద్యార్థినిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ముద్దుబిడ్డ జె ఈ ఈ అడ్వాన్స్ డ్ లో మంచి ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. ఇంకా చాలామంది వీరశైవ లింగాయత్ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్, గంధిగా రాజు, తోట చంద్రశేఖర్, చీల మల్లన్న, శ్రీశైలం, రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జూలై 21 (జనంసాక్షి)**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పాముకాటుకు గురై వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్న ఖిల్లా గణపురం మండలం సోలిపురం గ్రామానికి చెందిన జగత్ రెడ్డిని వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పరామర్శించి పాముకాటుకు గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. అనంతరం కరెంట్ షాక్కు గురై మృతి చెందిన పెద్దగూడెం గ్రామ ఉండెకోటి మన్యం కుటుంబ సభ్యులను వనపర్తి జిల్లా ఆస్పత్రి మార్చురీ వద్ద పరామర్శించి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలు ఆదుకునేందుకు తగిన సహాయం చేస్తానని ఆయన తక్షణ సహాయంగా వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.

# గ్రామపంచాయతీ కార్మిక సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- రాష్ట్ర బడ్జెట్లో గ్రామపంచాయతీ రంగానికి అధిక నిధులు కేటాయించాలి
- గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టాలి
- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై21(జనంసాక్షి):**

గ్రామపంచాయతీ కార్మిక సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వర్లు మొట్ట మల్లేష్ లు హాజరై మాట్లాడుతూ గత 6,7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడం కొరకై గ్రాంటు విడుదలైన నేటికీ గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు అందకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 23 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుపరిచి అందరినీ పర్మినెంట్ చేసే విధంగా కేటగిరీల వారీగా కారోబార్ బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించి అర్హత కలిగిన వారికి పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కనీస వేతనం 21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది మాసాలవుతున్నా కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏమాత్రం కృషి చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు వారి న్యాయ పూరితమైనటువంటి సమస్యలు పరిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30 న చలో హైదరాబాద్ ధర్నాకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పొదిల రామయ్య గోపాస్ లక్ష్మణ్ లు వివిధ మండలాల నాయకులు స్వామి బాలస్వామి సుల్తాన్ వేమయ్య రామకృష్ణ బాలస్వామి చంద్రయ్య పరశురాములు కృష్ణయ్య సుబ్బయ్య సిరాజ్ మల్లేష్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామ సమీపంలోని నూతన ప్రభుత్వ వైద్య కళాశాల ను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. వైద్య కళాశాల భవన సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ చివరి దశ పనులను రెండు రోజుల లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాలలో ప్రిన్సిపల్ గది, ఎగ్జామినేషన్ హాల్, లెక్చర్ రూమ్, వివిధ ల్యాబ్ లను చూశారు. ప్రిన్సిపల్ గదితో పాటు, తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన విశాలమైన గదులలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతి సౌకర్యాల పై మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ ను అడిగి తెలుసుకు న్నారు. కళాశాల ఆవరణ చుట్టూ పెద్ద పెద్ద మొక్కలను నాటాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణ నమూనా చిత్రాన్ని పరిశీలించి చివరి దశ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

# రక్తదానం మహాదానం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



అన్ని దానాల్లో కెల్ల రక్తదానం మహాధానమని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురు పౌర్ణమి పురస్క రించుకొని నారాయణ పేట జిల్లా కేంద్రంలో సాయిబాబా మందిర ఆవరణలో స్నేహ మిత్రమండలి ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మక్తల్ మాజీ ఎ మ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 21 యూనిట్ల రక్తాన్ని దాతల ద్వారా సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్రమండలి సభ్యులు. మదన్ మోహన్ ,కార్యదర్శులు టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, సభ్యులు సైదప్ప, గుత్తి రమేష్, బసవరాజ్, వెంకటయ్య తరుణ్ రామ్ ,వెంకట్ రాములు, షిరిడి సాయి హనుమాన్ మందిర కమిటీ సభ్యులు జొన్నల జయంత్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు శ్రీ సుదర్శన్ రెడ్డి, జొన్నల సుభాష్ పాలది సతిష్ పాల్గొన్నారు.

# కాలనీవాసుల రోడ్డు కష్టాలు తీరేది ఎప్పుడో

## మరమ్మత్తులకై అభ్యర్థించిన కనికరించని మున్సిపల్ అధికారులు



**మక్తల్, జులై 21 (జనంసాక్షి):**

మక్తల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డు లోపల ఎల్లమ్మ కుంట చర్చి వెనకాల ఉన్న కాలనీ వాసుల రోడ్డు కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. గత ఏప్రిల్ 8న మున్సిపల్ అధికారులకి కాలనీవాసులు కొందరు రోడ్డు మరమ్మత్తులకై వినతిపత్రం ఇస్తూ మొరపెట్టుకున్న కాలనీ వైపు చూసిన అధికారి లేదు అని ఆదివారం ఒక ప్రకటనలో కాలనీవాసులు తెలిపారు. పేరుకే వార్డు ఆఫీసర్ ఉన్నా కానీ కనీసం కాలనీ వైపు చూడలేదని, చర్చి వెనకాల కాలనీ అని చెబితే అదెక్కడ అనే దౌర్భాగ్యం దాపురించిందని, కాలనీ వాసులకు నిత్యం పోరాటమే గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటులోనూ ఇదేతంగం..మిషన్ భగీరథ కుళాయిలు ఏర్పాటు చేసే విషయంలోనూ ఇదే తతంగం అని వారు ఆవేదన చెందుతున్నారు. వార్డు కౌన్సిలర్ కి సమస్యను తెలిపిన వారి మాట కూడా అధికారులు పెడచెవిన పెడుతున్నారని వారు తెలిపారు. పందులతో బురదతో కాలనీ అస్తవ్యస్తంగా ఉందని దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఇప్పటికైనా సంబంధిత మునిసిపల్ అధికారులు స్పందించి తమకు నడిచేటందుకు రోడ్డుపై చెట్లు తొలగించి మొరంతో నైనా రోడ్డు ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయాలని వారు కోరారు.

# బాధితులకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హన్వాడ మండలం టంకర గ్రామంలో కూలిపోయిన ఇళ్లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధితులను ఆయన పరామర్శించి, బాధితులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరు కూడా పాత ఇళ్లలో నివాసం ఉండరాదని, ఈ వర్షాలకు పాత ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని, ఆపదలు చెప్పిరావని ఆయన ప్రజలను హెచ్చరించారు. కాబట్టి ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. బాధితులకు అండగా ఉంటానని, ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. నిర్వాసితులను పునరావాస కేంద్రాలలో ఉంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వాసితులకు పాత ఇళ్లపై కప్పుడు కావడానికి తాటిపత్రిలు, వంట పాత్రలు, కిరాణా సామాన్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఎక్కడైతే ప్రజలకు కష్టాలు, సమస్యలు ఉంటాయో అక్కడ రెడ్ క్రాస్ సంస్థ ప్రత్యక్షమై వారికి సహాయం చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్యానాయక్, నయాబ్ తహసీల్దార్ ఖలీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు నవనీత నర్సింహులు, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, మేనేజర్ నర్సింహులు, బుద్ధారం సుధాకర్ రెడ్డి వేముల కృష్ణయ్య, వెంకటయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బాధ్యత అందరిదీ



## విశిష్ట సేవలకు రోటరీ క్లబ్ సత్కారం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 21 (జనం సాక్షి )**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, నక్క రమేష్ పేర్కొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి, సంస్కార భారతి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సత్యసాయి మందిరం లో వివిధ సాంస్కృతిక, కళారంగాలలో విశిష్ట సేవలు అందించిన గురువులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నక్క రమేష్ హాజరైనారు సంస్కార భారతి కార్యక్రమానికి శ్రీమతి వైజయంతి చక్రవర్తి అధ్యక్షులు వహించారు. మెతుకు సీమ అధ్యక్షులు శ్రీ పూసల లింగాగౌడ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో పలువురు గురువులు సేవలను అందించడము ఆనందదాయకం అన్నారు తరాలు మారిన మన సంస్కృతి సాంప్రదాయాలను బావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దీనికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీమాన్ వామన్ రావు గారి వాద్య కచేరి పలువురు విద్యార్థిలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, గీతాలాపాలనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అంజయ్య, భూమేష్ సార్, వెంకట్ గౌడ్, డాక్టర్ రాజు గౌడ్, సంస్కార భారతి సభ్యులు శ్రీమతి శమహాలక్ష్మి, శ్రీమతి మాధురి, మాజీ సర్పంచ్ శ్రీమతి సుమంగళిచంద్రశేఖర్, శ్రీమతి జ్యోతి, పరిశోధన, మాధవి, మాధురి, సుమలత, మాలతి, సంగీత,, గీతమాలశ్రీ,, శ్రీనివాస్, దేవార్జున్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో అన్నీ సౌకర్యాలు కల్పించాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రభుత్వ బడుల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తే నాణ్యమైన చదువు ఉపాధ్యాయుల ద్వారా అందుతుందని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన పదోన్నతి ఆత్మీయ సన్మాన మహెూత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు కల్పించడం సంతోషదాయకమని అన్నారు. ఈ పదోన్నతులు ఇంకా వృత్తి నైపుణ్యతకు తోడ్పాటు అందించాలని కోరారు. మిగిలిపోయిన ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని,పిఆర్సి ప్రకటించి నూతన వేతన స్కేల్ అమలు చేయాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చాలని, మిగిలిపోయిన ఖాళీలకు కూడా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 200 మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్, నర్సప్ప, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య, రాములు, నర్సింగప్ప, రామకృష్ణారెడ్డి, చిన్న రాయుడు, జిల్లా బాధ్యులు, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అడుగడుగునా తిరుగుబాటు

• గీతా రామస్వామి

అలా ఇబ్రహీంపట్నం నుంచి పద్దెనిమిదేళ్లకు పైబడిన కుర్రాళ్లు ఎంతోమంది హెచ్‌బీటీ కార్యాలయానికి వచ్చి పని చేశారు, ఇప్పటికీ చేస్తున్నారు కూడా.
వీళ్లు హెచ్‌బీటీ ఆఫీసు పనుల మీద తరచూ బ్యాంకులకు వెళ్లటం; జమాఖర్చులు రాయటం, పద్దుల పుస్తకాలను నిర్వహించటం; ప్రెస్‌కు వెళ్లి పుస్తకాల ప్రింటింగ్ పనులను చూడటం, పోస్ట్ ఆఫీసులకు వెళ్లి పుస్తకాలను పంపటం; సమావేశాలేవైనా జరుగుతుంటే అక్కడ స్టాల్ పెట్టి పుస్తకాలు అమ్మటం; ప్రూఫులు సరిచూడటం; ఆ ప్రూఫులను, రాతప్రతులను రచయితలు, అనువాదకుల ఇళ్లకు తీసుకువెళ్లి ఇచ్చి రావటం.. ఇలా నిత్యం రకరకాల పనులు చేస్తూ.. ఎన్నో కొత్త విషయాలు, పని పద్ధతులు నేర్చుకునే వాళ్లు. ఈ పనుల మధ్య ఎప్పుడైనా కాస్త ఖాళీ దొరికితే నన్ను ఆ నాటి ఇబ్రహీంపట్నం సంగతులు చెప్పమని అడుగుతుండే వాళ్లు. 'ఫలానా ఊళ్లో అప్పుడేమైంది, ఇళ్లల్లో మా పెద్దవాళ్లు చెబుతుంటే విన్నాం, అప్పుడు ఎందుకలా జరిగింది..?' ఇలా బోలెడన్ని ప్రశ్నలు అడుగుతుండేవాళ్లు. నేనే మనసు విప్పి వాళ్లకు అన్నీ చెప్పటానికి కొద్దిగా తటపటాయించేదాన్ని. ఒక్కోసారి ఇబ్రహీంపట్నం పని తాలూకూ సమాచారమంతా.. అదేదో నాకు మాత్రమే చెందిన గుప్త నిధిలా అనిపిస్తుండేది. అన్నింటినీ మించి, చేసిన పని గురించి చెప్పుకోవటం ఏం బాగుంటుందన్న ఆలోచనా ఉంది. ఇక 2014లో నేను' ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద గూండాల చేతుల్లో హత్యకు గురైన విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి జీవిత చరిత్ర రాసినప్పుడు అలాగే ఇబ్రహీంపట్నం పోరాటాల గురించి కూడా రాయాలంటూ హెచ్‌బీటీలోని నా యువ సహచరులంతా ఒత్తిడి పెంచారు. 'ఆ రోజుల్లో ఎంతో ఉత్తేజభరితమైన సంఘటనలు జరిగాయి? వాటి గురించి మాకు పూర్తిగా తెలుసుకోవాలని ఉంది' అంటుండే వాళ్లు.
మొత్తానికి' నా భర్త సిరిల్ రెడ్డి దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడి, 2018లో చనిపోయిన తర్వాత నాకు కొంత తీరిక సమయం దొరికింది. అప్పుడు దీని గురించి రాద్దామని మొదలుపెట్టాను. అదే సమయంలో మా అమ్మాయి లీల కూడా పీహెచ్‌డీ చేసేందుకు అమెరికా వెళ్లిపోయింది. సిరిల్ చనిపోయాక నన్ను ఒంటరితనం ఆవరించింది. రోజులు చాలా దుర్భరంగా అనిపించేవి. ఏదో ఒకటి చేసి నన్ను నేను చురుకుగా, క్రియాశీలంగా ఉంచుకోవాలి. అందుకోసం' నా జీవితంలో అత్యంత ఉల్లాసభరితమైన కాలం గురించి రాయటం మొదలుపెడితే' మనసుకు కాస్త సాంత్వన చిక్కుతుంది, అది ఆ నిస్పృహ నుంచి బయటపడేందుకు దోహదం చేస్తుందనిపించింది. అలాగే నా యువ సహచరులకు కొంత వరకూ మా ఉమ్మడి చరిత్రను తిరిగి అందించినట్టూ అవుతుందని ఆశపడ్డాను.
రాయడం అనేది ఒక బరువు దించుకునే పని. అనుకున్నట్టే' ఆనాటి అనుభవాల గురించి రాయడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. నా తొలి చిత్తు ప్రతిని అభిషేక్ భట్టాచార్య, చైత్ర శ్రీశైల అనే ఇద్దరు యువ పాఠకులు చదివి, నన్ను ఎన్నెన్నో ప్రశ్నలు అడిగారు. ఆ విధంగా దీన్ని తిరగరాసేందుకు, మరింత విస్తరించేందుకు కారకులయ్యారు. మొదటి చిత్తు ప్రతిలో కేవలం ఇబ్రహీంపట్నం కార్యకలాపాల గురించి మాత్రమే వుంది. వాళ్లిద్దరూ అసలు మీరు ఇబ్రహీంపట్నం ఎందుకు వెళ్లారని అడిగారు. దీంతో నక్సలైట్ ఉద్యమంతో నా పూర్వ అనుబంధాన్ని గురించి వివరించాల్సి వచ్చింది. అప్పుడు వాళ్లు అసలు నక్సలైట్లలో ఎందుకు కలిశారని ప్రశ్నించారు. దానికి సమాధానంగా నా బాల్యం గురించీ, మా కుటుంబం గురించీ రాశాను. ఇక 2020లో కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఖాళీ సమయం దొరకటంతో మొదటి చిత్తు ప్రతిని సిద్ధం చేశాను. అప్పుడే దీని ప్రచురణ గురించి కూడా కాస్త గట్టిగా ఆలోచించటం మొదలుపెట్టాను. ముందు ఈ స్క్రిప్టును నా సన్నిహిత మిత్రులు జి. మనోహర్, రజీ?మూర్ లహిరిలకు చూపించి, వాళ్లతో చర్చించాను. వాళ్లిద్దరూ కూడా ఇబ్రహీంపట్నం పోరాటాలను మొదటి నుంచీ చాలా దగ్గరగా అనుసరిస్తూ వచ్చినవాళ్లే, కొన్నిసార్లు ప్రత్యక్షంగా కూడా భాగమయ్యారు. వాళ్లు ఆసాంతం చదివి, ఎక్కడెక్కడ సరిదిద్దితే బాగుంటుందో చాలా ఉపయుక్తమైన సూచనలు చేశారు. ఆ తర్వాత నవయాన ప్రచురణ సంస్థ (ఈ పుస్తకం ఆంగ్ల మూలాన్ని ప్రచురించింది వాళ్లే) తరఫు నుంచి వాళ్ల సంపాదక బృందం ఎన్నో ప్రశ్నలు, సందేహాలు సంధించింది, ఎక్కడెక్కడ మరిన్ని వివరాలు జోడిరచాలో సూచించింది. వాటన్నింటి మీదా మళ్లీ పని చేసి, మొత్తం తిరగరాయాల్సి వచ్చింది. ఈ క్రమంలో పుస్తకం పరిధి, పరిమాణం రెండూ నేను ఊహించిన దానికంటే పెద్దగా అయిపోయాయి. దాదాపుగా ఇరవై ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత? నేను మళ్లీ వెనుదిరిగి ఆనాటి ఇబ్రహీంపట్నం వ్యవసాయ కూలీ సంఘం (ఐటీవీసీఎస్) సహచరులను సంప్రదించడం మొదలుపెట్టాను. ఇది కేవలం ఆ నాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవటం, సరిచూసుకోవటం కోసమే కాదు.. ఆ ఉద్యమ రూపాన్నీ, దాని తాలూకూ పోరాట పద్ధతులనూ మరింత కచ్చితత్వంతో ఒడిసిపట్టేందుకు, మమ్మల్నందరినీ మార్చివేసిన ఆనాటి పోరాట పథాన్నీ, గమనాన్నీ, దాని చట్రాలనూ మరింత క్షుణ్ణంగా పునర్నిర్మించేందుకు కూడా ప్రయత్నించాను. దీనిలో భాగంగా రజీ?మూర్ లహిరి, శశికుమార్‌లతో కలసి మా సంఘం మాజీ కార్యకర్త శంకరయ్యను విస్తృతంగా ఇంటర్వ్యూ చేశాను. నిజానికి అదంతా రాస్తే మరో పెద్ద పుస్తకమే అవుతుంది. అలాగే ఈ పుస్తక రచనకు పూనుకోవటం నేను మళ్లీ మా అక్కచెల్లెళ్లతో తిరిగి సంబంధాలు పెంచుకునేలా చేసింది, అది నాకెంతో సంతోషాన్నిచ్చిన మరో అంశం.



కొందరు వ్యక్తుల్ని, పేర్లను, ప్రాంతాలను, తేదీలను, సంఘటనలను నేను గుర్తుపెట్టుకోవడంలో కొన్ని పొరపాట్లు జరిగివుండొచ్చు. ప్రూఫులను చూస్తున్నప్పుడు సాధ్యమైనంత వరకూ తప్పులన్నింటినీ సరిదిద్దాను. ఈ తప్పులకు కారణాన్ని నాకు ఇచ్చిన షాక్ ట్రీట్‌మెంట్ మీద వేయచ్చు కానీ వయసు మీదపడుతున్నప్పుడు మనందరికీ జ్ఞాపకశక్తి కొంత తగ్గటం సహజమే కదా. ఈ రచన ముందస్తు ప్రతులను చదివిన కొందరు మిత్రులు కొన్ని తప్పుల్ని సరిచేశారు, ఇంకా కూడా ఏమైనా మిగిలివుంటే మలి ముద్రణలో సరిచేస్తాను.
ఇబ్రహీంపట్నం పనిని గుర్తు చేసుకునేందుకు ప్రధానంగా నాకు నాలుగు అంశాలు సాయపడ్డాయి. మొదటిది: 1985 నుంచీ నేను 'మెయిన్‌స్ట్రీమ్' పత్రికకు వరసగా వ్యాసాలు రాస్తూ వచ్చాను. అవన్నీ చాలావరకూ నేను ఇబ్రహీంపట్నంలో పని చేస్తున్నప్పుడు కలుసుకున్న రకరకాల వ్యక్తుల గురించి రాసినవే. అలాగే దళిత దృక్పథంతో 1989లో ప్రారంభమైన చిన్న పత్రిక 'నలుపు'కు కూడా కొన్ని వ్యాసాలు రాశాను. అవి బాగా ఉపయోగపడ్డాయి. రెండవది: 2002లో స్త్రీల అధ్యయన సంస్థ 'అన్వేషి' వారు నన్ను 'న్యాయ ప్రక్రియల్లో మహిళలు: రెవెన్యూ కోర్టుల తీరుతెన్నులపై' ఒక పత్రం సమర్పించమన్నారు. దానికోసం నేను యాచారం బుడ్డ జంగయ్య, తాటిపర్తి సత్యమ్మలను ఇంటర్వ్యూ చేశాను. అవీ అక్కరకొచ్చాయి. మూడవది: నలుపు పత్రిక కోసం పనిచేసిన చిత్రకారుడు నారు' ఆ రోజుల్లో మేం ఇబ్రహీంపట్నంలో చేసిన పనికి సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలు, వ్యాసాల వంటి క్లిప్పింగులన్నింటినీ సేకరించి, వాటిని పెద్ద పెద్ద షీట్ల మీద అతికించి చాలా జాగ్రత్తగా భద్రపరిచాడు. అదో పెద్ద ఆదరువు. ఇక చివరగా: మేం ఉద్యమ కాలంలో ఉపయోగించిన కోర్టు ఫైళ్లు, లీగల్ డాక్యుమెంట్లు ఇప్పటికీ నా దగ్గర భద్రంగా ఉన్నాయి. భవిష్యత్తులో ఎవరికైనా సమస్యలొస్తే సాయం చేసేందుకు ఉపయోగపడతాయని నేను వీటిని దాచిపెట్టి ఉంచాను. ఇవన్నీ కలిసి మా ఉద్యమ కాలాన్నీ, నాటి ఘట్టాలనూ, పద్ధతులనూ ఓ క్రమంలో పొందుపరిచేందుకు ఓ చిన్నసైజు భాండాగారంలానే ఉపయోగపడ్డాయి.
ఇదో సుదీర్ఘ ప్రయాణం. ఉత్సుకతతో నక్సలైట్‌గా ఉద్వేగభరితమైన జీవితాన్ని ఆరంభించి, మధ్యలో నిస్పృహలోకి జారిపోయి, ఓ ప్రచురణకర్తగా మారి, చివరికి ఇబ్రహీంపట్నంలో దళిత కార్మిక వర్గాలు స్వతంత్రంగా చేపట్టిన విముక్తి పోరాటాల్లో ఓ పనిముట్టునవటం, వాటిలో ముఖ్య పాత్ర పోషించటం వరకూ.. ఎంతో దూరం వచ్చిన ఈ ప్రయాణంలో నేను చాలా తప్పులు చేశాను. అసలు ఎటుపోతున్నానో, నా ముందున్న మార్గం ఏమిటో అయోమయంగా అనిపించిన సందర్భాలూ ఉన్నాయి. ఈ పుస్తకం ఓ వ్యక్తి జ్ఞాపకాలు, స్మృతులకు సంబంధించినదే అయినప్పటికీ ఇది ముఖ్యంగా సంఘం పోరాటాల, విజయాల గాథ కూడా!
ఆత్మకథలు, స్వానుభవ చరిత్రలన్నీ వెనుదిరిగి గతంలోకి తొంగిచూస్తూ, నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రాసేవే. ఇందులో రచయిత తాను కావాలని ఎంపిక చేసుకున్న అంశాలే, అదీ తాను పాఠకులకు ఏవి చెప్పాలని అనుకుంటున్నారో అవి మాత్రమే ఉంటాయన్నది నిస్సందేహం. నేను అగ్రకులంలో పుట్టిన దాన్ని, కులం వేసిన కంచెల్లో సవర్ణుల వైపుకు చెందిన దాన్నని నాకు తెలుసు. కానీ ఇబ్రహీంపట్నంలో పని చేసిన ఆ కొద్ది సంవత్సరాలూ నేను' కంచెకు ఆవలి వైపున వున్న దళిత కులాల వారితో కలగలిసి, గాఢమైన అనుబంధంతో పని చేశాను. తరతరాలుగా అణిచివేతను ఎదుర్కొంటున్న ఆ ప్రజలు.. కులం అన్నది ఎవరికి ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చిపెడుతోందో చాలా స్పష్టంగా, కచ్చితంగా ఎలా అంచనా వేయగలుగుతున్నారో నాకు ఇప్పుడు బాగా అర్థమవుతోంది. ఒక రకంగా ఈ రచన ద్వారా నన్ను నేను అర్థం చేసుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్నాను. ఇవాల్టికీ మన సమాజంలో కులపరంగా, హోదాపరంగా, డబ్బుపరంగా.. అన్ని రకాలుగా కలిగిన వాళ్లే ఎక్కువగా తమ కథలు రాస్తున్నారన్న విషయం నాకు తెలుసు. అలాగే రాస్తున్నది నేను కాబట్టి' నాకు నచ్చని, నాకు సరిపడని అంశాలేమైనా ఉంటే వాటిని నాకు అనుకూలంగా మార్చటం, తొలగించడం వంటివి చోటుచేసుకునే అవకాశం ఉందన్న విషయమూ నాకు తెలుసు. ఆ మాటకొస్తే అసలీ పుస్తకమే ఇలాంటి ఎన్నో లోటుపాట్లకు సంబంధించినది! ఈ పుస్తకాన్ని నేను భయం భయంగానే మీ చేతుల్లో పెడుతున్నాను. ఆ ముప్పై ఏళ్ల వయసులోని నా అపరిపక్వతలను కొంత అర్థం చేసుకుని, సానుభూతితో చదవమని కోరుతున్నాను. ఇబ్రహీంపట్నం సకల సమాచారంతో, వివరణలతో నా ముందరకు వచ్చేం నిలబడలేదు. అక్కడ నేను ఏం చూశానో, ఏం అనుభవించానో ఆ పరిస్థితుల ప్రతిఫలనమే ఈ రచన. ఇప్పటికే బలంగా పాతుకుపోయిన భావాలు, నాకు తెలియకుండానే చిరకాలంగా నాపైన ప్రభావం చూపే అవకాశం ఉన్న చట్రాలన్నింటి నుంచీ బయటపడేందుకు, వాటికి సాధ్యమైనంత దూరంగా ఉండేందుకు శాయశక్తులా ప్రయత్నించాను. ఈ పుస్తకం చదివిన తర్వాత దళితులు' వారి స్థానాన్ని నేను తీసేసుకున్నాననీ, వారి తరఫున నేనే పెద్దరికం ఆపాదించుకున్నాననీ (చాలా సందర్భాలలో నేనలా చేసివుండవచ్చు కూడా), అలాగే నా బ్రాహ్మణీయ యోగ్యతల గురించి గొప్ప చేసి చెప్పుకున్నాననీ నాపై విమర్శలు ఎక్కుపెట్టొచ్చు. ఇక బ్రాహ్మణులు' తమ స్థాయి తగ్గించి, తమ గురించి తప్పుడు వ్యాఖ్యానాలు చేశాననీ, అలాగే నా కులాన్నీ, కుటుంబాన్నీ నడిరోడ్డున నిలబెట్టాననీ నాపై కన్నెర్ర చెయ్యొచ్చు. ఇంకా ఎంతోమంది వేర్వేరు కోణాల్లో ఈ రచనను ఆక్షేపించవచ్చు. అయినప్పటికీ, ఎంత లోపాలతో కూడుకున్నదైనా దీన్ని రాయటం మాత్రం అవసరమనే నేను భావిస్తున్నాను. మన తప్పులు.. సరిదిద్దడానికి వీల్లేనివని అనుకోవడం పొరపాటు. తప్పులను గ్రహించడానికీ, మార్పులకూ ఎప్పుడూ అవకాశం వుంటుంది. కుల నిర్మూలన మన లక్ష్యమైనప్పుడు సవర్ణులు తప్పక మారతారనే నేను ఆశ పడతాను. ఈ ఆత్మ విమర్శ, నన్ను నేను బయటపెట్టుకోవటం.. ఆ ఆశలోంచి వచ్చినవే!

1. ఇంట్లో బ్రాహ్మిణ్‌ని, బడిలో కేథలిక్‌ని

నేనొక సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగాను. మా కుటుంబం ఎప్పుడూ ఒక చోట ఉండేది కాదు. నాన్న ఉద్యోగ రీత్యా మేం దేశంలోని అనేక నగరాలలో నివసిస్తూవచ్చాం. మా తల్లిదండ్రులకు మేం ఐదుగురం ఆడపిల్లలం. నేను నాలుగోదాన్ని. మా పెద్దక్కయ్య తిరువనంతపురంలో, మా అమ్మమ్మ వాళ్లింట్లో పుట్టింది. రెండో అక్కయ్య బెంగళూరులో, మూడో అక్కయ్య రాజ్‌కోట్‌లో పుట్టారు. నేను 1953లో షోలాపూర్‌లో పుట్టాను. నా తర్వాతి చెల్లెలు బొంబాయిలో పుట్టింది. అమ్మానాన్నా ఇద్దరూ తమిళం మాట్లాడేవారు. అయితే మా అమ్మావాళ్ల పూర్వీకులు దాదాపు మూడు వందల ఏళ్ల క్రితమే తమిళనాడులోని రామనాథపురం జిల్లా నుంచి కేరళలోని తిరువనంతపురానికి వలస వెళ్లారు. అక్కడ వాళ్లు పూర్వం నుంచీ బ్రాహ్మణులు ఉంటున్న కరమన అగ్రహారంలో ఉండేవాళ్లు. మేం తరచూ అక్కడికి వెళ్లొస్తుండేవాళ్లం. అప్పటికే మా అమ్మమ్మ వైధవ్యం పొందింది. ఆమె చాలా సౌమ్యురాలు. ఇంటి బరువుబాధ్యతలన్నీ అమ్మా వాళ్ల అన్నయ్య, అంటే మామయ్యే చూసుకునేవారు. ఆయన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్. ఇంకో సోదరుడు కూడా ఉన్నాడుగానీ ఆయనకు కొన్ని మానసిక సమస్యలుండేవి.

..(మిగతా రేపటి సంచికలో..)



# 'ఖని'లో రైతుసదస్సు..

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన రైతు సదస్సుకు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయు ప్రొఫెసర్ కాసిం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు భారత్ బచావో వ్యవస్థాపకులు గాదే ఇన్నయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుపతయ్య ప్రసంగించారు. ఈ కార్ర్యమంలో దళిత లిబరేషన్ ఫ్రెండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ కవి రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజా రత్నం, టీజేఏసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వెంకట మల్లయ్య, తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా బాధ్యులు గంగారెడ్డి, పౌర హక్కుల సంఘం నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి గోపాల్, ప్రజా ఫ్రంట్ నాయకులు గాండ్ల మల్లేశం, కొమురయ్య, విప్లవ రచయితల సంఘం నాయకులు బాలస్వామి రాజయ్య, సామాజిక నాయకులు ఎరుకల రాజన్న ఏఐటీయూసీ మద్దెల దినేష్, రమేష్ సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంతరావు, చీమల ఆనంద్, ఛందనగిరి శివప్రసాద్, దూట రాజు, రైతులు, కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు



**కరీంనగర్ బ్యూరో, జులై 21 (జనంసాక్షి) :** వాసవి వాగ్దేవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల పున్నమి రోజు కుంకుమ పూజ పేరుతో పున్నమి రోజున అమ్మవారి ఆలయాల్లో కుంకు పూజ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాసంపేటలోని మానసా దేవి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. పూజారి అమర్నాథ్ శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా కుంకుమ పూజను భక్తి ప్రభత్తులతో నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని క్లబ్ సభ్యులు తీసుకొచ్చిన కూరగాయల మాలలతో శాకంబరి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి మాట్లాడుతూ... అమ్మవారు చాలా శక్తి స్వరూపురాలని, అందుకే ఈనెల ఇక్కడ కుంకుమ పూజ నిర్వహిం చడం తోపాటు అమ్మవారికి శా కంబరీ అలంకరణ కోసం వివిధ కూరగాయల మాలలు కూడా తీసుకొని వచ్చామని అందరూ క్షేమంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఎం.స్వరూప మాట్లాడుతూ... క్లబ్ సభ్యులతో బస్సులో ప్రయాణించి ఈ ఉత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా సమీప గ్రామం పారువెల్లలోని వినాయకుడి ఆలయాన్ని సందర్శిం చుకొని అర్చన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత సహస్రనామాలు, సంకట విమోచన గణపతి స్తోత్రాలు, మణిద్వీప వర్ణన, లింగాష్టకం, వాసవి మాత జీవిత చరిత్ర పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాడిశెట్టి ఉమాదేవి, ఎం. స్వరూపతో పాటు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లత, జాయింట్ సెక్రెటరీ హరిణి, దాదాపు 40 మంది క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎస్ఐగా అనూష

### బాధ్యతలు స్వీకరణ



**చొప్పదండి ,జూలై 21 (జనంసాక్షి):** చొప్పదండి ఎస్సైగా జి. అనూష ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 11 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేయగా, కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలో గల చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. పనిచేస్తున్న ఉపేంద్రచారి బదిలీ కాగా ఆయన స్థానంలో 2018 బ్యాచ్ కు చెందిన జి.అనూష చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామడుగు ఎస్సైగా, అనంతరం రామగుండం కమిషనరేట్ కు బదిలీ పై వెళ్లిన ఆమె ఇటీవలే కరీంనగర్ కమిషనరేట్ కు బదిలీ పై వచ్చారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## మహంకాళి, పోచమ్మలకు బోనాలు

**సిరిసిల్ల టౌన్ జులై 21 (జనంసాక్షి)** ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని సిరిసిల్లలోని నెహ్రూ నగర్ అంబ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో మహంకాళి పోచమ్మ బోనాలు డప్పు చప్పుల్ల మధ్యశివశత్తులతోను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసి అమ్మవార్లకు బోనాలు చెల్లించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏటా మహంకాళి అమ్మ గుడి వద్ద బోనాలు తీసి మొక్కులు చెల్లించడం జరుగుతుందని, ఇంటికో బోనం తీసి అమ్మవారికి సమర్పించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల పెల్లి రామానుజం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చిలక నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లష్కర్ బోనాలు షురూ

### మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్


**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహాకాళి బోనాలు ఘనంగా సాగుతున్నాయి. ప్రముఖులు భారీగా హాజరవుతున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. తెల్లవారుజామున అమ్మవారికి మహాహారతి, కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించారు. అమ్మవారి బోనాల సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాల నుంచి బోనాల పండగ సంప్రదాయం ఉందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ వేడుక మనకు మాత్రమే ప్రత్యేకమన్నారు. దేశంలోని అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము



జమ్మికుంట, జులై 21 ( జనం సాక్షి); కరీంనగర్ జిల్లాలో గత మూడు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మునిగి దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, పంటలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో పంటలను పరిశీలింప చేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





## అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కో-కన్వీనర్‌గా సంజీవ్

గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన కలువల సంజీవ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కో-కన్వీనర్ నియామకమయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు. రామగుండం పారిశ్రామిక క్షేత్రంలో కలవల సంజీవ్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ముందుండేవారు. కలువల సంజీవ్ సేవలను గుర్తించి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్‌గా నియమించారు. రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా సంజీవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. సంజీవ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, సదయ్య, నాయకులు మైస రాజేష్, కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు తన వంతుగా కృషి చేస్తానని సంజీవ్ హామీ ఇచ్చారు.

## కేదార్‌నాథ్ యాత్రలో విషాదం..

### కొండచరియలు విరిగిపడి ముగ్గురి మృతి

### మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

విరిగిపడి ముగ్గురు భక్తులు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. చనిపోయిన వారిలో ఒకరు రుద్రప్రయాగ్ జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. వారికి మెరుగైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## శ్రీమలయాలస్వామి ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగరపాలక సంస్థ పరిధి జీఎం ఆఫీస్ సమీపంలోని శ్రీమలయాలస్వామి ఆశ్రమంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సనకసనందస్వామి హాజరయ్యారు. గీతాపారాయణం, భజన కార్యక్రమాలు, ప్రవచనాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8.30గంటలకు గురుపౌర్ణమి పురస్కరించుకుని మలయాళ స్వామి ఆశ్రమంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ ఆవిష్కరించారు. అనంతరం శివలింగాభిషేకం గావించి ఆశీర్వదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, ఆర్ఎస్ఎస్ రామ్మూర్తి, వెంకన్న, వేపూరి రాములు, న్యాయవాది గంట నారాయణ, మధు, ఆశ్రమ కమిటీ సభ్యులు పుప్పాల నర్సయ్య, సిరికొండ రాజయ్య, ఇరుగురాల నర్సయ్య, వై.రాజిరెడ్డి, వాడిసెట్టి సతీష్, ఈ.సతీష్, తోట కరుణాకర్, వై.లక్ష్మీ, విజయ, అరుణ, లక్ష్మీ, శిరీషా, పి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు
# ప్రభుత్వ సహాయం అందాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై (21) జనంసాక్షి:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకి రావద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు...ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ , ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు...మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామంలో గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ, పోలీస్ అధికారుల తో వరదల కారణంగా పంట నష్టం, తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.తొలుత నీటి పారుదల శాఖ అధికారులను కారణాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఇరిగేషన్ ఈఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం జరిగేది కాదని మండి పడ్డారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలను సమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాల నికలెక్టర్ ను కోరారు. వరదల అనంతరం తీసుకున్న చర్యలు పై రెవెన్యూ అధికారులను వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని వివరించారు ..కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువులు ఆదివారం సాయంత్రం లోగా అందజేయాలని మంత్రి ఆదేశించారు. మండలం లోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని వరదల అనంతరం వ్యాధులు ప్రబల కుండా పరిశుభ్రత పాటించాలని జిల్లా పంచాయతీ అధికారినీ మంత్రి ఆదేశం చారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ మరియు. రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేసేలా చర్యలు తెసుకోవాలని సూచించారు... జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానం లో తాత్కాలికంగా షెడ్లు ఏర్పాటు చేయాలని, వేరే భవనంలోనికి పాఠ శాలలు మార్చాలని తద్వారా విద్యార్థు లకు రక్షణ కల్పించాలన్నారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలం లోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వేసిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాల న్నారు. నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ గారికి తెలియ జేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశం చారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగ కుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్ట మైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడ తామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవు లపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాస రెడ్డి రెడ్డి, ఎస్పీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్పీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాకు ఎంతో అవసరం..

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతా..

### ఎమ్మెల్యే కూనంనేని, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి..

**ఇల్లందు, జూలై 21 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఇల్లందు సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతానికి కూడా కేటాయించాలని రాజకీయ పార్టీల, రైతు కుల సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు రాందేవ్ బాబా మందిరంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు భద్రాచలం నియోజకవర్గం, పినపాకా, ఇల్లందు నియోజకవర్గం,మహబూబాబాద్ జిల్లా లోని నాలుగు మండలాలకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుపోతానని దీని మీద మాట్లాడేందుకు అఖిలపక్షానికి టైం ఇవ్వాలని కోరుతున్నాను.ఈ విషయం అసెంబ్లీ లో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతానని ఎమ్మెల్యే సదస్సుకు హామీ ఇచ్చారు. ఇంకా ఈ సదస్సులో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, దిండిగల రాజేందర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిపిఐ పార్టీ కొత్తగూడెంజిల్లా కార్యదర్శి సాబీర్ పాషా నరసయ్య, సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు కాసాని ఐలయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పాయం చిన్న చంద్రన్న భానోత్ ఉక్లా బండారి చంద్ర అరుణ మోహన్రావు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ..సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే విధంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ శంకర్, ఎస్ ఏ నబి, పుట్టఉపేందర్ నాయిని రాజు, బుర్ర వెంకన్న, బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, తాండ్ర లక్ష్మీనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి నజీర్, బానోతు రాంసింగ్, రామ్ చందర్, యాకుబ్ షావలి, ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్...

### మాజీ మంత్రి ఆర్డీఆర్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగి స్తున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న 44వ వార్డు కొత్త బస్టాండ్ వద్ద 5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణంలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ కార్యా క్రమాన్ని చేపట్టానని,ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, కుంభం రాజేందర్, చిరివెళ్ల శభరీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోరు బావిలో పడి రైతు దుర్మరణం



**మునగాల, జూలై 21(జనంసాక్షి):** మండలంలోని కలకోవ గ్రామంలో ఆదివారం ఓ రైతు బోరు గుంతలో దిగి దుర్మరణం పాలైన సంఘటన చోటు చేసుకుంది. కలకోవ గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన కొమ్రరాజు లక్ష్మయ్య(52) సన్నకారు రైతు. తనకున్న ఎకరన్నర భూమితో పాటు గ్రామంలోని ఓరైతుకు చెందిన నాలుగు ఎకరాల భూమిని కౌలుకు సాగుచేస్తున్నాడు. కాగా కౌలుభూమిలో గతంలో ఉన్న బావిలో బోరు ఉంది. ఇటీవల బావిని పూడబోసి బోరు చుట్టు రెండు అడుగుల గూనలు 20 గూనలు వేశాడు. ఇదిలా ఉండగా బోరు మరమ్మత్తుకు గురికావడంతో లక్ష్మయ్య తన తోటి రైతు తిప్పిన శేషగిరి సాయంతో బోరు గుంతలోకి దిగి మోటారును లాగేందుకు తాడు కట్టే ప్రయత్నం చేస్తుండగా ఆక్సిజన్ అందక, ఊపిరాడక బోరు గుంతలోనే ప్రాణాలు వదిలాడు. బోరు బయట ఉన్న రైతు శేషగిరి ప్రమాదం జరిగిందని బావించి గ్రామంలో పలువురికి సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శి దొంగరి సైదులు హుటాహుటిన బోరు వద్దకు చేరుకొని స్థానిక తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులుకు సమాచారం ఇవ్వడంతో ఆయన పోలీసులు, ఫైర్ సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు బోరులోకి దిగే ప్రయత్నం చేసినప్పటికీ ఊపిరాడకపోవడంతో బయటకు వచ్చారు. దీంతో ఫైర్ సిబ్బంది, స్థానికుల స్థానికుల సహకారంతో జెసిబిని ఉపయోగించి గూనలు తొలగించి లక్ష్మయ్య మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మయ్యకు సంతానం లేరు. భార్య మాత్రమే ఉంది. సంఘటన జరిగిన స్థలానికి కోదాడ ఆర్డీఓ మార్యనారాయణ, పోలీసు ఏఎస్ఐ కె. శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. లక్ష్మయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## నాసిరకం నిర్మాణాలతో కృంగిన తారు రోడ్డు

**కల్లూరు జూలై 21 (జనంసాక్షి)** గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు ఇటీవల కాలంలో చెన్నూరు నుండి యర్రబోయినపల్లి ఊర చెరువు మీదగా కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన బీటీ రహదారి నిర్మాణం నాసిరకంగా నిర్మించారని, సంవత్సరకాలం పూర్తి కాకముందే యర్ర బోయినపల్లి ఊరచెరువు కట్టపై బీటీ రహదారి కృంగిపోయిందని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఊర చెరువు కట్టపై నాసిరకం నిర్మాణంతో చేపట్టిన బీటీ రోడ్డు కుంగిపోయిన ప్రదేశాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏనుగు సత్యంబాబు, నల్ల జాల మంగపతి రావు, దేవరపల్లి శ్రీనివాసరావు,, రామకృష్ణ, టి వెంకటేశ్వర్లు, పి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్


### సిఐ చరమంద రాజు

**నేరేడుచర్ల(జనంసాక్షి):** గుట్టుగా గంజాయి క్రయ విక్రయాలు నిర్వహిస్తూన్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు హుజూర్నగర్ సిఐ చరమంద రాజు,నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపారు.నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,నేరేడుచర్ల పట్టణం జాన్ పహాడ్ రోడ్డు లో కాలి వెంచర్ దగ్గర శనివారం సాయంత్రం గంజాయి బ్యాచ్ ఉన్నట్లు సమాచారంతో వారిని పట్టుబడి చేసినట్టు తెలిపారు.వీరిలో యాదాద్రి ధర్మ ల్ విద్యుత్ ప్రాజెక్టులో లేబర్ గా పనిచేసే బీహార్ కు చెందిన రామచంద్ర మహారా,యూపీకి చెందిన సునీల్ ప్రసాద్, మేళ్లచెరువు మండలం హేమ్లా తండకు చెందిన ధరావత్ ముఖేష్,పాలకవీడు మండలం మీగడం పాడు తండాకు చెందిన మాలోత్ సంతోష్,మఠంపల్లి మండలం మంచియా తండకు చెందిన రూపావత్ సాయికుమార్ ఉన్నట్టు తెలిపారు. వారిని నుంచి 100 గ్రాముల గంజాయి,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్టు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వము రైతు సంక్షేమమే ప్రభుత్వం

- ఒకే రోజు 6000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ
- 2200 కోట్ల తో ఎస్ఎల్బీసి సొరంగ మార్గం పనులు పూర్తి
- వేణుగోపాలస్వామి, సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నార్కట్ పల్లి జూలై 21 (జనంసాక్షి):** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం గోపాలాయ పల్లి శ్రీవారి జాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సుదర్శన యాగ సహిత రుద్ర యాగం లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంవత్సరంలోపు రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకువచ్చి ఆయత చండీయాగం జరిపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రజలతోపాటు, నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. వచ్చే మార్చినాటికి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. 16 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పూర్తికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 2200 కోట్ల రూపాయల ను మంజూరు చేయించడమే కాకుండా, నిధుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు ఏర్పాటు చేశామని తెలిపారు.పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అందరూ బాగున్నప్పుడే దేశం,రాష్ట్రం బాగుంటాయని తెలిపారు.తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని, ఇందులో భాగంగా ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా 6000 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఆగస్టు మొదటి వారంలో లక్షన్నర రూపాయల లోపు రైతులకు రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. 32 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తున్నామని, అన్నదాతలు సుఖంగా ఉండాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఇటీవలే డీఎస్సీ పరీక్షలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.వారిజాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో 2 కోట్ల రూపాయలతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని వెల్లడించారు. చెరువుగట్టుల్లో 100 కాటేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా వారిగజాల శ్రీ వేణుగోపాలస్వామి గుడి పైకి వచ్చే రహదారిని ఆర్ అండ్ బి శాఖ ద్వారా రెన్యువల్ చేయిస్తానని తెలిపారు.హైదరాబాద్ - విజయవాడ ఆరు లైన్ల జాతీయ రహదారికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అంగీకరించడం జరిగిందని వచ్చే నెలలో ఈ రహదారి పనులకు టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు.

**సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు :** గురు పౌర్ణమి సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సాయిబాబా టెంపుల్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిఎస్పి శివరాంరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఇతర అధికారులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయం..
- సింగరేణి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం..
- జలమయమైన లోతట్టు గ్రామాలు
- వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి..




**మణుగూరు, జూలై 21 (జనంసాక్షి):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండు కుండలా ప్రవహిస్తున్నాయి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతన్నలకు తీవ్ర నష్టం జరిగింది. లోతట్టు గ్రామాలు నీట మునిగి బియ్యం పప్పులు వస్తువులు తడిసి పోయాయి. మణుగూరు మండలంలో కురిసిన వర్షాలకి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం స్తంభించిపోయింది.

**అధికారుల పర్యవేక్షణ :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ లో నిన్న అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వరద నీటికి కుంగి ఇల్లు కుప్పకూలిపోయింది. ఇళ్లలో నివాసముంటున్న గొంగళి విజయలక్ష్మి కేకలు వేయగా ఇరుగు పొరుగువారు వచ్చి చంటి పిల్లలతో పాటు కుటుంబ సభ్యులను కాపాడారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రభుత్వం ఆదుకోవాలని విజయలక్ష్మి వేడుకొంది. వెంటనే స్పందించిన మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి ఆర్ ఐ లీలావతిని పంపించి జరిగిన నష్టాన్ని అంచనా వేయమని తెలిపారు. వినాయక నగర్ సుందరయ్య నగర్ భగత్ సింగ్ నగర్ పైలెట్ కాలనీ తహసిల్దార్ మున్సిపాలిటీ కమిషనర్ వరద ప్రవాహాన్ని పరిశీలించారు. కొండాయిగూడెం ప్రాంతంలో పుష్కర్ ఘాట్లు వద్ద గోదావరి తీరును తహసిల్దార్ రాఘవరెడ్డి పరిశీలించారు.

**నిలిచిన బొగ్గు ఉత్పత్తి:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకి మణుగూరు మండలంలోని ఓసి టు, ఓసి 4, మల్లెపల్లి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. గనులలో భారీగా వరద నీరు చేరడంతో బొగ్గు వెలికి తీయడం సాధ్యం కావడం లేదు. రోడ్డు అన్ని చిత్తడి కావడంతో వాహనాలు నిలిపివేశారు. రోజుకు 10 నుంచి 15 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి రవాణా చేస్తున్నారు. సింగరేణి పరిధిలో లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోవడంతో అటు బిటిపిఎస్ ఇటు హెవీ వాటర్ ప్లాంట్ కి పంపించాల్సిన బొగ్గు రవాణా నిలిచిపోయింది. దీంతో సింగరేణికి భారీ నష్టం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచించారు. వర్షాల కారణంగా కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే వాటర్ ఫాల్స్, గోదావరి వరద ప్రభావం చూడటానికి పర్యాటకులు వస్తుంటారు. దూరంగా ఉండి వీక్షించాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే రెవిన్యూ పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు .

# విపణి

## రూ.83,000 కోట్ల పెట్టుబడులు: టెమాసెక్

**ముంబయి (జనంసాక్షి):**
భారత్‌పై అత్యంత ఆశావహంగా ఉన్నామని, వచ్చే మూడేళ్లలో 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.83,000 కోట్ల)కు పైగా పెట్టుబడులు పెట్టే లక్ష్యంతో ఉన్నట్లు సింగపూర్‌కు చెందిన అంతర్జాతీయ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ పేర్కొంది.

గత దశాబ్ద కాలంలో భారత్ నుంచి తమకు అత్యధిక ప్రతిఫలాలు లభించాయని భారత్‌లో పెట్టుబడులకు కంపెనీ ఎండీగా వ్యవహరిస్తున్న విశేష్ శ్రీవాస్తవ్ పేర్కొన్నారు. 'దాదాపు 20 ఏళ్లుగా భారత్‌లో పెట్టుబడులు పెడుతున్నాం. 2024 మార్చి నాటికి మొత్తం 37 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.07 లక్షల కోట్లు) వెచ్చించాం. భవిష్యత్‌లోనూ భారత్‌పై ఆశావహంగా ఉన్నామ'ని ఆయన చెప్పారు.

'భారత్‌లో పెట్టుబడులకు సంబంధించి ఎటువంటి పరిమితినీ పెట్టుకోలేదు. అవసరమైనపుడల్లా మూలధనాన్ని కేటాయిస్తామ'ని తెలిపారు. భారత్‌లో విలువలు అధికంగా ఉన్నాయనే ఆందోళన ఉందా అని అడగ్గా..'పెట్టుబడుల నిర్ణయాలకు అదొక్క అంశాన్నే పరిగణనలోకి తీసుకోం. సరైన అవకాశాన్ని కనిపెట్టడమే మా బృందం లక్ష్యంగా ఉంటుంద'ని వివరించారు.

విధాన నిర్ణయాల్లో అస్థిరత ఏర్పడినా.. అంతర్జాతీయ పరిణామాలు ప్రతికూలంగా మారినా, సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. 'దేశీయంగా చూస్తే వడ్డీ రేట్లను సరైన స్థానంలో ఉంచకపోయినా.. ద్రవ్యోల్బణం మరీ ఎక్కువగా పెరిగేందుకు ఆస్కారం కలిగినా.. సవాళ్లు ఎదురుకావొచ్చు. అన్నిటికంటే ముఖ్యమైన అంశం మేం పెట్టుబడులు పెట్టే కంపెనీ విలువలు. వ్యాపారం సరిగ్గా జరగకపోతే వాటి నుంచి మాకు ప్రతిఫలాలు సరిగా రావు' అని అన్నారు.




## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభం రూ.16,475 కోట్లు

**ముంబయి (జనంసాక్షి):**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.16,474.85 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. అంతక్రితం త్రైమాసిక (2023-24 జనవరి-మార్చి) లాభం రూ.17,622.38 కోట్లతో పోలిస్తే ఇది 6.51% తక్కువ.
2023-24 జూన్ త్రైమాసికంలో బ్యాంక్ ఏకీకృత నికర లాభం రూ.12,370.38 కోట్లతో పోలిస్తే మాత్రం 33% వృద్ధి లభించింది. స్టాండలోన్ పద్ధతిన బ్యాంకు నికర లాభం జనవరి-మార్చి నాటి రూ.16,511.85 కోట్ల నుంచి రూ.16,174.75 కోట్లకు తగ్గింది. గతేడాది జులైలో తన మాతృసంస్థ హెచ్‌డీఎఫ్‌సీని ఈ బ్యాంక్ విలీనం చేసుకుంది.

తగ్గిన ఇతరాదాయం:
జనవరి-మార్చిలోని రూ.18,170 కోట్లతో పోలిస్తే నికర వడ్డీ ఆదాయం 41.3% తగ్గి రూ.10,670 కోట్లకు పరిమితమైంది. ఫీజు ఆదాయం, ట్రేడింగ్, మార్క్ టు మార్కెట్ ఆదాయాలు తగ్గడంతో ఇతరాదాయం క్షీణించింది. త్రైమాసికం వారీగా బ్యాంక్ డిపాజిట్లు 4.6% పెరిగాయని బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస రంగన్ పేర్కొన్నారు. మొత్తం అడ్వాన్సుల్లో రిటైల్ వాటా 56 శాతంగా ఉందని తెలిపారు.

భారీగా తగ్గిన కేటాయింపులు: ఒత్తిడిలో ఉన్న స్థూల ఆస్తులు రూ.7900 కోట్లుగా ఉన్నాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.24% నుంచి 1.33 శాతానికి పెరిగింది. మొత్తం కేటాయింపులు మార్చి త్రైమాసికం నాటి రూ.13,511 కోట్ల నుంచి భారీగా తగ్గి, రూ.2602 కోట్లకు పరిమితమయ్యాయి. మొత్తం వ్యయాలు రూ.5,107 కోట్లుగా నమోదయ్యాయి. రుణాలు- డిపాజిట్ నిష్పత్తి 104% వద్ద స్థిరంగా ఉంది. జూన్ త్రైమాసికంలో రూ.5000 కోట్ల మార్టగేజ్ పోర్ట్‌ఫోలియోను బ్యాంకు విక్రయించింది. బ్యాంకు కనీస మూలధన నిష్పత్తి జూన్ 30 నాటికి సౌకర్యవంతమైన 19.33 శాతంగా ఉంది. అనుబంధ కంపెనీల విషయానికొస్తే.. హెడీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లాభం గతేడాది జూన్ త్రైమాసికంతో పోలిస్తే 2.6% వృద్ధితో రూ.570 కోట్లకు చేరగా.. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభం 15% పెరిగి రూ.480 కోట్లుగా నమోదైంది. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో లాభం మాత్రం రూ.200 కోట్ల నుంచి రూ.130 కోట్లకు పరిమితమైంది.

హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓ: హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తీసుకెళ్లాలని బ్యాంకు బోర్డు నిర్ణయించింది. ఇందుకు గడువైన 2025 సెప్టెంబరులోపే ఇది అమలు చేయాలని భావి స్తున్నట్లు రంగన్ పేర్కొన్నారు. ఐపీఓయేతర లావాదేవీ లకు కూడా సిద్ధంగానే ఉన్నట్లు స్పష్టం చేశారు.

**యూనియన్ బ్యాంక్ లాభంలో 13.7% వృద్ధి**
ముంబయి: ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో రూ.3,679 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.3236 కోట్లతో పోలిస్తే, ఇది 13.7% అధికం. నికర వడ్డీ ఆదాయం 6.5% వృద్ధితో రూ.9,412 కోట్లకు చేరింది. రుణాల్లో 11.5% వృద్ధి ఇందుకు కారణమైంది. నికర వడ్డీ మార్జిన్ 0.13% తగ్గి 3.05 శాతానికి పరిమితమైంది. ఇతర ఆదాయం 15.53% అధికమై రూ.4,509 కోట్లకు చేరింది. రుసుముల ఆదాయం పెరగడం ఇందుకు తోడ్పడింది. తాము అంచనా వేసిన 2.8-3 శాతానికి మించే నికర వడ్డీ మార్జిన్ నమోదైనప్పటికీ..
3% ఎగువన దీనిని కొనసాగించడం సవాలుతో కూడుకున్నదే అని యూనియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరు, సీఈఓ ఏ మణిమేఖలై తెలిపారు. సమీక్షా త్రైమాసికంలో కొత్తగా రూ.2,318 కోట్లు మొండి బకాయిలుగా మారినప్పటికీ.. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 4.54 శాతానికి మెరుగయ్యింది. వీటికి కేటాయింపులు మాత్రం రూ.3,943 కోట్ల నుంచి రూ.4,106 కోట్లకు పెరిగాయి. కనీస మూలధన నిష్పత్తి 17.92 శాతంగా నమోదైంది.

**కోటక్ బ్యాంక్ ఎన్‌పీఏలు తగ్గాయ్**
దిల్లీ: కోటక్ మహీంద్రా బ్యాంక్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.3,520 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.3,452 కోట్లతో పోలిస్తే ఇది 2% అధికం. మొత్తం ఆదాయం రూ.13,183 కోట్ల నుంచి రూ.15,675 కోట్లకు పెరిగింది. ఇందులో వడ్డీ ఆదాయం రూ.10,500 కోట్ల నుంచి రూ.12,746 కోట్లకు చేరింది. ఆస్తుల నాణ్యతకొస్తే స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏలు) 1.39% వద్ద మార్పు లేకుండా ఉన్నాయి. నికర ఎన్‌పీఏలు మాత్రం 0.40% నుంచి 0.35 శాతానికి తగ్గాయి. కనీస మూలధన నిష్పత్తి 21.12% నుంచి 22.41 శాతానికి మెరుగైంది.

**యెస్ బ్యాంక్ ఆకర్షణీయం**
ముంబయి: యెస్ బ్యాంక్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.502 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.360 కోట్లతో పోలిస్తే ఇది 46.7% అధికం. కేటాయింపులు తగ్గడం ఇందుకు కలిసివచ్చింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 12.2% వృద్ధితో రూ.2,000 కోట్లకు చేరగా.. నికర వడ్డీ మార్జిన్ 2.4% వద్ద పెద్దగా మార్పు లేకుండా నమోదైంది. డిపాజిట్లు 20% పైగా పెరిగాయి. ఇతరాదాయం 5.1% వృద్ధితో రూ.1,141 కోట్లకు చేరుకుంది. మొత్తం మీద కేటాయింపులు 41.2% తగ్గి రూ.212 కోట్లకు పరిమితమయ్యాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.7% వద్ద కొనసాగింది. ఒత్తిడిలో ఉన్న ఆస్తుల విలువ రూ.1,205 కోట్లకు తగ్గాయి.
'2024-25 ఆర్థిక సంవత్సరానికి 16-17% రుణ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో ఎక్కువ భాగం మధ్య, చిన్న స్థాయి వ్యాపారాల విభాగం నుంచి వస్తుంద'ని బ్యాంకు ఎండీ, సీఈఓ ప్రశాంత్ కుమార్ తెలిపారు. పెద్ద కార్పొరేట్ సంస్థల ఇచ్చే రుణాల్లో 10% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రశాంత్ వివరించారు. 2024-25లో బ్యాంకు 50 వరకు శాఖలను తెరవాలని నిర్ణయించింది. గత 18 నెలల్లో 140 శాఖలను ప్రారంభించింది. బ్యాంక్ కనీస మూలధన నిష్పత్తి 16.5 శాతంగా ఉంది.

బ్యాంకులో అతిపెద్ద వాటా కలిగిన ఎస్‌బీఐ కొంత మేర వాటాను విక్రయించనుందని, వాటా విక్రయానికి ఆర్‌బీఐ అనుమతి లభించిందన్న వార్తలపై స్పందించడానికి ప్రశాంత్ నిరాకరించారు.

**ఆర్‌బీఎల్ బ్యాంక్ కార్డ్ బకాయిలు రూ.400 కోట్లు**
ముంబయి: ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.372 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.288.11 కోట్ల కంటే ఇది 29% అధికం. కీలక నికర వడ్డీ ఆదాయం 20% వృద్ధితో రూ.1,700 కోట్లుగా నమోదైంది. రుణాల మంజూరు 19% పెరగడం ఇందుకు దోహదం చేసింది. నికర వడ్డీ మార్జిన్ 5.67 శాతంగా ఉంది. ఇతర వడ్డీ ఆదాయం 18% పెరిగి రూ.805 కోట్లకు చేరింది. డిపాజిట్లలో 18% వృద్ధి ఉందని ఆర్‌బీఎల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్ సుబ్రమణియ కుమార్ తెలిపారు.
మున్ముందు రుణాల్లో వృద్ధికి అవసరమయ్యే నిధుల అవసరాలకు డిపాజిట్లలో వృద్ధి దోహదం చేస్తుందని ఆయన వెల్లడించారు. మున్ముందు సెక్యూర్డ్ రుణాలపైనే బ్యాంకు దృష్టి సారిస్తుందని తెలిపారు. గృహ రుణాల్లో 52%, గ్రామీణ వాహన రుణ విభాగంలో 74% వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. సమీక్షిస్తున్న త్రైమాసికంలో తొలి రెండు నెలలు ఎన్నికల కారణంగా సూక్ష్మ రుణాల పంపిణీ ఆగిందని, ప్రస్తుతం ఇది సాధారణ స్థితికి వచ్చేసిందని తెలిపారు. క్రెడిట్ కార్డుల విభాగంలో రూ.400 కోట్ల మేర మొండి బకాయిలు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఆర్‌బీఎల్ బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 3.22% నుంచి 2.69 శాతానికి మెరుగయ్యింది. కనీస మూలధన నిష్పత్తి 15.56 శాతంగా నమోదైంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.2 | ₹ 5.22 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹67,800 | ₹73,970 |
| చెన్నై | ₹68,350 | ₹74,570 |

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్ ₹ 96,000

## తేలికపాటి మోడళ్లపై సుజుకీ దృష్టి

**కర్బన ఉద్గారాలు తగ్గుతాయ్పరిమిత వనరులు సరిపోతాయ్**

**10 ఏళ్లకు సంస్థ వ్యూహం**

దిల్లీ: సుజుకీ మోటార్ కార్పొరేషన్ రాబోయే 10 ఏళ్లకు సాంకేతిక వ్యూహాన్ని రచించింది. తేలికపాటి వాహనాలను ఆవిష్కరించడం, తన మోడళ్ల కోసం చిన్న బ్యాటరీల వాడకం వంటి అంశాలను భారత్ సహా ఇతర మార్కెట్ల కోసం పరిశీలిస్తోంది. కాంప్యాక్ట్, తేలికపాటి వాహనాల వల్ల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండాబీ ఉత్పత్తిలోనూ వనరుల వినియోగం తక్కువగా ఉండేలా చూసుకోవచ్చన్నది సంస్థ ప్రణాళిక. తద్వారా వనరులను కాపాడుకోవడంతో పాటు పర్యావరణానికి మేలు చేయొచ్చని చెబుతోంది. మారుతీ సుజుకీ ఇండియా లో సుజుకీకి 58% వాటా ఉంది. వాహనాల బరువు తగ్గించే సాంకేతికతను వినియోగించడం ద్వారా, ఇంధన వాడకాన్ని తగ్గించడంపై కంపెనీ దృష్టి సారించింది. ఇందు కోసం తేలికపాటి, సేఫ్టీ బాడీ అయిన 'హార్టెక్'లో మరిన్ని మార్పులు తీసుకురానుంది. విద్యుత్తు, హైబ్రిడ్ వాహనాలను ఆయా దేశాల పరిస్థితులకు అనుగుణంగా ఆవిష్కరించాలని భావిస్తోంది.
ఇంధన వినియోగం తగ్గేలా: తక్కువ ఇంధనం వినియోగమయ్యే విద్యుత్ వాహనాలను సుజుకీ అభివృద్ధి చేస్తోంది. చిన్న, సమర్థత ఎక్కువగా ఉండే విద్యుత్తు విడిభాగాలనుబీ చిన్న, తేలికపాటి బ్యాటరీల వాడకం ద్వారా దీనిని సాధ్యం చేయబోతోంది.

## ఏపీ గవర్నర్ ను కలిసిన జగన్

**విజయవాడలో రాజ్ భవన్ కు విచ్చేసిన జగన్ - గవర్నర్ అబ్దుల్ నజీర్ తో భేటీ**

**రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన - చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి**

**విజయవాడ (జనంసాక్షి):**
మాజీ సీఎం జగన్ నేడు విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన మొదలైనప్పటి నుంచి, గత 45 రోజులుగా రాష్ట్రంలో హత్యలు, దాడులు జరుగుతున్నాయని జగన్ గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వినుకొండలో జరిగిన రషీద్ అనే యువకుడి హత్య ఘటన, పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డిపై రాళ్ల దాడి, ఇతర సంఘటలను జగన్ గవర్నర్ కు వివరించారు. అంతేకాదు, ఆయా



ఘటనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా గవర్నర్ కు అందించారు. రాష్ట్రంలో దెబ్బతిన్న లా అండ్ ఆర్డర్ ను పునరుద్ధరించేందుకు గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాబూ పులివెందుల ఎమ్మెల్యే... గతం గుర్తుచేసుకోవయ్యా!: హోం మంత్రి అనిత

**జగన్ కు పాత బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇచ్చారంటున్న వైసీపీ**

**గతంలో చంద్రబాబుకు ఇచ్చిన కారును ఇప్పుడు జగన్ కు ఇచ్చామన్న అనిత**

**జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని వెల్లడి**

**నీలోని మహానటుడు జనాలకు కనిపించడనే వేరే కారు ఎక్కావంటూ ఫైర్**

**విజయవాడ (జనంసాక్షి):**
జగన్ కు పాత బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇచ్చారని, చంద్రబాబు పదేళ్ల పాటు వాడిన వాహనాన్ని కనీసం మరమ్మతులు కూడా చేయించకుండా జగన్ కు కేటాయించారని వైసీపీ చేసిన ఆరోపణలపై రాష్ట్ర హోంమంత్రి



వంగలపూడి అనిత స్పందించారు. బాబూ పులివెందుల ఎమ్మెల్యే... నువ్వు ఇంతకుముందు ఓసారి ఏం చేశావో గుర్తుకు తెచ్చుకోవయ్యా... అంటూ ధ్వజమెత్తారు. గతంలో చంద్రబాబుకు ఏ బుల్లెట్ ప్రూఫ్ కారు ఇచ్చారో, ఇప్పుడదే కారును జగన్ కు ఇచ్చామని అనిత స్పష్టం చేశారు. చంద్రబాబుకు పాత వాహనం ఇచ్చింది నువ్వు... ఇప్పుడదే వాహనాన్ని నీకు ఇస్తే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నావు అంటూ మండిపడ్డారు. "సాక్షి పేపర్లో ఇవాళ... జగన్ కు ఇచ్చిన వెహికిల్ గురించి రాశారు. అదొక పాంప్లెట్ పేపరు. జగన్ మోహన్ రెడ్డి అనే వ్యక్తి ఇవాళ కేవలం పులివెందుల ఎమ్మెల్యే. కేవలం ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్నందున జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చారు. టాటా సఫారీ వాహనం ఇచ్చారని తెగ బాధపడిపోయావు. నీకున్న ఆస్తికి టాటా సఫారీ అంటే లెక్కలేదనుకో... అది వేరే విషయం. కానీ 2019లో నువ్వు సీఎం అయ్యాక, మాజీ సీఎంగా ఉన్న చంద్రబాబుకు నువ్వు ఇచ్చింది టాటా సఫారీ వాహనమే. ఇవాళ మేం నీకు ఇచ్చింది కూడా టాటా సఫారీయే. ప్రభుత్వం మీద బురద చల్లాలన్న ఉద్దేశంతోనే, వెహికిల్ కూడా సరైనది ఇవ్వలేదని నువ్వు సృష్టించిన డ్రామా ఇది. ఇవాళ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ హైదరాబాద్ వెళ్లినా, ఢిల్లీ వెళ్లినా టాటా సఫారీ వాహనమే ఉపయోగిస్తారు. మాజీ సీఎంగా ఉన్న నీకు కూడా టాటా సఫారీ వాహనమే ఇచ్చారు కదా... నీకు ఎక్కడ తక్కువ చేశారు? ఆ కారు నీకు నచ్చలేదంతే! ఎందుకు నచ్చలేదంటే... బయటున్న ప్రజలు నీకు కనిపించడంలేదు, నీ హావభావాలు బయటున్న వారికి కనిపించడంలేదు, నీలో ఉన్న మహానటుడు కనిపించడంలేదని బాధపడిపోయి, టాటా సఫారీ కారు దిగి వేరే కారు ఎక్కావు. నువ్వు వేరే కారు ఎక్కినా కూడా ఆ టాటా సఫారీ కారు నీ వెనుకే కాన్వాయ్ లో వచ్చింది. ఎక్కడా ప్రోటోకాల్ ఉల్లంఘించలేదు, ఎక్కడా నీకు సెక్యూరిటీ తగ్గించలేదు, నిన్నెవరూ ఇబ్బంది పెట్టలేదు, నీ ఇంటి మీద ఎవరూ దాడికి రాలేదు, నువ్వెక్కడికైనా వెళతానంటే పోలీసులతో తాళ్లు కట్టలేదు. మరి ఎక్కడ అటవిక పాలన జరిగిందో నువ్వు, నేను చర్చించుకోవాలి" అంటూ అనిత తీవ్రస్థాయిలో స్పందించారు.

## ఐటీ ఉద్యోగులకు రోజుకు 14 గంటల పని అమానుషం : పురందేశ్వరి

**14 గంటల పని విధానం అమలు చేయాలనుకుంటున్న ఐటీ కంపెనీలు**

**కర్ణాటక ప్రభుత్వానికి ప్రతిపాదన**

**ఎంతోమంది ఉద్యోగులు కోల్పోతారన్న పురందేశ్వరి**

**ఈ ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం తిరస్కరించాలని విజ్ఞప్తి**

**బెంగళూరు (జనంసాక్షి):**
ఐటీ ఉద్యోగులకు 14 గంటల పని విధానానికి అనుమతి ఇవ్వాలని బెంగళూరు ఐటీ కంపెనీలు కర్ణాటక ప్రభుత్వానికి ప్రతిపాదన చేసినట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మండిపడ్డారు. 12 గంటల సాధారణ పని, రెండు గంటల అదనపు పని కలిపి మొత్తం 14 గంటల పని విధానం అమలు చేసేందుకే ఐటీ కంపెనీలు ప్రతి పాదన తీసుకురావడం అమానుషం అని పేర్కొన్నారు. ఈ 14 గంటల పని విధానం అమలు చేయడం అంటే, ఐటీ ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడమేనని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. పనిగంటల మార్పుతో



రెండు షిఫ్టుల విధానం అమల్లోకి వస్తుందని, తద్వారా మూడింట ఒక వంతు మంది తమ ఉద్యోగాలు కోల్పోతారని వివరించారు. దాంతో నిరుద్యోగం పెరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, పనిగంటల పెంపుతో ఉద్యోగం-వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత దెబ్బతింటుందని పురందేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక సమయం పనిచేయడం వల్ల ఉద్యోగుల్లో నిరాసక్తత ఏర్పడుతుందని, తద్వారా ఉత్పాదకత తగ్గిపోతుందని పురందేశ్వరి వివరించారు. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని, తద్వారా న్యాయబద్ధమైన, మానవీయ పని వాతావరణాన్ని కల్పించాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పురందేశ్వరి ట్వీట్ చేశారు.

## మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు..

**జగన్‌పై హోంమంత్రి వంగలపూడి అనిత ఫైర్**

**విజయవాడ (జనంసాక్షి):**
మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అక్కసుతోనే జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. వినుకొండలో జరిగిన వ్యక్తిగత హత్యపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శకు వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 45 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ ఆరోపిస్తున్నారని తెలిపారు. హోంమంత్రిగా దీనిపై తనకు పూర్తి సమాచారం ఇవ్వాలని జగన్‌ను అడిగారు. ఒకవేళ సమాచారం ఇవ్వకపోతే ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు రాజకీయ హత్యలు మాత్రమే జరిగాయని, వీటిలో ముగ్గురు టీడీపీ కార్యకర్తలే మరణించారని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై బురద జల్లడానికే ఇష్టారీతిగా ఆరోపణలు చేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. ప్రభుత్వంపై టార్గెట్‌గా ఎవరు అసత్య ప్రచారాలు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలపై అసెంబ్లీలో చర్చించే దమ్ముందా అని జగన్‌ను ప్రశ్నించారు.

# జాతీయం అంతర్జాతీయం
జనంసాక్షి

## క్రౌడ్ స్ట్రైక్.. ప్రపంచం ఊగిపోయినా..

**చైనాలో బెరుకు లేదు.. ఎందుకు?**

**చైనా (జనంసాక్షి):**
రెండ్రోజుల క్రితం మైక్రోసాఫ్ట్ విండోస్ లో తలెత్తిన సాంకేతిక సమస్య ప్రపంచాన్ని కుదిపేసింది. దీని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా విమానయాన సేవలు, బ్యాంకుల, వివిధ వ్యాపార కార్యకలాపాలు నిలిచిపోయాయి. కంప్యూటర్లలో బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ కనిపించడంతో సిస్టమ్‌లు షట్‌డౌన్ / రీస్టార్ట్ అయ్యాయి. కానీ, పొరుగు దేశం చైనాపై ఈ ప్రభావం పెద్దగా కనిపించలేదు. అక్కడి విమాన సర్వీసులు, బ్యాంకులు ఎప్పటిలాగే కొనసాగాయి. ఎందుకలా?
క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ చేయడంతోనే సాంకేతిక సమస్య తలెత్తినట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. క్రౌడ్ స్ట్రైక్ అనేది అమెరికాకు ఓ సైబర్ సెక్యూరిటీ సంస్థ. విండోస్‌తో పాటు దిగ్గజ ఐటీ సంస్థలకు అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీని అందిస్తుంటుంది. కానీ, చైనాలో మాత్రం చాలా తక్కువ కంపెనీలే క్రౌడ్ స్ట్రైక్‌ను వినియోగిస్తున్నాయి. అది కూడా చైనా వేదికగా పని చేస్తున్న కొన్ని అమెరికా సంస్థలు మాత్రమే దీనిని వాడుతున్నాయి. దీంతో ఈ సమస్య చైనాపై పెద్దగా ప్రభావం చూపలేదు.
మరో ప్రధాన కారణం ఏమంటే.. చైనాలోని మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సర్వీసులను స్థానిక భాగస్వామి అయిన 21 వయానెట్ నిర్వహిస్తోంది. చైనా నిబంధనల ప్రకారం.. గ్లోబల్ క్లౌడ్ సర్వీసులను అక్కడి స్థానిక సంస్థలే నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలను 21వయానెట్‌కు అప్పగించింది. అందువల్ల మైక్రోసాఫ్ట్ కార్యకలాపాలు మిగతా దేశాలతో పోలిస్తే చైనాలో భిన్నంగా ఉంటాయి. అంతేకాకుండా ఇతర దేశాల్లో సైబర్ ముప్పుగానీ, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు వాటి ప్రభావం దేశంపై పడకుండా చైనా సొంతంగా పటిష్ఠ సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. ఈ కారణం వల్లేనే సాంకేతిక సమస్యతో ప్రపంచమంతా ఉక్కిరిబిక్కిరి అయినా చైనాలో దానిప్రభావం నామమాత్రంగానే ఉంది.

**పర్సనల్ కంప్యూటర్లలోనూ సమస్య లేదు ఎందుకు?**
విండోస్‌లో తలెత్తిన క్రౌడ్ స్ట్రైక్ సమస్య ప్రపంచ వ్యాప్తంగా 8.5 మిలియన్ల కంప్యూటర్లపై పడినట్లు మైక్రోసాఫ్ట్ వెల్లడించింది. వందలాది మంది ఇంజినీర్లను, నిపుణులను వినియోగదారుల దగ్గరికి వెళ్లి సేవలు పునరుద్ధరించేలా కృషి చేసినట్లు తెలిపింది. ఈ మేరకు తన అధికారిక బ్లాగ్‌లో రాసుకొచ్చింది. అయితే, విమాన సర్వీసులతోపాటు.. వివిధ వ్యాపారాలను స్తంభింపజేసిన ఈ సమస్య.. పర్సనల్ కంప్యూటర్లలో మాత్రం కనిపించలేదు. దానికి గల కారణాలను సాంకేతిక నిపుణులు వివరించారు. క్రౌడ్ స్ట్రైక్ సెక్యూరిటీని ప్రముఖ ఐటీ సంస్థలు, సైబర్ దాడుల ముప్పు నుంచి పొంచి ఉండే కీలక సంస్థలే ఉపయోగిస్తాయి. పర్సనల్ కంప్యూటర్లలో క్రౌడ్ స్ట్రైక్ ఉపయోగించేవాళ్లు చాలా తక్కువ. అందుకే పీసీలపై దీని ప్రభావం కనిపించలేదని నిపుణులు వెల్లడించారు.

# ప్రశాంతంగా ముగిసిన సింగరేణి ఉద్యోగ నియామక పరీక్షలు..

- 272 పోస్టుల భర్తీకి నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు..
- హైదరాబాద్‌లో 12 కేంద్రాలలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ..
- పరీక్ష రాసిన 12,045 మంది.. 64.57 శాతం హాజరు..
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్..
- త్వరలోనే కీ-విడుదల చేస్తామని సీఎండీ వెల్లడి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థలో 272 ఖాళీల భర్తీకి ఈనెల 20, 21వ తేదీలలో 12 సెంటర్లలో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి.సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించారు. 20వ తేదీన మూడు షిఫ్టులలో జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఎఫ్ అండ్ ఎ), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్, మేనేజ్మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐ.ఈ) మరియు సబ్ ఓవర్ సిర్ ట్రెయినీ సివిల్ పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 11724 అభ్యర్థులకు గాను 7073 అభ్యర్థులు(60.53 శాతం) పరీక్షలు రాశారు.అలాగే 21 వ తేదీన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రెయినే( మైనింగ్ )మరియు మేనేజ్మెంట్ ట్రయినీ (పర్సనల్) పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 6931 అభ్యర్థులకు 4972 (71.73శాతం) అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.మొత్తమ్మీద 18665 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా..12045 మంది పరీక్షలకు హాజరయ్యారు.దాదాపు 65 శాతం మంది హారయ్యారు.ఆదివారం ఉదయం సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్,డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) ఎన్.వి.కే. శ్రీనివాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణలో పాటిస్తున్న జాగ్రతలను సమీక్షించారు.ఈ ప్రాథమిక సమాధాన పత్రాన్ని (కీ) త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.
ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్,ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు.సిసి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటించారు.పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్‌లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ్ ఎండి శ్రీ ఎన్. బలరామ్ కోరారు.
పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు:
జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ పోస్టుకు 406 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(ఎఫ్ అండ్ ఏ) పోస్టుకు 279, మెడికల్ ఆఫీసర్ పోస్టుకు 407 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(హైడ్రోజియోలజిస్టు) పోస్టుకు 96 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 3388 మంది, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్ పోస్టుకు 346 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐఈ) పోస్టుకు 123 మంది, సబ్ ఓవర్సీర్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 2028 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ మైనింగ్ పోస్టుకు 3826 మంది,మేనేజ్మెంట్ ట్రెయినీ(పర్సనల్)పోస్టుకు 1146 మంది హాజరయ్యారు. సింగరేణి పరీక్షలను కంప్యూటర్ ఆధారితంగా అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ప్రారంభించిన - ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :**
పట్టణ కేంద్రంలోని ఆర్కె గార్డెన్ లో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమం లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన తదుపరి శిక్షణ తరగతులను ప్రారంభించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా అందేద్కర్ యువజన సంఘం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఒక ఆశయం కోసం మంచి ఆలోచన విధానంతో ముందుకు పోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు.75 సంవత్సరాల భారత స్వాతంత్ర చరిత్రలో ఆనాడు స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ గొప్ప గొప్ప మేధావులతో కలిసి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అంబేద్కర్ రాజ్యాంగాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక మతానికో, కులానికో కాకుండా ఈ దేశం నాది ఈ దేశ ప్రజలందరూ నా వాళ్ళు అని దృష్టిలో ఉంచుకొని ఈ దేశ ప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ గుండాల జలపాతం, పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :**
గత నాలుగు ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలు గ్రామాలలో కల్వర్టులు , చెరువులు బావులు నీటితో పొంగడంతో ఆదివారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ ఆర్ కృష్ణ, ఎస్ ఐ లు లక్ష్మన్ రావు, స్వామితో కలిసి సబితం (గౌరిగుండాల జలపాతం) ,పెద్దబొంకూర్ దస్తగిరి పల్లి కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ స్థానిక వర్షపాత పరిస్థితులను ధృవీకరించాము మరియు నిరంతర వర్షపాతం కారణంగా జల పాతాన్ని సందర్శించకుండా వార్న్‌ఫ్లెక్సీలు మరియు బారికేడ్లుఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. అవసరమైతే తప్ప కి ఎవరు బయటకు రాకూడదని చాపలు పట్టడానికి వెళ్లకూడదని అదేవిధంగా తడిగా ఉన్న కరెంటు స్తంభాలని ముట్టుకోకూడదని వాటర్ ఫాల్స్ సందర్శకులు ఎవరూ కూడా ఈ సమయంలో రాకూడదని తెలియజేయడం జరిగినది ఏదైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరని 100 కి కాల్ చేయగలరని తెలిపారు.

## శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కమిషనర్ ఆకుల వెంకటేష్..



**పెద్దపల్లి,జూలై 21 (జనంసాక్షి) :**
గత కొద్ది రోజుల నుండి కురుస్తున్నటువంటి అతి భారీ వర్షాల పట్ల పెద్దపల్లి పట్టణంలోని 12,16, 32, వార్డులో శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లు కూలిపోవడం జరిగిందనీ అట్టి ఇండ్లను ఆదివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ రిస్క్ టీం సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. అలాగే మినీ ట్యాంక్ బండ్ పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులలో ఉన్నటువంటి పురాతన ఇండ్లు కూలిపోవడం జరిగిందని ఎటువంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగలేదని అట్టి ఇండ్లలో ఎవరు నివసించడం లేదని ఇండ్లలో ఉన్నటువంటి వారిని త్వరగా పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతుందని దయచేసి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసేది ఏమిటంటే మీయొక్క వార్డులలో ఉన్నటువంటి పురాతన ఇండ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటువంటి ఇల్లు ఏమైనా ఉన్నట్లయితే మా టోల్ ఫ్రీ నెంబర్ 63031 27484 ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. అలాగే రంగం పల్లి రాజీవ్ రహదారి వద్ద గల కాల్వర్టును పరిశీలించారు పెద్దపల్లి పట్టణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మా మున్సిపల్ సిబ్బంది 24ఐ7 సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కౌన్సిలర్ రాజాం మహాంత కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ దేవానంది రమాకాంత్ రిస్క్ టీం సభ్యులు బండి అనిల్, లక్ష్మీ నరసయ్య,అనాసి శ్రీకాంత్,ఆరెముల్ల శంకర్, సింగారపు శ్రీనివాస్,జగత సత్యం,వేముల సుధాకర్, శానిటేషన్ జవాన్ వేణు లల్ తదితరులు పాల్గొన్నారు.

## 50000 యాభై వేలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :**



పెద్దపల్లి తిలక్ నగర్ కు చెందిన కోట సమ్మయ్య గౌడ్ 32 వ వార్డు అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా ఆదివారం దశ దిన కర్మ సందర్భంగా ఇంటికి వెళ్లి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటానని తెలిపి, అలాగే ఇప్పుడు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు ఉన్నారు.

## బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైంది

### - కోడిపుంజుల జ్యోతి పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు



**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండల కేంద్రంలోని సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో "ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు)" మండల అధ్యక్షులు కొల్లూరి అమృత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి ముఖ్య వ్యక్తగా హాజరై మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యా చారాలు, గృహ హింస మరింత పెరిగాయని, స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజ కీయ రంగాలలో సమబాగం కోసం గత అర్ధ శతా బ్దంలో పి.ఓ.డబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహిం చిందని, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహ హింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పి.ఓ.డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియ జేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్క టిగా వారి హక్కులను హరిస్తూ అణిచి వేస్తుందని దుయ్యబట్టారు, పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, అలాగే ఈనెల 28వ తారీఖున గోదావరిఖని ఐ.ఎఫ్.టి.యు ఆఫీసులో జరిగే జిల్లా మహాసభను అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనం తరం పి.ఓ. డబ్ల్యు నూతన మండల కమిటీ ఈక్రింది విధంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా కొల్లూరి అమృత బ్రాహ్మణపల్లి, ఉపాధ్యక్షులుగా బి.కమలక్క అంతర్గాం టి.టి.ఎస్, ప్రధానకార్యదర్శి గా కోడిపుంజుల స్వప్న పెద్దంపేట్, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి పద్మ మద్దిర్యాల, కోశాధికారి గా వేల్పుల ఉమక్క పొట్యాల, కార్యవర్గ సభ్యులుగా కోడిపుంజుల సత్తక్క, పైడిపల్లి అమృతమ్మ పెద్దం పేట్, సమ్మెట మంజుల రామగుండం, బొంతు సర స్వతి అంతర్గాం మొత్తం 9 మందితో కమిటీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) నాయకులు జి.రమా దేవి, ఆలకుంట పద్మ, మల్లమ్మ, పి.కవిత, యం. భారతి, కె స్వప్న, బి ప్రమీల, బి.పద్మ, బి.మాధురి, బి.శ్యామల, బి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడంలోనే గురువులకు ఆత్మ సంతృప్తి

### -24 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు -ఘనంగా ఆత్మీయ సమ్మేళనం..



**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :**
తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలోనే గురువులకు సంతృప్తి, ఆనందం ఉంటుందని సీనియర్ విశ్రాంత ఆధ్యాపకులు కంకణాల గోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. 1999-2001 ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం రంగంపల్లి లోని ఎంకెఆర్ బంకెట్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఆధ్యా పకులు విచ్చేసి మాట్లాడారు. 24 ఏళ్ల తర్వాత జూనియర్ కళాశాల విద్యార్థులు తిరిగి కలుసు కోవడం, అదేవిధంగా ఆధ్యాపకులను గౌరవించడం నిజంగా ఒక అద్భుత ఘట్టమని ఆనందం వ్యక్తం చేశారు. వివిధ హోదాల్లో స్థిరపడ్డ విద్యార్థులను చూస్తుంటే తమకు గర్వంగా ఉందని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులు సమాజానికి సేవ చేసే దృక్పదాన్ని కలిగి ఉండాలని దేశభక్తి, దేశం పట్ల నిబద్ధత, దేశం పట్ల ప్రేమ చాటాలని పిలుపు నిచ్చారు. వ్యాస మహర్షి జన్మదినం సందర్భంగా గురుపూర్ణిమ రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి తమకు గౌరవం ఇవ్వడం జీవితంలో మర్చిపోమని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు వివిధ కార్యక్రమాలను చేపట్టారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్, గద్దె సత్యనారాయణ, పేరాల రాజు, అంబరీశ్వర్, మళ్ళా రెడ్డి, పూర్వ విద్యార్థులు బెజ్జంకి నరేష్, వనపర్తి శ్రీనివాస్, కటికనపల్లి సదయ్య, అడిచర్ల రమేష్, గుర్రం రమేష్, బొంకూరి చిరంజీవి, రామగిరి స్వరూప, ఊర కవిత, జైపాల్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## కోట సమ్మయ్య గౌడ్ కు ఘన నివాళి



**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :**
ఇటీవల మృతి చెందిన పెద్దపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించిన కాల్వా శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా గోపా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్, గుర్రం సదానందం గౌడ్, కోట సురేందర్ గౌడ్ మెట్టు సమ్మయ్య గౌడ్, పిల్లి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అమ్మ చంద్రమౌళి

**యైటింక్లయిన్ కాలని జూలై 21 (జనంసాక్షి):**
పట్టణములోని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అమ్మ చంద్రమౌళిని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక భవానీ గార్డెన్‌లో అసోసియేషన్ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ విజయేందర్ రెడ్డి, కార్యదర్శిగా తిరుపతి, రావూఫ్ పాషా, మీడియా ఇంచార్జీగా రావికంటి నవీన్ సభ్యులుగా నూతిరాజు, నేరెళ్ల రాజు, వెంగళ లక్ష్మణ్, ఊదరి సతీష్, నరేష్, వంశీ, సాగర్, ప్రణయ్ రోషన్ కుమార్ శ్రీనివాస్ అనిల్ ఓదెలు ప్రకటించారు.

## సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

### -ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం



**యైటింక్లయిన్ కాలని జూలై 21 (జనంసాక్షి):** సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఆర్థిక దోపిడీ నుండి సింగరేణిని కాపాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా దోచుకొన్న దానికి ప్రతిఫలంగా కార్మికులు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని, అదే బాటలో ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తూ సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి తెరలేపిందన్నారు. కోట్లాది రూపాయలు డి.ఎం.ఎఫ్.టి నిధుల పేరు మీద, సి.ఎస్.ఆర్ నిధుల పేరు మీద ఇస్తున్నది కాక కార్మికులు కష్టపడి సంపాదించిన సొమ్మును ప్రభుత్వాలకు ధారా దత్తం చేస్తూ, సింగరేణి కార్మికుల కనీస అవసరాలు కూడా తీర్చని యాజమాన్యం చర్యలను గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సింగరేణికి ప్రభుత్వం నుంచి రావలసిన 29 వేల కోట్ల బకాయిలను వెంటనే తీసుకురావాలని, లాభాల్లో 35శాతం వాట వెంటనే కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బీ. అన్నారావు, సహాయ కార్యదర్శులు బీ. శాంసన్, గంధం సాంబాశివరావు, కాంట్రాక్టు కార్మిక సంఘమ్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

## గుండెపోటుతో వెంకట్రావుపల్లి బీఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు మృతి



**యైటింక్లయిన్ కాలని జూలై 21 (జనంసాక్షి):** రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు రాబండ్ల శ్రీనివాస్ (52) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవించేవారని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీలో గ్రామ ఉపాధ్యాక్షుడిగా పార్టీ బలోపేతం ఎంతో కృషి చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆయన మృతికి గ్రామ నాయకులు, ప్రజలు ఆయన పార్థిదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## ఆర్‌జీ-1లో 23న స్పెషల్ క్వార్టర్స్ కౌన్సెలింగ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
నగర అభివృద్ధి పనులలో భాగంగా రామగుండం ఏరియా-1లోని కొన్ని క్వార్టర్స్ పోతున్న దృష్ట్యా క్వార్టర్‌లకు సంబంధికులు 26 మంది కోర్టును ఆశ్రయించారు.క్వార్టర్‌లను యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించి 63 క్వార్టర్‌లను కౌన్సెలింగ్ నిర్వహించటానికి సిద్ధం చేశారు.ఉద్యోగులు క్వార్టర్‌లను కౌన్సెలింగ్ ద్వారా ఎంచుకున్న అనంతరం వారికి కేటాయించిన క్వార్టర్‌లకు తుది మెరుగులను పూర్తిస్థాయిలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నట్టు అధికారులు తెలిపారు.ఇందుకు సంబంధించి ఈ నెల 23 (మంగళవారం) సాయంత్రం.4:30 గంటలకు అర్.సి.ఓ.ఏ క్లబ్‌లో స్పెషల్ క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని సింగరేణి అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## డివిజన్‌లో అభివృద్ధి చేయాలని.. బురదరోడ్లపై నిరసన..

### - కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు కాలనీవాసులతో పాటు బురద రోడ్లపై కూర్చుని వినూత్న నిరసన తెలిపారు.గత కొంతకాలం నుంచి డివిజన్‌లో అభివృద్ధి చేయడం లేదంటూ నిరసన నినాదాలు చేశారు.డివిజన్‌లోని పలు కాలనీలు పద్మావతి కాలనీ కెసిఆర్ కాలనీ ప్రగతి నగర్ ఆర్టీసీ కాలనీ సాయి నగర్ చంద్రబాబు కాలనీ టీచర్స్ కాలనీ బృందావనం కాలనీ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు కేటాయించడం లేదని మహిళలు ఆరోపించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నగులూరు సుమలత మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం డివిజన్‌లోని పద్మావతి కాలనీ రోడ్డు నిర్మాణం కోసం టెండర్ వేశారని ఆ టెండర్‌కు సంబంధించి పనులు ప్రారంభించి నప్పటికీ ఆదిలోనే ఆగిపోయాయని పేర్కొన్నారు.ఈ విషయంలో పలుమార్లు కార్పొరేషన్ అధికారులు, పాలకులకు విన్నవించినప్పటికీ ఇలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులను అడిగితే ఈ ప్రాంతంలో రోడ్డు వేయవద్దని అంటున్నారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. పద్మావతి కాలనీలో రోడ్డు అధ్వాన్నంగా ఉండడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మట్టి రోడ్డుపై ఉన్న గుంతలలో పడి చిన్న పిల్లలకు గాయా లవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పద్మావతి కాలనీ రహదారి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ డివిజన్ నుంచి రామగుండం కార్పొరేషన్‌కు అత్యధికంగా ఎల్.ఆర్.ఎస్ నిధులు వస్తున్నప్పటికీ అభివృద్ధి విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పేర్కొన్నారు. డివిజన్ కు నిధులు కేటాయించాలని, లేదంటే పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ‘ఒలింపిక్ బృందానికి 8.5 కోట్లు’

### బీసీసీఐ సెక్రటరీ జై షా



భారత క్రికెట్ నియంత్రణ మండలి మరోసారి తన ఉదారత చాటుకుంది. పొట్టి ప్రపంచ కప్ విజేతలకు రూ.125 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించిన బీసీసీఐ ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత అథ్లెట్లలో ఉత్సాహం నింపేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. విశ్వ క్రీడల్లో పోటీపడుతున్న ఆటగాళ్లకు ఆర్థిక సాయంగా భారత ఒలింపిక్ సంఘా(%×ూూ%)నికి రూ.8.5 కోట్లు ఇవ్వనుంది. ఈ విషయాన్ని ఆదివారం బీసీసీఐ సెక్రటరీ జై షా ఎక్స్ వేదికగా వెల్లడించాడు. ‘ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత బృందానికి బీసీసీఐ ఆర్థిక సాయం చేస్తోందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నా. విశ్వ క్రీడల సందర్భంగా భారత ఒలింపిక్ సంఘానికి రూ.8.5 కోట్లు అందజేస్తున్నాం. మెగా టోర్నీలో తలపడనున్న అథ్లెట్లకు ఆల్ ది బెస్ట్. భారతదేశం గర్వపడేలా చేయడం. జై హింద్’ అని షా తన ఎక్స్ ఖాతా పోస్ట్‌లో అన్నాడు. నిరుడు ఆసియా క్రీడల్లో పతక వందనం చేసిన భారత బృందం ఒలింపిక్స్‌లోనూ మెరిసేందుకు సిద్ధమైంది. ఈసారి 117 మందితో కూడిన స్క్వాడ్ ప్యారిస్‌కు వెళ్లింది. ఇందులో 47 మంది మహిళలు, 70 మంది పురుషులు ఉన్నారు. ట్రాక్ విభాగంలోనే అత్యధికంగా 29 మంది పోటీ పడుతుండగా.. 21 మంది షూటర్లు ఒలింపిక్ పతకంపై గురి పెట్టారు. జూలై 26వ తేదీన ఒలింపిక్స్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.

# పాండ్యా కెప్టెన్సీపై సందేహం



### అంతా చీఫ్ సెలెక్టర్ పనేనా..?

పొట్టి ప్రపంచ కప్ ఫైనల్ హీరో హార్దిక్ పాండ్యాకు ఇప్పుడు గడ్డుకాలం నడుస్తోంది. ఓవైపు టీ20 కెప్టెన్సీ పోయిందనే బాధలో ఉండగానే.. భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకుల ప్రకటన పాండ్యా పరిస్థితికి అద్ధం పడుతోంది. వరల్డ్ కప్ హీరోగా స్వదేశం వచ్చిన ఈ ఆల్‌రౌండర్‌కు అందలం దక్కకపోగా.. కెప్టెన్‌గా తప్పించడాన్ని మాజీలు తప్పుపడుతున్నారు. అయితే.. పాండ్యాను పొట్టి ఫార్మాట్ సారథిగా తొలగించాలనే నిర్ణయం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌దే అని వార్తలు వినిపిస్తున్నాయి. శ్రీలంక పర్యటన కోసం స్క్వాడ్‌ను ప్రకటించడానికి ముందు హార్దిక్ కెప్టెన్సీ పట్ల అగార్కర్ అనుమానం వ్యక్తం చేశాడట. ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా పాండ్యా వైఫల్యంపై హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో చర్చించాడట. టీ20 వరల్డ్ కప్ 2026ను దృష్టిలో పెట్టుకొని నమ్మదగ్గ నాయకుడు అవసరమని అగార్కర్ అభిప్రాయం వ్యక్తం చేయగా.. గంభీర్ కూడా ఏకీభవించినట్టు సమాచారం. దాంతో, ఇద్దరూ కలిసి పొట్టి ఫార్మాట్ స్పెషలిస్ట్ అయిన సూర్యకుమార్ యాదవ్ పేరు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. వచ్చే రెండేండ్లలో సొంతగడ్డపై టీ20 వరల్డ్ కప్ ఉంది. ఆలోపు బలమైన జట్టును తయారుచేయాలని అగార్కర్, గంభీర్ భావించారు. అందుకనే శ్రీలంకతో టీ20 సిరీస్‌కు సూర్యకుమార్‌ను కెప్టెన్‌గా, శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్‌కు ఇదే తొలి సిరీస్. దాంతో, ఈ పర్యటనను విజయంతో ముగించాలని గౌతీ పట్టుదలతో ఉన్నాడు.



## సొంతగడ్డపై శతక గర్జన

### ఆ ఇద్దరి రికార్డుకు ఎసరు

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ కెరీర్‌లో మరో ఘనత సాధించాడు. సొంత ప్రేక్షకుల సమక్షంలోటెస్టుల్లో 32వ సెంచరీ బాదేశాడు. ఫ్యాబ్ 4లో ఒకడైన రూట్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టులో ఈ ఫీట్ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన రూట్.. విండీస్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేస్తూ శతక గర్జన చేశాడు. ఆదివారం కరీబియన్ బౌలర్లను ఉతికేస్తూ 32వ సెంచరీ బాదిన రూట్.. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ రికార్డును సమం చేశాడు. మరొక్కసారి మూడంకెల స్కోర్ కొడితే ఇంగ్లండ్ లెజెండ్ అలెస్టర్ కుక్ రికార్డు బ్రేక్ చేస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు అతికినట్టు సరిపోయే రూట్ 32వ సెంచరీతో తానొక దిగ్గజమని చాటాడు. అతడి కంటే ఉందు స్టీవ్ స్మిత్, విలియమ్సన్‌లు ఈ ఘనత సాధించారు. స్మిత్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే కేన్ మామ 32 సెంచరీల మైలు రాయికి చేరుకున్నాడు. విలియమ్సన్ 172 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించగా.. స్మిత్ 174 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. రూట్‌కు మాత్రం 32వ శతకానికి చేరుకునేందుకు 260 ఇన్నింగ్స్‌లు పట్టింది. టెస్టుల్లో అత్యధిక శతక వీరుల జాబితాలో ఈ ముగ్గురు టాప్‌లో ఉండగా.. భారత మాజీ సారథి విరాట్ కోహ్లీ 29 సెంచరీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.



## బాంబ్రీకి మూడో ఏటీపీ టైటిల్

### నాదల్‌కు భంగపాటు

భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ మరో ఏటీపీ టైటిల్ గెలుపొందాడు. ఆదివారం జరిగిన స్విస్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఫైనల్లో బాంబ్రీ, అల్బనో ఒలివెట్టీ జోడీ విజేతగా నిలిచింది. మరోవైపు మాజీ నంబర్ 1 రఫెల్ నాదల్‌కు భంగపాటు తప్పలేదు. రెండేండ్ల తర్వాత స్విస్ ఓపెన్ ఫైనల్ ఆడిన రఫాను పోర్చుగల్ కుర్రాడు నునో బెర్జెస్ ఓడించాడు. రెండు సెట్లలో స్పెయిన్‌ను నిలువరించిన బెర్జెస్ 6-3, 6-2తో విజయం సాధించాడు. తొలి ఏటీపీ ఫైనల్లోనే ఈ పోర్చుగల్ కెరటం టైటిల్ విజేతగా అవరించడం విశేషం. దాంతో, ఒలింపిక్స్ ముందు ఏటీపీ ట్రోఫీ గెలవాలనుకున్న నాదల్ కల కలగానే మిగిలింది. ఆదివారం హెూరాహెూరీగా సాగిన టైటిల్ పోరులో బాంబ్రీ ద్వయం అదరగొట్టింది. ఫ్రాన్స్‌కు చెందిన ఫాబ్రిసె మార్టిన్, ఉగో హంబెర్ జంటను చిత్తు చేసింది. మూడు సెట్ల మ్యాచ్‌లో 3-6తో తొలి సెట్ కోల్పోయిన బాంబ్రీ, అల్బనోలు పట్టువిడవకుండా పోరాడార్లు.



## లక్నో కోచ్‌గా లక్ష్మణ్

### ఓపెనర్లను వదిలేస్తున్న ఢిల్లీ..?

భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఐపీఎల్‌లో కొత్త ఇన్నింగ్స్ మొదలెట్టనున్నాడు. జింబాబ్వే పర్యటనలో భారత జట్టుకు తాత్కాలిక కోచ్‌గా పనిచేసిన ఈ హైదరబాదీ ఐపీఎల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కోచ్‌గా లక్ష్మణ్ నియమితులవ్వనున్నాడు. పదిహేడో సీజన్‌లో ఆస్ట్రేలియా దిగ్గజం జస్టిన్ లాంగర్‌కు లక్నో కోచ్ బాధ్యతలు అప్పజెప్పింది. అయినా సరే లక్నో జట్టు ప్లే ఆఫ్స్ దాటలేకపోయింది. అందుకని ఈసారి భారత జట్టుకు కోచ్‌గా పనిచేసిన అనుభవమున్న లక్ష్మణ్‌కు హెడ్ కోచ్ పదవి ఆఫర్ చేయాలని లక్నో మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఒకవేళ లక్ష్మణ్ ఐపీఎల్ కోచ్ అవతారం ఎత్తితే.. భారత జట్టు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన విక్రమ్ రాథోర్ నేషనల్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతాడని టాక్.

### ఓపెనర్లపై వేటు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం కోసం అన్ని ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. 18వ సీజన్‌లో ఎవరిని అట్టిపెట్టుకోవాలి? ఎవరిని వదిలించాలి? అనేదానిపై కసరత్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెగా టోర్నీలో ఒక్కసారి కూడా టైటిల్ కొట్టని ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్ రికీ పాంటింగ్‌ను వదిలించుకున్న ఢిల్లీ.. తాజాగా డాషింగ్ ఓపెనర్లు పృథ్వీ షా, డేవిడ్ వార్నర్‌లను సైతం వద్దనుకుంటోంది. గత రెండు సీజన్లలో విఫలమైన పృథ్వీపై యాజమాన్యం అసంతృప్తితో ఉంది. 16వ సీజన్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన వార్నర్‌ను సైతం అట్టిపెట్టుకునేందుకు ఢిల్లీ సిద్ధంగా లేదని తెలుస్తోంది. అంతేకాదు కెప్టెన్ రిషభ్ పంత్‌ను మరో సీజన్‌కు సారథిగా కొనసాగించడం కూడా అనుమానమే అనిపిస్తోంది. పంత్ సైతం ఢిల్లీని వీడి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ వేసుకోవాలని తహతహలాడుతున్నాట.



## టీమిండియా రాకున్నా టోర్నీ ఆగదు

### పాక్ పేసర్

పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఆడడంపై అనిశ్చితి నెలకొంది. భద్రతా కారణాల రీత్యా టీమిండియాను దాయాది గడ్డ మీదకు పంపేందుకు బీసీసీఐ సిద్ధంగా లేదు. అందుకని ఆసియా కప్ మాదిరిగానే ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ పేసర్ హసన్ అలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడకున్నా ఏం నష్టం లేదని, క్రికెట్ ఏమీ ఆగిపోదని అలీ అన్నాడు. ఆదివారం హసన్ అలీ తమ దేశంలోని సమా టీవీలో మాట్లాడాడు. ”చాంపియన్స్ ట్రోఫీ కోసం ఒకవేళ భారత జట్టు రాకున్నా మేము టోర్నీ ఆడేస్తాం. టీమిండియా రానంత మాత్రాన క్రికెట్ ఆగిపోదుగా’ అని అలీ వెల్లడించాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి మధ్య పాక్ గడ్డపై చాంపియన్స్ ట్రోఫీ జరుగనుంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ నిర్వహణకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కొత్త స్టేడియాలను నిర్మించడమే కాకుండా అన్ని రకాల వసతులు కల్పించే పనిలో పీసీబీ నిమగ్నమైంది. అంతేకాదు టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్‌ను కూడా ఐసీసీకి నివేదించింది. కానీ, బీసీసీఐ మాత్రం పాక్‌కు జట్టును పంపేదే లేదని భీష్మించుకుంది. దాంతో, ఈ మెగా టోర్నీలో రోహిత్ సేన ఆడుతుందా? లేదా? అనే సందేహం ఇంకా కొనసాగుతూనే ఉంది.

# మెరిసిన రీచా ఘోష్, కౌర్



టీమిండియా చేతిలో చిత్తైన యూఏఈ మహిళల ఆసియా కప్‌లో భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన టీమిండియా ఆదివారం యూఏఈపై భారీ విజయం సాధించింది. టీ20ల్లో రికార్డు స్కోర్ కొట్టిన భారత్ 78 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66), వికెట్ కీపర్ రీచా ఘోష్(64 నాటౌట్)లు అర్ధ శతకాలతో చెలరేగారు. దాంతో, 201 రన్స్ కొట్టిన టీమిండియా ఆ తర్వాత బౌలర్ల విజృంభణతో ప్రత్యర్థిని 123 పరుగులకే కట్టి చేసింది. టీ20ల్లో అత్యధిక స్కోర్ బాదిన భారత్ రెండో విజయంతో గ్రూప్ ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసకుంది. డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు ఆసియా కప్‌లో అదరగొడుతోంది. మ్యాచ్ మ్యాచ్‌కు ఆధిపత్యాన్ని చాటుతూ జయభేరి మోగిస్తోంది. ఆదివారం దంబుల్లా స్టేఇయంలో యూఏఈపై టీమిండియా భారీ విజయం నమోదు చేసింది. 202 పరుగుల ఛేదనలో యూఈఏ 123కే పరిమితమైంది. దాంతో, భారత్ 78 రన్స్ తేడాతో జయభేరి మోగించింది. భారీ ఛేదనలో యూఏఈ ఓపెనర్, కెప్టెన్ ఇషా రజిత్ ఒజా(38) దూకుడుగా ఆడింది. ఓవైపు వికెట్లు పడుతున్నా భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ షాట్లు ఆడింది. కవిష ఎగొడగే(40 నాటౌట్)తో కలిసి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించి ఆందోళన రేపింది. అయితే.. తనూజ కన్వర్ బౌలింగ్ ఒజాను స్టంపౌట్ చేసిన రీచా భారత శిబిరంలో ఆనందం నింపింది. ఆ తర్వాత దీప్తి శర్మ, రాధా యాదవ్‌లు తలొక వికెట్ తీసి యూఏఈని మరింత కష్టాల్లోకి నెట్టారు. 20వ ఓవర్ ఆఖరి బంతికి రితికా రజిత్ రనౌట్ కావడంతో టీమిండియా 78 పరుగుల తేడాతో విజయం సాధించింది.

### చితక్కొట్టిన రీచా, కౌర్

టాస్ గెలిచిన యూఈఏ కెప్టెన్ ఇషా ఒజా భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు స్మృతి మంధాన(13), షఫాలీ వర్మ(37)లు స్వల్ప స్కోర్‌కే ఔటయ్యారు. కొద్ది సేపటికే దయలాన్ హేమలత(2), ఆపద్బాంధవురాలి పాత్ర పోషించే జెమీమా రోడ్రిగ్స్(14) సైతం వాళ్లను అనుసరించింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకుంది. రీచా ఘోష్( 64 నాటౌట్)తో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. 19వ ఓవర్‌లో కెప్టెన్ రనౌట్ అయ్యాక రీచా మరింత రెచ్చిపోయింది. వరుసగా రెండు బౌండరీలతో తొలి టీ20 ఫిఫ్టీ బాదింది. ఆ తర్వాత రెండు బంతులను కూడా రీచా బౌండరీకి పంపడంతో భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 2021 పరుగులు చేసింది.



## హర్మన్‌ప్రీత్, రీచా విధ్వంసం

మహిళల ఆసియా కప్ రెండో మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. పసికూన యూఏఈ బౌలర్లను ఉతికేస్తూ లీగ్ చరిత్రలో తొలిసారి 200 కొట్టేసింది. ఓపెనర్లు విఫలమైనా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66) అర్ధ శతకంతో చెలరేగింది.ఇక వికెట్ కీపర్ రీచా ఘోష్(64 నాటౌట్) విధ్వంసక బ్యాటింగ్‌తోప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించింది. ఆఖరి ఓవర్లో రీచా ఏకంగా ఐదు ఫోర్లు కొట్టడంతో భారత జట్టు స్కోర్ 200 దాటింది. దాంతో, టీమిండియా టీ20ల్లో తొలిసారి అత్యధిక స్కోర్‌తో చరిత్ర సృష్టించింది. టాస్ గెలిచిన యూఈఏ కెప్టెన్ ఇషా ఒజా భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు స్మృతి మంధాన(13), షఫాలీ వర్మ(37)లు స్వల్ప స్కోర్‌కే ఔటయ్యారు. కొద్ది సేపటికే దయలాన్ హేమలత(2), ఆపద్బాంధవురాలి పాత్ర పోషించే జెమీమా రోడ్రిగ్స్(14) సైతం వాళ్లను అనుసరించింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకుంది. రీచా ఘోష్( 64 నాటౌట్)తో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది.



## భారత ఫుట్‌బాల్ కోచ్‌గా మార్వెజ్

**న్యూఢిల్లీ జూలై 21 (జనం సాక్షి):**
భారత ఫుట్‌బాల్ నూతన కోచ్‌గా స్పెయిన్‌కు చెందిన మనాలో మార్వెజ్ ఎంపికయ్యాడు. ఇగోర్ స్టిమాక్ వివాదాస్పద నిష్క్రమణ తర్వాత అతని స్థానాన్ని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య(ఏఐఎఫ్ఎఫ్)..మార్వెజ్‌తో భర్తీ చేసింది. ప్రస్తుతం గోవా ఎఫ్‌సీ కోచ్‌గా కొనసాగుతున్న మార్వెజ్‌కు ఫుట్‌బాల్ కోచింగ్‌లో అపార అనుభవముంది. శనివారం సమావేశమైన ఏఐఎఫ్ఎఫ్ మార్వెజ్‌ను కొత్త కోచ్‌గా నియమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

# మంత్రి ఇలాకాలో..పొంచున్న పెను ప్రమాదం..!

- అది ఆసియా ఖండంలోనే అరుదైన రోడ్డు
- మరమ్మత్తుల కోసం రూ:16.40 కోట్ల నిధుల మంజూరు
- మరో రూ:57 కోట్ల కోసం ప్రతిపాదనలు
- నత్త నడకన పనులతో నిత్యం నరకయాతన
- అధ్వానంగా అల్లాదుర్గ్, మెటల్ కుంట రోడ్డు

**సంగారెడ్డి ప్రతినిధి, న్యాల్ కల్, జులై 20, (జనం సాక్షి)**
అది ఆసియా ఖండంలోనే అతిపెద్ద, అరుదైన రోడ్డు. అధికంగా ఎత్తు పల్లాలు, మూల మలుపులు లేకుండా 48 కి.మీ పొడవు,150 అడుగుల వెడల్పుతో ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెటల్ కుంట, అల్లాదుర్గ్ రోడ్డది. దశాబ్దాల క్రితం నిజాం నవాబులు వారి వర్తక, వాణిజ్య, వ్యాపారాల కోసం కరీంనగర్, మెదక్ జిల్లా మీదుగా బీదర్, గుల్బర్గా, తదితర ప్రాంతాలకు వర్తక వాణిజ్యం, ప్రయాణం సాగించేందుకు అల్లాదుర్గం నుండి న్యాల్ కల్ మండలంలోని మెటల్ కుంట రైల్వే స్టేషన్ వరకు అప్పట్లో దాదాపుగా 48 కి.మీ మీరా రోడ్డు నిర్మాణం చేపట్టారు.

### మంత్రి ఇలాకాలో.. “పొంచున్న పెను ప్రమాదం”..!

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గం (ఎమ్మెల్యే) ఇలాకాలోని మెటల్ కుంట, అల్లాదుర్గ్ రోడ్డు పెను ప్రమాదకరంగా మారింది. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజక వర్గాల పరిధిలో గల న్యాల్ కల్, రాయికోడ్, మనూర్, వట్ పల్లి, అల్లాదుర్గ్ మండలాల మీదుగా న్యాల్ కల్ మండలంలోని మెటల్ కుంట రైల్వే స్టేషన్ నుండి మొదలు కొని అల్లాదుర్గ్ విశ్రాంతి భవనం వరకు దాదాపు 48 కి.మీ మేర రోడ్డు నిర్మాణం చేపట్టారు. మైపత్పూర్ గ్రామ శివారు నుండి మొదలు కొని చేవెళ్ల గ్రామ శివారు వరకు పలు చోట్ల వందల సంఖ్యలో బీటీ రోడ్డు చిత్రమే పెను ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా మంజీరా నది వంతెన సమీపంలో 10-15 అడుగుల మేర లోతైన గుంతలు తవ్వి వదిలేయడంతో అత్యంత ప్రమాదకరంగా మారింది. ఏ మాత్రం అధ మరిచిన భారీ మూల్యం చెల్లించక తప్పని పరిస్థితి నెలకొంది. అనునిత్యం రేయింబవళ్లు పదుల సంఖ్యలో ఆర్టీసీ, పాఠశాల బస్సుల రాకపోకలతో పాటు దాదాపు 40-50 టన్నులకు పైగా ఇసుక, కంకర, రాళ్ళు, ఇతరత్రా సామాగ్రితో పదుల సంఖ్యలో లారీలు, వందల సంఖ్యలో ఇతరాత్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మంజీరా నది వంతెన సమీపంలో, కిలో మీటర్ల మేర రోడ్డు చిత్రమై ప్రమాదకరంగా మారి తరచుగా ప్రయాణికులు, వాహన చోదకుడు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహన చోదకులు, ప్రయాణికులు నిత్యం భయం గుప్పెట్లో ప్రాణాలను ఆరి చేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారిన రోడ్డు దుస్థితి మాత్రం మారకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా మంత్రి ఇలాగాలోనే ఇదేమీ దుస్థితి అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.



### రూ:16.40 కోట్లతో మరమ్మత్తులు..!

రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టేందుకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నాన్ ప్లానింగ్ (ప్రణాళికేతర) నిధుల్లో భాగంగా రూ:16.40 కోట్ల నిధులను మంజూరు చేసింది. మంజూరు చేసిన ఈ నిధులతో మైపత్పూర్ గ్రామం నుండి మొదలు కొని మంజీరా నది తీరం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, వంతెనకు ప్రారంభం, చివర్లో సిసి రోడ్డు నిర్మాణం, అనంతరం అవసరమైన చోట బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులను మంజూరు చేశారు. ఐతే కొన్ని నెలలుగా మరమ్మత్తుల పనులు నిలిచి పోయాయి. భారీగా గుంతలు తవ్వి నెలల తరబడి పనులు చేపట్టక పోవడంతో రోడ్డు పలుచోట్ల చిద్రమై అత్యంత పెను ప్రమాదకరంగా మారింది. పక్షం, పాతిక రోజులుగా ఆడప, దడపాగా కురుస్తున్న వర్షాలతో రోడ్డుపై ఉన్న గుంతల్లో వరద నీరు చేరి రాక పోకలకు ప్రమాదకరంగా మారింది.

### నత్త నడకన మరమ్మత్తుల పనులు..!

మరమ్మత్తులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ:16.40 మంజూరు చేయగా, తాజాగా దామోదర రాజనర్సింహ చొరవతో రూ:57 కోట్ల నిధులను అదనంగా మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వం, రోడ్డు రవాణాశాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపారు. ఈ పాటికే మంజూరైన రూ:16.40 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు మరమ్మత్తుల పనులు పూర్తిగా నత్త నడకన సాగడం పట్ల ప్రయాణికులు, వాహన చోదకులు ప్రజా ప్రతినిధులు, అధికారులపై పూర్తి చేయాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.

### ఆతి త్వరలో మరమ్మత్తులు.

### రామ్ బాబు, ఆర్అండ్‌బి ఈఈ సంగారెడ్డి

జిల్లాలోని మెటల్ కుంట, అల్లాదుర్గం రొడ్డును అతి త్వరలోనే మరమ్మత్తులు చేపడతాం. రాయిపల్లి మంజీరా నది వంతెన వద్ద మరి పెను ప్రమాదకరంగా మారింది. అప్పట్లో వంతెనకు ఇరువైపులా నాణ్యత ప్రమాలు పాటించ కుండానే పనులు చేపట్టడంతో ఈ దుస్థితి. వంతెన చెంతన రోడ్డు భారీగా కృంగి పోయింది. నిష్ణాతులైన అధికారులతో ఆ ప్రాంతాన్ని మళ్లీ పరిశీలింపజేస్తాం. ఈ పాటికే ఈ జటిలమైన సమస్యను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో జరగనున్న రాష్ట్ర బడ్జెట్లో రోడ్డు మరమ్మత్తుల కోసం రూ:57 కోట్ల మేర అదనపు నిధుల మంజూరుకై ప్రతిపాదనలు సిద్ధం చేశాం. వర్షాలు ముగియగానే అవసరమైన చోట బీటీ రోడ్డు నిర్మాణం చేపడతాం. ప్రమాదాలు జరక్కుండా ప్రయాణికుల రక్షణకై త్వరలోనే మరమ్మత్తులు చేపడతాం.

# ప్రశాంతంగా ముగిసిన సింగరేణి ఉద్యోగ నియామక పరీక్షలు





- 272 పోస్టుల భర్తీ కోసం రెండు రోజులపాటు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా పూర్తి
- హైదరాబాద్ లో 12 కేంద్రాలలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ
- పరీక్ష రాసిన 12,045 మంది.... 64.57 శాతం హాజరు
- త్వరలోనే కీ విడుదల చేస్తాం
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్(ఆపరేషన్స్, పర్సనల్) ఎన్వీకే శ్రీనివాస్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణి సంస్థలో 272 ఖాళీల భర్తీకి ఈనెల 20, 21వ తేదీలలో 12 సెంటర్లలో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించారు. 20వ తేదీన మూడు షిఫ్టులలో జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఎఫ్ అండ్ ఏ), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్ , మేనేజ్మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐ.ఈ) మరియు సబ్ ఓవర్ సిర్ ట్రెయినీ సివిల్ పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 11724 అభ్యర్థులకు గాను 7073 అభ్యర్థులు(60.53 శాతం) పరీక్షలు రాశారు . అలాగే 21 వ తేదీన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రెయినే( మైనింగ్ )మరియు మేనేజ్మెంట్ ట్రయినీ (పర్సనల్) పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 6931 అభ్యర్థులకు 4972 (71.73శాతం) అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తమ్మీద 18665 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా.. 12045 మంది పరీక్షలకు హాజరయ్యారు. దాదాపు 65 శాతం మంది హారయ్యారు. ఆదివారం ఉదయం సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్, డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) ఎన్.వి.కే. శ్రీనివాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ లో పాటిస్తున్న జాగ్రతలను సమీక్షించారు. ఈ ప్రాథమిక సమాధాన పత్రాన్ని (కీ) త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సి సి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ్ ఎండి ఎన్. బలరామ్ కోరారు.

### పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు ఇలా..

జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ పోస్టుకు 406 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(ఎఫ్ అండ్ ఏ) పోస్టుకు 279, మెడికల్ ఆఫీసర్ పోస్టుకు 407 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(హైడ్రోజియోలజిస్టు) పోస్టుకు 96 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 3388 మంది, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్ పోస్టుకు 346 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐఈ) పోస్టుకు 123 మంది, సబ్ ఓవర్సీర్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 2028 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ మైనింగ్ పోస్టుకు 3826 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(పర్సనల్) పోస్టుకు 1146 మంది హాజరయ్యారు. సింగరేణి పరీక్షలను కంప్యూటర్ ఆధారితంగా అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు

# కేంద్రం ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి



- వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలి
- ఖాజీపేట్ రైల్వేకోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కార్మాగారం ఏర్పాటు చేయాలి
- ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్, జూలై 21 (జనంసాక్షి) :** తెలంగాణలోని ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోడీ మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, తెలంగాణ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై గత పదేళ్ల కాలంలో దృష్టి పెట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఈసారి తెలుగుదేశం పార్టీ పై ఆధారపడి మోడీ కేంద్ర ప్రభుత్వం నడపాల్సి వస్తుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొస్తాతీరంలో 60వేల కోట్ల తో పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు కొంత మేరకు నిధుల కేటాయింపులు చేసుకుంటున్నట్లు తెలుస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు జాతీయ పార్టీల నుంచి బీజేపీ 8,కాంగ్రెస్ 8, ఎంఐఎం 1పార్లమెంట్ స్థానాలు గెలిచారని, బీఆర్ఎస్ ఎంపీలుగా తాము ఉన్నప్పుడు చాలా అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తి రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకున్నారని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు గత 15 రోజుల నుంచి కేంద్రానికి ఏం వినతిపత్రాలు ఇవ్వలేదని, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు మాత్రమే సమయం ఉందని, బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటెల రాజేందర్, డీకే. అరుణ ఈ రోజు, రేపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హెూదా, ఖాజీపేట్ లో రైల్వే కోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కార్మాగారం, వెనుకబడిన జిల్లాలకు నిధులు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి నవోదయ విద్యాలయాలు తెలంగాణ లోని ప్రతి జిల్లాకు ఏర్పాటు చేయాలని కేంద్రం పై ఒత్తిడి తేవాలని, కాంగ్రెస్ 8మంది ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ రావాల్సిన నిధులు,ప్రాజెక్టులను సాధించుకోవాలని అన్నారు.



# నీటి పరీవాహక ప్రాంతాల్లో భద్రత

**పెబ్బేరు జూలై 21 (జనం సాక్షి) :** జూరాల డాం నీటి విడుదలతో పెబ్బేరు మండల పరిధిలోని నీటి పరివాహక ప్రాంతాలలో భద్రత అవసరం అని పోలీసులు హెచ్చరించారు. ఆదివారం ఎస్సై హరిప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది జనంపల్లి ,పెంచికలపాడు, మునగమాన్ దీన్నె గ్రామాలలో ప్రజలను చైతన్యం చేశారు. నేటి వృత్తి రోజు రోజుకు పెరగడం వల్ల రాత్రి పగలు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. నేటి ఉధృతి పెరిగితే తక్షణమే సమాచారం అందివ్వాలని పోలీసులు కోరారు.

## అకాల వర్షంతో కూలిన ఇల్లు



**చిట్యాల జులై 21 (జనంసాక్షి) :** మూడు రోజుల నుండి కురిసిన అకాల వర్షానికి మండల కేంద్రంలోని బుర్ర నర్సయ్యకు చెందిన పెంకుటిల్లు ఆదివారం తెల్లవారుజామున కుప్పకూలింది. ఆ సమయంలో దంపతులు ఇంట్లోనే ఉన్నారు. వారికి పెను ప్రమాదం తప్పింది. గ్రామ అభివృద్ధి కోసం 8 సంవత్సరాల పాటు సర్పంచ్ గా ఉండి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మూలస్తంభంగా నిలిచిన వ్యక్తి ఈరోజు నిలువ నీడ లేక దీనవ్యవస్థలో ఉన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# జూరాల నిండడంతో రైతుల్లో ఆనందోత్సాహాలు

- కాలువలకు నీళ్లొస్తాయన్న నమ్మకం
- జోరందుకున్న వరి నాట్ల ప్రక్రియ



**వనపర్తి, జూలై21 (జనంసాక్షి):** కృష్ణా నదిపై నిర్మించిన జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వరద పోటెత్తడంతో దిగువన ఉన్న కాలువలకు అధికారులు నీటిని వదులుతున్నారు. దీంతో వనపర్తి జిల్లాలోని రైతాంగానికి ఖరీఫ్ సేద్యం పట్ల ఆశలు రేకెత్తాయి. కాలువలకు సాగునీటిని వదులుతారనే నమ్మకంతో రైతులు వరి నాట్ల ప్రక్రియను చేపట్టారు. స్థానికంగా లభించే వరద నీటితో పాటు బోర్లు, బావులు, చిన్న చిన్న కుంటల్లో చేరిన నీటిని వినియోగించి వరి పొలాలను దున్నుతున్నారు. కాలువలను వదిలిన వెంటనే నాట్లు వేసుకునే విధంగా సన్నద్ధం అవుతున్నారు.

### జూరాల వల్ల నాలుగు జిల్లాలకు ప్రయోజనం...

జూరాల కింద వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని అన్ని మండలాలతో పాటు జోగులాంబ- గద్వాల, మహబూబ్ నగర్ , నారాయణ పేట జిల్లాల్లోని అత్యధిక మండలాల్లో ఉన్న ఆయకట్టు భూములకు సాగు నీరందుతుంది .నాలుగు జిల్లాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది ఇప్పటికే జూరాల ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో నిర్మించిన భీమా-1, భీమా-2 ఫేసుల రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని వదలడంతో ఆయా ప్రాంతాల్లోని ఆయకట్టు రైతులు గత నెల రోజుల నుంచి ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. భీమా ఎత్తిపోతల పథకాల కింద ఉన్న శంకర సముద్రం, శ్రీ రంగనాయక రిజర్వాయర్, గోపల్ దిన్నె రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతున్నారు. శ్రీశైలం జలాశయానికి వదులుతున్న వరద నీటిని పంపింగ్ చేయడం వల్ల మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీ కింద నిర్మించిన ఎల్లూరు వద్ద గల రేగుమాన్ గడ్డ, సింగోటం శ్రీవారి సముద్రం , జొన్నల బొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లు నింపుతున్నారు వీటిని నింపితే రోజుకు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసుకునే అదనపు అవకాశం కలుగుతుందని సంబంధిత ఇంజనీరింగు అధికారులు అభిప్రాయ పడుతున్నారు. అందుకే కాలువలకు నీటిని వదలడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

### రైతు భరోసా సాయం కోసం ఎదురుచూపులు...

వరి నాట్లు వేయడానికి రైతులకు మొదట్లోనే పెట్టుబడి ఎక్కువ అవుతుంది. వరి మళ్ళు దున్నడానికి ట్రాక్టర్ల అద్దెలు, అడుగు పిండి (రసాయనిక ఎరువులు) కొనుగోలు , నాట్లు వేసే కూలీలు తదితర ఖర్చులకు ఒక్కో ఎకరానికి వేలాది రూపాయలు అవసరం అవుతాయి .అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేస్తామన్న రైతుభరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నారు.లక్ష రూపాయల లోపు రుణ మాఫీ జరిగినప్పటికీ బ్యాంకులు, సహకార సంఘాలు ఇప్పట్లో పంటల కోసం అప్పులు ఇచ్చే దాఖలాలు కనిపంచడం లేదు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.



# అక్షర యోధుడు దాశరధి కృష్ణమాచార్యులు

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ఈస్ట్, జూలై 21 (జనంసాక్షి) :** తెలంగాణ సాహితీయోధుడు దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి(జూలై 22)ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ సాహితీ రంగానికి వారు అందించిన సేవలను స్మరించుకున్నారు . దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాహితీరంగంలో అక్షర యోధుడని మంత్రి సురేఖ కీర్తించారు. పదునైన అక్షరాలను ఆయుధాలుగా మలిచి అణచివేతకు వ్యతిరేకంగా దాశరథి పూరించిన శంఖారావం తర్వాతి కాలంలో తెలంగాణ సాధన దిశగా యావత్ తెలంగాణను ప్రేరేపించిందని మంత్రి సురేఖ అన్నారు. స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం దాశరథి కృష్ణమాచార్యులు అహరహం అంతలా పరితపించారని మంత్రి అన్నారు. దాశరథి స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని అన్నారు. సామాజిక సమస్యలపై అనునిత్యం పోరాటం సాగించిన దాశరథి తరతరాలకు ఆదర్శప్రాయుడని మంత్రి సురేఖ తెలిపారు. దారశరథి ఆశయాల మేరకు కరువు కాటకాలు, అనాథలు, అన్నార్థులు లేని తెలంగాణ సాధనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ఈ యేడు దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికైన మట్టికవి జూకంటి జగన్నాథంకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రెనే స్కైఫిట్ నెస్‌క్లబ్ జిమ్ ప్రారంభోత్సవం

- రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, జిమ్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి



**కరీంనగర్ బ్యూరో, జులై 21 (జనం సాక్షి) :** ఆదివారం రోజు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో రెనే స్కైఫిట్ నెస్ క్లబ్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సంయుక్తంగా ఈ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ చైర్మన్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ అధినేత ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ... వైద్య సేవలతో పాటు ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ హెల్త్ క్లబ్ ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామానికి ఖచ్చితమైన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ వయసుతో నిమిత్తం లేకుండా వ్యాయామం చేయాలని, ఈ జిమ్ లో సుశిక్షితులైన సిబ్బంది ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిమ్ మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ బాడీ బిల్డింగ్ రిఫరీ, తెలంగాణా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ మాట్లాడుతూ... కరీంనగర్ లో అత్యున్నత , అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరికరాలను ఈ జిమ్ లో ఏర్పాటు చేశామని కరీంనగర్ లో మొట్ట మొదటి యూనిసెక్స్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని , స్త్రీ , పురుషులకు ప్రత్యేక ట్రైనింగ్ కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ వాల రమణా రావు, ఎం.ఐ.ఎం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ శమీ, 4వ డివిజన్ కార్పొరేటర్ అలిబా, లయన్స్ క్లబ్ భాద్యులు కెప్టెన్.డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, జగదీశ్వర చారి, ముతోజు వేణు, కోట సత్యం, మేకల అరవింద్ రావు లతో పాటు రెనే హాస్పిటల్ సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370